

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 32 పేజీలు: 10+4 వెల: 8.00



ట్యాంక్‌బండ్‌పై త్వరలో శ్రీపాదరావు విగ్రహం: సిఎం

అంగన్‌వాడీలకు ఇంటర్ అర్హత: మార్గదర్శకాలలో మార్పులు

7లో







## బిజెపి తొలిజాబితాలో 195 మంది



వారణాసి నుంచి మోదీ

గాంధీనగర్ నుంచి అమిత్‌షా



రాజ్‌నాథ్ | స్మృతి ఇరానీ | ఓం బిర్లా | శివరాజ్‌సింగ్ | హేమమాలిని

**కేంద్రమంత్రులు 34, మహిళలు 28, ఒబిసి 57, ఎస్సీ 27, ఎస్టీ 18**

**పొత్తులు తేలని కారణంగా ఎపి వాయిదా**

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశవ్యాప్తంగా బిజెపి ఆశావహులు ఎంతో ఆసక్తితోను, ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల జాబితా రానేవచ్చింది. తొలిజాబితాలో వందమంది పేర్లు ఉంటాయని అందరూ ఊహించారు. అంచనాలకు భిన్నంగా మొత్తం 195 మందితో బిజెపి తొలిజాబితాను సిద్ధం చేసింది. రాష్ట్రాలవారీగాచూస్తే పశ్చిమబెంగాల్ 27, మధ్యప్రదేశ్ 24, గుజరాత్ 15, రాజస్థాన్ 15, కేరళ 12, తెలంగాణ తొమ్మిది, జార్ఖండ్ 11, ఛత్తీస్‌ఘర్ 12, ఢిల్లీ ఐదు, జమ్ముకాశ్మీర్ రెండు,

>>2

## తెలంగాణలో 9 మంది అభ్యర్థులు



### పంతం నెగ్గించుకున్న ఈటల రాజేందర్

### సిట్టింగ్‌లు కిషన్, సంజయ్, అర్వింద్ ఓకే

### సోయం బాపురావుకు మిగిలిన నిరాశ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం బిజెపి దూకుడు పెంచింది. అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా కమలంపార్టీ పావులుకదుపుతోంది. కార్యాచరణలో

>>2

# అంగన్‌వాడీలకు కొత్తరూపు

### చూడముచ్చటైన డిజైన్, సిసి కెమెరాలు, బయోమెట్రిక్

### దివ్యాంగులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు

### పౌష్టికాహారం కోసం కట్టుదిట్టమైన చర్యలు

### మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్



శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో సిఎం రేవంత్, మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** అంగన్‌వాడీల్లో గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు,బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. శనివారం సచివాలయంలో మహిళా,శిశు,వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సిందిపోయి,దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు.అందుకే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అసలైనలబ్దిదారులకు అందుతుందా..లేదా.. పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సిఎం సూచించారు.కేవలం రికార్డుల్లో రాసుకుని పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు బయోమెట్రిక్ అమలు చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35వేల అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు,వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుందేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్ర పరచాలని చెప్పారు.జిహెచ్‌ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్‌వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లోఅమలవుతున్న విధానాలను అధ్యయనం

>>2

## మళ్లీ పాతపేరు.. యాదగిరిగుట్ట: మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** ఇక నుంచి యాదాద్రి కాదు... యాదగిరిగుట్టనే అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో యాదిగిరిగుట్టగా మారుస్తూ జీవో తెస్తామన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ కెసిఆర్‌ను ప్రజలే నామరూపాలు లేకుండా చేశారని విమర్శించారు. ఫ్లోర్ లీడర్ పదవి ఇవ్వకపోతే హరీశ్‌రావు బిజెపిలోకి వెళతారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ ఇప్పటికే తండ్రి చాటు కొడుకేనని ఎద్దేవా చేశారు. తాను కెటిఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని ఉద్యమాలు చేసి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. కెటిఆర్‌కు నాలెడ్జ్ జీరో అని చురక అంటించారు. ఏమాత్రం నాలెడ్జ్‌లేని కెటిఆర్ గురించి మాట్లాడుకోవడం వృథా అన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్

## రాష్ట్రానికి ఐఐహెచ్‌టి మంజూరు

### మంత్రి తుమ్మల హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి2:** తెలంగాణకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్స్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో మంత్రితుమ్మల నాగేశ్వరరావు... రాష్ట్రంలో ఐఐహెచ్‌టీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సమర్పించారు. సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కోరారు. దీంతో ఐఐహెచ్‌టీ మంజూరు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రి తుమ్మల హర్షం వ్యక్తం చేశారు. ఐఐహెచ్‌టీతో జౌళి పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందని తెలిపారు. ఇక్కడి విద్యార్థులు స్వరాష్ట్రంలోనే హ్యాండ్లూమ్స్ డిప్లొమా,డిగ్రీ వంటి కోర్సులు చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చేవారం!

### జోరుగా సాగుతున్న కసరత్తు

### 17 సీట్లకు 309 దరఖాస్తులు

### 12 సీట్లకు దాదాపు ఖరారు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** బిజెపి లోక్‌సభ అభ్యర్థుల జాబితాను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ కసరత్తును వేగవంతం చేసింది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు 309దరఖాస్తులురాగా, ప్రదేశ్ ఎన్నికల కమిటీ వాటిని పరిశీలన చేసి, ఒక్కో నియోజకవర్గానికి మూడు,నాలుగు పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఆ జాబితాతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎఐసిసి,పిసిసి స్థాయిలో ఇచ్చిన హామీలు, కొత్తగా పార్టీలో చేరిన నేతలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ కసరత్తు ప్రారంభించింది. 12 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థిత్వాలను దాదాపు సిద్ధం చేశారని సమాచారం. మరో ఐదు స్థానాలకు తీవ్ర కసరత్తు చేయాల్సి ఉందని తెలుస్తోంది. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలైనా దక్కించుకోవాలని కాంగ్రెస్ కసరత్తు చేపట్టింది. అభ్యర్థుల ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా తన నివాసంలో పార్టీ స్క్రీనింగ్ కమిటీతో రెండు గంటలపాటు సమావేశమై తీవ్ర కసరత్తు చేశారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థిగా ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 16 స్థానాలపై చర్చలు జరిపిన స్క్రీనింగ్ కమిటీ కొందరి పేర్లపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. కరీంనగర్ నుంచి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ పేరు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్,చేవెళ్ల నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి బొంతు రామ్మోహన్ కుటుంబం నుంచి పేరు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.నల్లగొండనుంచి జానారెడ్డి కుటుంబం నుంచి టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉంది. భువనగిరి నుంచి చామల కిరణ్‌రెడ్డి,మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ పేరును ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఖమ్మం,నాగర్‌కర్నూల్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్, మల్కాజ్‌గిరి అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. ఖమ్మం నుంచి రాహుల్‌గాంధీ పోటీ చేసే అవకాశం ఉండటం,డిప్యూటీ సిఎంతో పాటు మరో ఇద్దరు మంత్రుల కుటుంబాల నుంచి టికెట్ ఆశిస్తుండటంతో నిర్ణయం అధిష్ఠానానికి వదిలి పెట్టినట్లు తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ నుంచి పోటీకి మల్లురవితో పాటు మరికొందరు టికెట్ ఆశిస్తుండటంతో ఎటూ తేల్చలేదు.పైగా ఆయన ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పోస్టుకు కూడా రాజీనామా చేశారు. మిగిలన స్థానాల్లో పరిశీలన చేసినా అక్కడ

>>2

# 11న ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

### అర్హులైన పేదలకు లబ్ధి జరిగేలా మార్గదర్శకాలు

### సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ.5లక్షల సాయం

### మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు

### విధి విధానాలపై అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని అన్నారు. శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,

>>2

## 6న పాలమూరులో ప్రజాదీవెన సభ

### పాల్గొననున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త:** పాలమూరు ప్రజాదీవెన సభతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ప్రచార శంఖారావం మ్రోగించనున్నారు. సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగే పాలమూరు న్యాయయాత్ర ఈనెల 6న ముగియనున్నది. అదేరోజు సాయంత్రం 4గంటలకు మహబూబ్‌నగర్ పట్టణం ఎంవిఎస్ కళాశాల మైదనాంలో జరిగే బహిరంగసభకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరు అవుతారు. వంశీచంద్‌రెడ్డితో పాటు శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, వాకటి శ్రీహరి ముదిరాజ్, జి.మధుసూదన్‌రెడ్డి, వేర్లపల్లి శంకర్, అనిరుద్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల ముఖ్యమంత్రి నివాసంకు వెళ్ళి ఆహ్వానపత్రిక అందించి కోరారు. జనజాతర

>>2



# గడువు ముగిసినా గిడ్డంగికి చేరని బియ్యం

### రాష్ట్రవ్యాప్తంగా రావాల్సిన బియ్యం 40.50లక్షల మె.టన్నులు

### క్రిమినల్ కేసుల నమోదుకు చర్యలు, ఆందోళనలో మిల్లర్లు

**హైదరాబాద్, మార్చి2,ప్రభాతవార్త:** కస్టమ్స్ మిల్లింగ్ గడువు ముగియడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బృందాలుగా ఏర్పడి రైసుమిల్లులపై దాడులు చేస్తున్నారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంలో ఇంకా 40.50లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లనుంచి రావాల్సి ఉంది. ఫిబ్రవరి 29తో కస్టమ్‌మిల్లింగ్ బియ్యం చెల్లించే గడువు ముగిసింది. కస్టమ్ మిల్లింగ్ బియ్యం తిరిగిఇవ్వడానికి ఫిబ్రవరి 6న గడువునుపెంచుతూ కేంద్రపౌరసరఫరాల అధికారి దీపేంద్రసింగ్ రాష్ట్ర సివిల్‌సప్లయ్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. మిల్లర్లు గత23రోజుల గడువును కూడా సద్వినియోగం చేసుకోలేదు. గడువులోగా రాష్ట్రవ్యాప్తంగా 17.5శాతం మేరు సిఎంఆర్ బియ్యం సేకరణ చేసినట్లు తెలిసింది. ప్రభుత్వానికి తిరిగి ఇచ్చే బదులు మిల్లర్లుఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకున్నట్లు విమర్శలు వచ్చాయి. ఫిబ్రవరి మూడవ వారంనుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బృందాలుగా ఏర్పాటై తనిఖీలు చేస్తూ ఒత్తిడిని పెంచారు. రాష్ట్రంలో2500వరకు రైస్‌మిల్లులు వున్నాయి. రెండు షిఫ్టులు అవి పనిచేస్తే లక్షా 40వేల మె.ట ధాన్యంను బియ్యం గా మర ఆడించే సామర్థ్యం కలిగి ఉంది. కానీ ఎక్కడ కూడా పూర్తి సామర్థ్యంతో అవి పనిచేయడంలేదు. కరీంనగర్ జిల్లాలో 2022-23 వానకాలం యాసంగి సీజన్‌లో 5.41 లక్షల క్వింటాళ్ళ వరి ధాన్యం సిఎంఆర్ కింద కేటాయించారు. దాదాపు 42శాతం అంటే 52.13 కోట్ల విలువైన బియ్యం మాయమైనట్లు పౌరసరఫరా అధికారులు నిర్ధారించారు. హుజూరాబాద్‌ని ఒక రైస్ మిల్లులకు 53వేల క్వింటాళ్ళ ధాన్యం

>>2



## భానుడి భగభగలు

### రాష్ట్రంలో 40° లకు చేరిన ఉష్ణోగ్రత

### ఈ యేడాది మరింత వేడి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరింది. అడవుల జిల్లా

>>2



బీహార్‌లోని ఔరంగాబాద్‌లో శనివారం ప్రధాని మోడీ, సిఎం నితీష్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

# తెలంగాణలో 9 మంది అభ్యర్థులు

>> భాగంగా శనివారంనాడు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బిజెపి హైకమాండ్ విడుదల చేసింది. ఈ తొలి జాబితాలో తెలంగాణ నుంచి 9 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించింది. సీనియర్లకు జాక్‌పాట్‌లా టిక్కెట్లు లభించాయి. సికింద్రాబాద్-కిషన్‌రెడ్డి(కేంద్ర మంత్రి), నిజామాబాద్-ధర్మపురి అరవింద్, కరీంనగర్-బండి సంజయ్, భువనగిరి-బూర నర్సయ్యగౌడ్, చేవెళ్ల-కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్-భరత్ ప్రసాద్ పోతుగంటి, జహీరాబాద్-బీబీ పాటిల్, మల్కాజ్‌గిరి-ఈటల రాజేందర్, హైదరాబాద్-మాధవీలతలకు బిజెపి ఎంపీ టిక్కెట్లు లభించాయి. కాగా, మహబూబ్‌నగర్ స్థానాన్ని పెండింగ్‌లో బిజెపి అధిష్ఠానం పెండింగ్‌లో పెట్టింది. మహబూబ్‌నగర్ సీటు కోసం డికె అరుణ, జితేందర్‌రెడ్డి, శాంతికుమార్ మధ్య తీవ్ర పోటీ ఉంది. రకరకాల ఊహాగానాల మధ్య మల్కాజ్‌గిరి సీటును ఈటల రాజేందర్ దక్కించుకున్నారు. ఇదే సమయంలో మల్కాజ్‌గిరి టికెట్ కోసం శత విధాల ప్రయత్నాలు చేసిన సీనియర్ నేత మురళీధర్‌రావు విఫలమయ్యారు. బిజెపిలో చేరిన వెంటనే బిఆర్‌ఎస్ వలస వచ్చిన ఎంపీ బీబీ పాటిల్ బిజెపి టిక్కెట్ దక్కించుకున్నారు. నాగర్‌కర్నూల్ సీటును తన కుమారుడు భరత్‌కు ఎంపీ పీ.రాములు తన కుమారుడు భరత్‌కు ఇప్పించుకున్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం అధినేత, ఎంపీ సలావుద్దీన్ ఓవైసిపై పోటీ చేసేందుకు మాధవీలతను ఎంపిక చేశారు. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు నిరాశ మిగిలింది. ఆయనకు తొలి జాబితాలో టిక్కెట్ రాలేదు. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి టిక్కెట్ ఖరారు అయ్యాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, తొలి జాబితాలో 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మరో 8 స్థానాల్లో కూడా పలువురి అభ్యర్థుల పేర్లను పరిగణనలోకి తీసుకుంద. ఇందుకోసం ఒక్కోసీటుకు రెండేసి పేర్లతో మరో జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం.

# కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చేవారం!

>> సరైన అభ్యర్థులు లేరన్న భావన ఉండటంతో మరింత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. స్క్రీనింగ్ కమిటీ సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాలు పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపించింది. కేంద్ర ఎన్నికల కమిటీ ఆ జాబితాను పరిశీలించి, అభ్యర్థుల ఎంపికను అధికారికంగా ప్రకటిస్తుంది. ఎక్కడైనా ఇద్దరు సమవుజ్జీలు టికెట్ కోసం పోటీపడితే, ఆ నియోజకవర్గం అభ్యర్థి ఎంపికను పార్టీ అధిష్ఠానానికి నివేదిస్తుంది. పార్టీ అధిష్ఠానం ఆ రెండు పేర్లపై పూర్తి వివరాలు పరిశీలించి, ఎఐసిసి నిర్ణయం తీసుకుంటుంది. ఏకాభిప్రాయం కుదిరినా నియోజకవర్గంలోని సంబంధిత నాయకులకు ఉన్న ప్రజాధరణ, ఇతర అంశాలపై ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. సర్వేలు నివేదికలు వచ్చాకే అభ్యర్థుల జాబితాను విడుదల చేయన్నారు. వచ్చే వారం కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేయనుంది.

# గిడ్డంగికి చేరని బియ్యం

>> ఇవ్వగా 26వేల క్వింటాళ్ళు మిల్లులో లేదు. 24వేల క్వింటాళ్లలో 18 క్వింటాళ్లది మాత్రమే ఇచ్చారు. అక్కడనే మరో రైస్ మిల్లులో 66వేల క్వింటాల్ళు కస్టమ్ మిల్లింగ్ ధాన్యం కేటాయిస్తే అక్కడ 32 వేల క్వింటాళ్ళు మాయమైనాయి. పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుమారు 30 కోట్ల రూపాయలు విలువగలిగిన బియ్యం ఒక రైస్‌మిల్లరు దారి మళ్లించారని అభియోగంను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మోపారు. హుజురాబాద్‌లో నాలుగు రైస్‌మిల్లులు డిప్టార్‌గా ఉన్నారని వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు ఎన్‌ఫోర్‌సమెంట్ అధికారులు తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 9కోట్ల ధాన్యంను దారి మళ్లించి గడువు ముగిసినా చెల్లించడానికి ముందుకు రావడంలేదు సివిల్‌సప్లయ్ అధికారులు కుమురంభీమ్ జిల్లాలో కూడా క్రిమినల్ కేసులు నమోదుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలిసింది. తెలంగాణ వ్యాప్తంగా కోట్ల విలువ చేసే సిఎంఆర్ బియ్యం దారి మళ్ళించి ఒక సీజన్‌లో సేకరించిన వడ్లను పాత సీజన్ బియ్యంగా సర్దుబాటుచేస్తూ వస్తున్నారు. అత్యధిక రైసుమిల్లర్లు రెండు మూడు సీజన్‌ల కస్టమ్ బియ్యం చెల్లింపు బకాయిలు ఉండి డిపాల్ట్ అయ్యారు. సంబదిత అధికారులు మాత్రం రైసుమిల్లర్లపై చర్యలుతీసుకోవడంలేదు. కేవలం 6ఏ కేసులునమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోన్నది. వందల కోట్ల విలువైన ధాన్యం స్వాహ చేసినా ఉన్నతాధికారులు కనీసం క్రిమినల్ కేసులు కూడా పెట్టడానికి ముందుకు రావడంలేదు. కొమురంభీమ్ జిల్లా కేంద్రంలోనే 2022 నవంబర్ నెలలో ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద 8349 క్వింటాళ్ళు పక్కదారిపట్టినవిషయం తనిఖీల్లో బయటపడితే డిఎస్‌వోకు మరో జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. డిఎస్‌వో గోదాం ఇంచార్జీలనుసస్పెండ్ చేసి కంటితుడుపు చర్యలుతీసుకోవడంతో అధికారులుకూడా పెద్దగా లెక్కచేయడంలేదు. మార్కెట్‌లో బియ్యం రేటు అధికంగా ఉండటంతో సిఎంఆర్ బియ్యం చెల్లించడానికి రైసుమిల్లరు ఆసక్తి చూపడం లేదు. దీనికి బదులు రేషన్‌షాపుల్లో నుంచి సేకరించి బియ్యంను తిరిగి మర ఆడించి కూడా ఇస్తున్నారు. వరిధాన్యం రాష్ట్రంలో రెండు సీజన్లలో పండుతుంది. ప్రతి సంవత్సరం వానాకాలం యాసంగిలో రైతుల నుంచి ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని దీనిని పౌరసరఫరాల అధికారులు మిల్లర్లకుఇస్తారు. వారు మర ఆడించిక్వింటాల్‌కు67కిలోల బియ్యం తిరిగి ప్రభుత్వంకు ఇస్తారు గడువులోగామిల్లర్లనుంచి బియ్యం సేకరించాల్సివుంటుంది. పౌరసరఫరాల అధికారులు ఎఫ్‌సిఐ అధికారులు అనురాగంతో కలిసిమెలసి వుండటంతో వస్తున్న మామూళ్ళతో తృప్తి చెంది కస్టమ్‌మిల్లింగ్ బియ్యం సేకరణలో నిర్లక్ష్యం చూపుతారు. ఈసారి పౌరసరఫరాలశాఖ కమిషనర్ డిఎస్‌చౌహాన్‌కఠినంగా ఉండటంతో రైసుమిల్లర్లకు మింగుడు పడటంలేదు. జనవరిలో ఆయన సివిల్‌సప్లయ్ జిల్లా అధికారులతో సమావేశమై సిఎంఆర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని సమీక్ష సందర్భంగా తెలిపారు. గడువు దాటిన కూడా ఇవ్వని వారిపై 25% జరిమాన విధించేందుకు సిద్ధం అవుతుండటంతో రైసుమిల్లరు భయపడుతున్నారు. రెవెన్యూ రికవరి యాక్ట్‌ప్రయోగం ఆస్తుల జప్తు చేయడం వంటి కఠిన నిర్ణయాలతోపాటు మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టి మరో మారు సిఎంఆర్ ఇవ్వకుండా చేయాలనే సంకల్పంతో చౌహాన్ ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయని డిఫాల్టర్లుభయడుతున్నారు. కానీ కొన్ని జిల్లాలో కఠినంగా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఉన్నా జిల్లా స్థాయి అధికారులలో కదలికలేదు. సిఎంఆర్ బియ్యం సేకరణ విషయంలో పెద్దగా దృష్టిసారించలేదు.

# తొలిజాబితాలో 195 మంది

>> ఉత్తరాఖండ్‌లో ముగ్గురు, అరుణాచల్‌ప్రదేశ్ రెండు, గోవా ఒకటి, త్రిపుర ఒకటి అండమాన్ నికోబార్ ఒకటి, డామన్ అండ్ దయ్యూ ఒకటి చొప్పున అభ్యర్థులనుప్రకటించింది. తొలిజాబితాలో 28 మంది మహిళలు, యువతకు 47 స్థానాలిచ్చిన బిజెపి ఎస్సీలకు 27, ఎస్టీలకు 18స్థానాలు కేటాయించామని బిజెపి నేత వినోద్ తావ్‌డే తెలిపారు. అలాగే తొలిజాబితాలో 57 మంది ఓబిసి అభ్యర్థులుంటే 34 మంది కేంద్ర మంత్రులకు కూడా టికెట్లు ఇచ్చింది. అయితే మిత్రపక్షాలతో పొత్తులున్న రాష్ట్రాల్లో మాత్రం సీట్లఖరారును కొన్నింట పక్కనపెట్టింది. ఆదిశగాచూస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కస్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీ, జనసేనలతో కలిసి పోటీచేస్తుందా లేక ఒంటరిగానే ఆంధ్రప్రదేశ్‌లో పోటీకి వస్తుందా అన్నది తేలాల్సి ఉంది. విశ్వసనీయ వర్గాలసమాచారంప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాలు తమకు కేటాయించాలని ముందుగానే బిజెపి హుకుం జారీచేసిందని తెలుస్తోంది. అందువల్లనే టిడిపి, జనసేనపార్టీలు పూర్తిస్థానాలనుప్రకటించలేదు. బిజెపి కోరిన స్థానాలపై స్పష్టతవస్తే తమ పూర్తి అభ్యర్థుల జాబితానుప్రకటించాలనిచూస్తున్నాయి. అయితేప్రస్తుతపరిస్థితులను బట్టిచూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో అభ్యర్థుల జాబితాను రెండోదశ జాబితాలో విడుదలచేయవచ్చని లేనిపక్షంలో చిట్టచివరి జాబితాకే ఆంధ్రప్రదేశ్ పరిమితం అవుతుందనినేతలు చెపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వారణాసినుంచే పోటీచేస్తుంటే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లక్నో, కేంద్రమ ంత్రి స్మృతి ఇరాని మళ్లీ అమేథిస్థానంనుంచే పోటీచేస్తున్నారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి గాంధీనగర్‌స్థానంనుంచే పోటీలో ఉన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌నుంచి కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు, ఉత్తర ఢిల్లీనుంచి మనోజ్ తివారి, కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్‌గోపి, మధ్యప్రదేశ్‌లోని విదిశా నియోజకవర్గంనుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు.

కాగా అస్సాం మాజీ సీఎం శరభానందసోనోవాల్ అక్కడ దిబ్రూగఢ్‌నుంచి పోటీచేస్తున్నారు. అలాగే ప్రస్తుత కేబినెట్‌లోని పరసోత్తం రూపాలా రాజ్‌కోట్‌నుంచి పోటీలో ఉంటే పోర్‌బందర్‌స్థానంనుంచి కేంద్ర ఆరోగ్యమంత్రి మన్సుక్‌భాయ్ మాండవీయ పోటీలో ఉన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని ఉధమ్‌పూర్‌నుంచి ప్రస్తుత మంత్రి డా. జితేంద్రసింగ్ పోటీచేస్తారు. ఇక జమ్మునుంచి ఆరాష్ట్ర బిజెపి చీఫ్ జుగల్‌కిశోర్‌శర్మకు టికెట్ ఇచ్చింది. జార్ఖండ్‌లోని ధుంకా ఎస్టీస్థానంనుంచి సునీల్‌సోరెన్‌పోటీచేస్తే గోద్దా స్థానంనుంచి నిశికాంత్‌దూబే కుంటి ఎస్టీస్థానంనుంచి అర్జున్‌ముండా, హజారిబాగ్‌నుంచి మనిశ్ జైస్వాల్‌లు పోటీలో ఉంటారు. హజారిబాగ్‌నుంచి జయంత్‌సిన్హా ఇప్పటివరకూ ప్రాతినిధ్యం వహిస్తే ఈసారి ఆస్థానం జైస్వాల్‌కు కేటాయించారు. ఇక కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్‌గోపి పోటీచేస్తుంటే పతనంథిట్టస్థానంనుంచి కాంగ్రెస్ విదేయుడు కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి ఏకె ఆంటోని కుమారుడు అనిల్‌కె ఆంటోని పోటీలో ఉన్నారు. ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న వి. మురళీధరన్ అట్లింగల్‌నుంచి ఐటి, సైబర్‌క్రైమ్‌శాఖల మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ తిరువనంతపురంనుంచి పోటీచేయనున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే గుణ స్థానంనుంచి కేంద్ర మంత్రి జోనయతిరాదిత్య సింధియా, విదిశా స్థానంనుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు. ఇక రాజస్థాన్‌లోని బికనీర్ ఎస్సీ స్థానంనుంచి అర్జున్‌రామ్ మేఘవాల్, ఆల్వార్‌నుంచి భూపేంద్రయాదవ్‌లు పోటీలో ఉన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ జోధ్‌పూర్‌నుంచిపోటీలో ఉంటే ప్రఖ్యాత కోట స్థానంనుంచే మళ్లీ స్పీకర్ ఓంబిర్లా పోటీలో ఉంటారు. అలాగే త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్‌కుమార్‌దేబ్ త్రిపుర వెస్ట్‌నుంచి పోటీలో ఉంటారు. ఇక యూపిలోని తన సొంత నియోజకవర్గం మధురనుంచే హేమమాలిని పోటీలో ఉన్నారు. హూగ్లీ స్థానంనుంచే సిట్టింగ్ ఎంపి లాకెట్‌ఛటర్జీ పోటీలో ఉంటారు. వీరుకాకుండా సిట్టింగ్ ఎంపిల్లో అధికశాతం టికెట్లు కూడా దక్కించుకున్నట్లు ప్రస్తుత 195 స్థానాల జాబితాను బట్టి తెలుస్తోంది. ఏమాత్రం సర్వేలో ప్రతికూలత వ్యక్తం అయినా వారందరినీ బిజెపి అధిష్టానం పక్కనపెట్టింది.



బెంగళూరులో శనివారం పేలుడు సంభవించిన రామేశ్వరం కేఫ్‌ను పరిశీలిస్తున్న సిఎం సిద్దరామయ్య

# 11న ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

>> ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధివిధానాలను తయారు చేయాలని చెప్పారు. ప్రజాపాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశలవారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటికల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని సిఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ. 5లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి ఉపయోగపడేలా వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సిఎం సూచించారు. లబ్ధిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంట గది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సిఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఆ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

# అంగన్‌వాడీలకు కొత్తరూపు

>> చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సిఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12315 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్‌లో అంగన్‌వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సిఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్‌వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను అంగన్‌వాడీ కేంద్రాలోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సిఎం సూచించారు.

దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4శాతం, విద్యావకాశాల్లో 5శాతం, అన్ని పథకాల్లో 5శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్‌లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నింట్లో ట్రాన్స్ జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం సూచించారు.

ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని అన్నారు. జిహెచ్‌ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యకార్యదర్శి వాకాటి కరుణ, మాతాశిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వృద్దులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ విభాగం శైలజ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 03-03-2024, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
సప్తమి ఉ 8:46, అనూరాధ మ 3:54
వ,రా 09:36 -11:14,
దు:సా 04:44 - 05:31,
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా. 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహ సమస్యల నుండి బయటపడతారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి

**వృషభ:** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా జాగ్రత్త వహించండి

**మిథునం:** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటుపాట్లు తప్పక పోవచ్చు.శుభవార్త వింటారు.

**కర్కాటకం:** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.దైవానుగ్రహం

**సింహం:** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. వస్త్ర లాభం

**కన్య:** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి.కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** వాహన, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి .

**వృశ్చికం:** నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.సంబంధాలు కుదురుతాయి.

**ధనుస్సు:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. వాహనాలు కొనుగోలు.

**మకరం ::** నూతన వస్తువులు,ఆభరణాలు,వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** శుభకార్యాలు ఘనంగా చేస్తారు. పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మీనం :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# భానుడి భగభగలు

>> ఆదిలాబాద్‌లో సైతం 38 డిగ్రీ లు దాటి ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. నిజామాబాద్, దుండిగల్, రామగుండం, పటాన్‌చెర్వు, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2.1డిగ్రీల నుండి 4 డిగ్రీల వరకూ అధికంగా నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరగొచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారిణి డాక్టర్ నాగరత్న శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే భద్రాచలంలో కనిష్టంగా 24 డిగ్రీలు, గరిష్టంగా 38 డిగ్రీలు, హకీంపేట్‌లో 20.6 డిగ్రీలు, 33.9 డిగ్రీలు, దుండిగల్‌లో 23.6 డిగ్రీలు, 24.7 డిగ్రీలు, హన్మకొండలో 21 డిగ్రీలు, 35 డిగ్రీలు, హైదరాబాద్‌లో 23.1 డిగ్రీలు, 34.9 డిగ్రీలు, ఖమ్మంలో 22.6 డిగ్రీలు, 36.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 22.5 డిగ్రీలు, 37.4 డిగ్రీలు, మెదక్‌లో 19 డిగ్రీలు, 35.8 డిగ్రీలు, నల్లగొండలో 23.6 డిగ్రీలు, 35.5 డిగ్రీలు, రామగుండంలో 23.6 డిగ్రీలు, 36.6 డిగ్రీలు, పటాన్‌చెర్వులో కనిష్టంగా 21.4 డిగ్రీలు, గరిష్టంగా 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్నాటకతో పాటు, మహారాష్ట్ర, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. మార్చి, మే నెల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించారు మార్చిలో ఉత్తర, మధ్య భారత్‌లో మాత్రం వడగాలుల తీవ్రత ఉండకపోవచ్చని చెప్పారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం వేసవి వరకూ ఉండొచ్చని, ఆ తర్వాత పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటాయని పేర్కొన్నారు. మరోవైపు దేశంలో అనుకూల వర్షపాతానికి కారణమైన లానినా పరిస్థితులు మాత్రం వర్షాకాలం మధ్య నుండి ఏర్పడతాయని అంచనా వేస్తున్నట్లు తెలియచేశారు.

## 6న పాలమూరులో
# ప్రజాదీవెన సభ

>> సభలో ఇప్పటికే రేవంత్‌రెడ్డి నారాయణపేట కొండగల్ ఎత్తిపోత పథకం శంకుస్థాపన చేశారు. సంగంబండ బాధితులు 11 కోట్లు పరిహం విడుదల చేస్తామని హామి ఇచ్చారు. కొండగల్ అభివృద్ధికి ఐదువేల కోట్లు పథకాలు ప్రకటించారు. పాలమూరు ప్రజాదీవెనలో మరిన్ని వరాలు ప్రకటిస్తారని అందరు భావిస్తున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:02/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 353299
2nd Prize Rs.7000/- 43664
3rd Prize Rs.3500/-
05524 14973 30342 40426 55520
62190 62902 66945 94146 95472
4th Prize Rs.200/-
0391 1749 2260 5782 7456 8898 9091
9802 9914 9998
5th Prize Rs.100/-
1018 2012 2134 2771 3400 3856 4882
5908 6482 9157
6th Prize Rs.50/-
0023 1554 3452 4802 6608 7571 9148
0030 1641 3457 4866 6738 7584 9296
0139 1835 3484 4990 6739 7828 9391
0248 2159 3495 5056 6811 7959 9408
0259 2250 3627 5132 6862 8096 9441
0275 2278 3694 5211 6872 8125 9667
0288 2491 3812 5244 6957 8273 9809
0465 2698 3907 5275 6964 8317 9900
0495 2931 4013 5452 7177 8467 9922
0659 2934 4030 5825 7304 8588 9946
0762 3177 4192 5921 7485 8664
0840 3347 4419 5995 7507 8680
0973 3357 4425 6153 7527 8989
1178 3359 4591 6358 7533 9048
1441 3403 4711 6571 7534 9139

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 652837
2nd Prize Rs.7000/- 93088
3rd Prize Rs.3500/-
04890 21491 45267 67003 69766
72404 81280 88364 95341 96116
4th Prize Rs.200/-
1105 1727 2262 4095 4463 4597 5503
5897 6456 7718
5th Prize Rs.100/-
0673 1187 4088 4699 4903 4982 5563
5650 7412 9537
6th Prize Rs.50/-
0152 1815 3240 4926 5925 7941 9038
0194 1825 3309 4930 6009 8027 9045
0205 1838 3626 4963 6057 8032 9052
0235 1845 4037 5201 6098 8052 9320
0625 1862 4070 5232 6170 8161 9583
0727 1881 4208 5264 6201 8287 9685
1100 2079 4312 5310 6238 8353 9743
1131 2283 4414 5331 6254 8463 9811
1190 2473 4426 5347 6445 8468 9825
1347 2920 4542 5464 6989 8480 9975
1352 2949 4544 5572 7272 8519
1386 3002 4549 5700 7296 8588
1597 3177 4661 5746 7441 8638
1690 3216 4736 5890 7470 8706
1767 3234 4916 5916 7597 9004

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:02/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 167150
2nd Prize Rs.7000/- 02620
3rd Prize Rs.3500/-
09507 13837 23115 31435 44461
63197 70780 79342 83749 95530
4th Prize Rs.200/-
0020 1252 1657 4771 4994 6687 7326
8884 9515 9909
5th Prize Rs.100/-
1185 1387 2146 3457 3800 7004 7022
8328 8441 9107
6th Prize Rs.50/-
0024 1426 2869 4819 6064 7548 8792
0099 1745 2877 4911 6198 7752 8793
0114 1958 2962 4949 6323 7825 8878
0282 2059 3094 5045 6417 7922 9127
0292 2087 3204 5413 6654 8034 9475
0319 2119 3285 5465 6688 8146 9549
0420 2121 3299 5548 6696 8158 9607
0516 2182 3482 5626 6749 8208 9621
0574 2358 3703 5713 6752 8335 9750
0614 2480 3736 5754 6846 8492 9894
0703 2571 3937 5908 6854 8501
0778 2604 3967 5972 6953 8503
0967 2633 3969 5981 7125 8642
1244 2792 4240 5986 7254 8722
1359 2841 4286 6046 7544 8773

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768404
2nd Prize Rs.7000/- 61715
3rd Prize Rs.3500/-
07904 34078 48343 58019 59535
63339 70663 71103 81441 87704
4th Prize Rs.200/-
0394 1352 4272 4332 5275 5355 5599
6048 6556 6676
5th Prize Rs.100/-
1487 2132 2142 2324 2405 6425 8255
8433 9019 9124
6th Prize Rs.50/-
0037 1489 3268 5645 6717 8021 9339
0089 1498 3353 5653 6753 8064 9352
0090 1760 3594 5695 6791 8243 9542
0125 1783 3949 5882 6905 8296 9555
0428 1787 3993 5953 6971 8534 9569
0445 1855 4071 6002 7161 8622 9587
0528 2184 4461 6273 7355 8639 9723
0676 2412 4641 6283 7529 8711 9729
0706 2520 4922 6313 7567 8747 9875
0940 2790 5027 6327 7641 8867 9986
1202 2810 5257 6345 7839 9044
1239 2842 5329 6364 7863 9056
1367 2871 5395 6381 7913 9106
1369 2991 5503 6553 8011 9175
1488 3071 5530 6715 8014 9234

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:02/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 224182
2nd Prize Rs.7000/- 33562
3rd Prize Rs.3500/-
06058 09696 15526 20153 40365
56064 58226 72152 89471 94060
4th Prize Rs.200/-
2779 3045 3365 3903 4801 5528 6102
7943 8636 9420
5th Prize Rs.100/-
1396 2279 3213 3270 3764 5880 6336
8055 8299 8475
6th Prize Rs.50/-
0008 1010 2296 4284 5954 7379 9167
0058 1188 2561 4357 5993 7392 9207
0318 1280 2716 4533 6057 7544 9242
0335 1286 2933 4540 6348 7569 9435
0428 1484 2953 4618 6367 7667 9663
0625 1710 3025 4820 6524 7720 9782
0719 1750 3258 5021 6531 7797 9878
0774 1836 3385 5088 6536 7852 9884
0814 1849 3793 5191 6707 8111 9903
0849 1953 3812 5239 7019 8117 9939
0862 1995 3881 5487 7196 8326
0931 2024 4011 5576 7204 8604
0983 2186 4090 5583 7233 8759
0990 2237 4137 5730 7314 8784
1002 2284 4238 5788 7315 9127

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 469176
2nd Prize Rs.7000/- 52340
3rd Prize Rs.3500/-
09791 12342 33868 43368 45478
54832 61469 75259 80846 94008
4th Prize Rs.200/-
0661 1186 2512 2975 5515 6286 6562
6744 7790 9126
5th Prize Rs.100/-
0096 2090 2403 2887 5048 5152 6048
6233 8074 9971
6th Prize Rs.50/-
0145 1965 3295 5524 6834 7777 9591
0220 2011 3328 5558 6844 7947 9594
0390 2028 3641 5635 6871 8052 9653
0637 2221 3663 5695 6877 8254 9657
0891 2259 3902 5733 6989 8318 9685
0969 2315 4341 5849 7036 8362 9742
1041 2328 4419 5851 7096 8416 9745
1109 2378 4438 5856 7243 8522 9767
1323 2426 4936 6133 7304 8782 9867
1400 2931 5097 6191 7316 8801 9995
1620 3139 5172 6357 7451 8982
1704 3175 5286 6360 7584 9008
1711 3208 5345 6552 7598 9233
1747 3231 5418 6601 7640 9531
1768 3234 5437 6672 7674 9590

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:02/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 512268
2nd Prize Rs.7000/- 03480
3rd Prize Rs.3500/-
32324 35558 39264 41142 52434
65028 76442 82956 91528 99172
4th Prize Rs.200/-
1407 1511 1896 6214 6266 6437 6650
8360 8671 9611
5th Prize Rs.100/-
0322 1679 2597 3175 4105 4306 4692
6913 7372 7691
6th Prize Rs.50/-
0047 1642 3658 4824 6949 8398 9423
0119 1961 4017 4879 6973 8448 9491
0139 2205 4100 4977 7235 8540 9545
0155 2253 4108 5301 7236 8543 9701
0188 2300 4149 5304 7347 8573 9707
0340 2420 4161 5398 7427 8574 9827
0462 2464 4218 5643 7475 8620 9863
0471 2701 4362 5784 7608 8727 9897
0595 2781 4480 6095 7636 8735 9910
0872 2831 4533 6104 7768 8938 9982
0920 2984 4560 6141 7916 9129
1080 3270 4569 6143 8048 9139
1210 3346 4583 6286 8053 9184
1496 3493 4715 6469 8201 9244
1592 3571 4785 6910 8363 9304

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 971631
2nd Prize Rs.7000/- 12344
3rd Prize Rs.3500/-
02468 05553 07568 18061 24660
36695 38536 40055 77688 87439
4th Prize Rs.200/-
1825 1991 2076 2165 2453 3623 4043
5286 6083 7802
5th Prize Rs.100/-
0261 0663 1170 1397 1475 1959 3469
5086 5999 9105
6th Prize Rs.50/-
0022 1652 3305 4668 6752 8082 8748
0333 1661 3458 4691 6873 8141 9054
0341 1752 3520 4701 6889 8290 9252
0360 1952 3545 4717 6924 8425 9494
0786 2026 3670 4996 7040 8431 9514
0812 2186 3695 5117 7202 8440 9585
0822 2386 3754 5223 7371 8477 9586
0992 2543 3790 5257 7436 8501 9616
1041 2782 3797 5315 7467 8510 9626
1185 2850 4215 5342 7537 8550 9956
1223 2970 4312 5480 7648 8609
1410 3022 4386 5586 7730 8612
1463 3091 4393 5972 7826 8696
1508 3133 4519 6374 8012 8714
1649 3202 4561 6667 8036 8715

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:02/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 725703
2nd Prize Rs.7000/- 42869
3rd Prize Rs.3500/-
06892 07001 27878 35223 45712
46874 62070 63739 84956 91640
4th Prize Rs.200/-
1059 2417 3356 4998 5609 5782 6133
6975 8920 9287
5th Prize Rs.100/-
2773 3251 3298 5676 5726 6717 6979
7625 7925 9346
6th Prize Rs.50/-
0180 2056 3869 4776 6219 7138 8888
0259 2066 4011 4841 6236 7713 9106
0592 2166 4140 4861 6244 7729 9168
0614 2214 4151 4972 6253 7781 9228
0805 2285 4153 4982 6276 7809 9229
0976 2471 4220 5119 6458 8028 9372
1031 2563 4223 5247 6484 8039 9723
1067 2714 4300 5402 6636 8245 9761
1693 2740 4319 5505 6639 8316 9937
1706 3093 4334 5508 6772 8336 9978
1717 3191 4378 5638 6778 8518
1726 3199 4482 5645 6848 8552
1841 3419 4635 5704 6868 8657
2005 3656 4659 6027 7035 8727
2019 3803 4747 6202 7104 8769

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 137578
2nd Prize Rs.7000/- 62330
3rd Prize Rs.3500/-
07051 12943 31711 32747 60973
63162 73810 74482 84028 99542
4th Prize Rs.200/-
0369 1149 3658 4274 5503 6551 7737
7873 8856 9802
5th Prize Rs.100/-
0087 0557 1820 3186 4974 5745 6919
7318 7765 9274
6th Prize Rs.50/-
0149 1179 1907 3441 6195 7598 8806
0155 1197 2040 3484 6221 7656 8948
0227 1214 2170 3651 6226 7687 9028
0310 1265 2289 3994 6254 8027 9042
0311 1399 2502 4056 6484 8199 9183
0351 1460 2641 4182 6567 8263 9244
0355 1507 2665 4314 6690 8300 9432
0499 1554 2770 4371 6716 8339 9457
0619 1677 2794 4481 6806 8391 9499
0684 1705 2810 4663 6907 8446 9966
0733 1726 2828 4999 7021 8499
0800 1731 2968 5048 7171 8515
0902 1737 3116 5240 7356 8554
0987 1770 3130 5346 7379 8583
1133 1892 3322 5514 7477 8797

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:02/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 237716
2nd Prize Rs.7000/- 59836
3rd Prize Rs.3500/-
15780 26299 37212 48286 48997
61341 72331 72859 83636 94394
4th Prize Rs.200/-
1154 2058 6323 6326 6344 7576 8071
8839 8902 9782
5th Prize Rs.100/-
0616 3134 3310 4217 4381 4385 4728
7712 8198 9648
6th Prize Rs.50/-
0030 1208 2403 4357 5766 7046 9126
0045 1367 2414 4410 6101 7283 9166
0072 1457 2421 4497 6194 7394 9349
0082 1518 2590 4683 6195 7425 9408
0165 1535 2613 4689 6283 7603 9478
0333 1597 2734 4705 6327 8063 9657
0531 1610 2930 4762 6411 8095 9772
0539 1633 3110 4856 6532 8111 9825
0663 1792 3364 4904 6574 8122 9860
0715 1945 3491 4921 6649 8520 9901
0746 1950 3535 5045 6696 8644
0796 2184 3734 5046 6768 8783
0814 2290 3939 5053 6946 8896
0898 2296 4185 5205 7020 8909
0918 2355 4308 5476 7028 9123

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 647144
2nd Prize Rs.7000/- 71417
3rd Prize Rs.3500/-
14470 25196 36483 47567 58729
69733 71631 82283 82991 93417
4th Prize Rs.200/-
1315 1840 2180 2515 3365 3411 5306
8300 8613 8964
5th Prize Rs.100/-
1310 1392 2003 2322 2627 4049 4795
5978 7109 8693
6th Prize Rs.50/-
0389 1752 3406 4549 5560 7574 9128
0462 2024 3412 4581 5862 7764 9251
0512 2191 3443 4583 5898 7790 9273
0520 2345 3593 4877 5909 7908 9338
0681 2475 3646 5086 6036 7916 9371
0752 2492 3757 5211 6046 8066 9597
0861 2601 3835 5228 6062 8178 9614
0894 2728 3964 5258 6106 8261 9617
0920 2758 4003 5272 6399 8483 9925
1144 2992 4155 5289 6667 8484 9990
1282 3037 4157 5310 6761 8546
1286 3053 4223 5373 6875 8597
1446 3093 4264 5381 6974 8679
1551 3141 4275 5459 7093 8730
1716 3224 4475 5518 7351 8900

# మేడారం హుండీల్లో దొంగనోట్ల కలకలం!

## రెండోరౌండ్‌లో వెలుగుచూసిన వైనం

## దేవాదాయ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు

**మేడారం, ప్రభాతవార్త :** మేడారంలోని హుండీల్లో దొంగనోట్ల ముఠా కలకలం రేపింది. మహాజాతరలో భక్తులు కానుకలు వేసేందుకు హుండీలను ఏర్పాటు చేశారు. కోట్లాది మంది భక్తులు సందర్శించారు. ఈ క్రమంలో వందలాది హుండీలను గద్దెల వద్దనే కాకుండా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఈ హుండీలను హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలోకి తరలించారు. మొదటి రౌండ్‌లో లెక్కించిన హుండీలలో నకిలీ నోట్లు బయటకు వెలువడ్డాయని తెలిసింది. రెండవ రౌండ్‌లో కూడా భారీ మొత్తంలో బయట పడ్డాయని వెలుగు చూసింది. దీనిని బట్టి చూస్తే కోట్లామంది భక్తులు వచ్చిన క్రమంలో దొంగ నోట్ల ముఠా కూడా చెలామణి అయ్యిందనే ఆరోపణలు వస్తున్నాయి. దేవతల గద్దెలను భక్తులు సందర్శించే క్రమంలో గేట్లను మూసి బయట నుంచే దర్శనం చేయించారు. అంతకు ముందుగా భక్తులను నేరుగా గద్దెలపైకి వెళ్ళారు. దేవతలను దర్శించుకుని తమ కానుకలను హుండీలలో వేశారు. అంతేకాకుండా నిలువెత్తు బంగారం మొక్కుల రూపంలో కూడిన ముడుపులను హుండీలలో వేశారు. ఈ క్రమంలోనే భారీ మొత్తంలో కూడిన హుండీల్లో కానుకలు పడ్డాయి. హుండీలలో పడిన కానుకల్లో నోట్ల రూపంలో ఈ కానుకలు పడ్డాయనడానికి నిదర్శనంగా హుండీలల లెక్కింపులో వెలుగు చూశాయి. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో దొంగనోట్ల కాగితాలు కూడా వెలుగు చూశాయి. అంబేద్కర్ ఫోటోతో కూడిన నోట్ల రూపంలో బయటపడడం కలకలం రేపింది. దీనిని బట్టి చూస్తే జాతరలో కూడా దొంగ నోట్ల ముఠా చెలామణి అయ్యిందనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిఘా విభాగం అధికారులు నోట్ల లెక్కింపులో బయట పడిన నకిలీనోట్ల వ్యవహారంపై విచారిస్తే కానీ ఈ వ్యవహారం బయట పడుతుందని తెలుస్తుంది.

# మిర్చి మార్కెట్ యార్డును పునర్నిర్మించాలి



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 2, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** మిర్చి మార్కెట్ యార్డును పున:నిర్మించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం హైద్రాబాద్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పున:నిర్మించుటకు మార్కెటింగ్ వాఖ సంచాలకులు జి.లక్ష్మిబాయి, ఇతర అధికారులతో చర్చించారు. ఖమ్మం మార్కెట్ యార్డ్‌కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజువారి గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారాపై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయం గురించి కులంకుశంగా వివరించడం జరిగింది. ప్రస్తుతం ప్రతిరోజు దాదాపుగా 70 నుంచి 80వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్‌కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.దాదాపు 2లక్షల బస్తాల వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటకం లేకుండా వసతులు కల్పించే విధంగా మార్కెట్‌ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్ని విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్‌ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు,వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారులు అవసరాలు తీర్చే విధంగా 16.80ఎకరాల విస్తీర్ణంతో పున :నిర్మించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ పున :నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00కోట్లు ఖర్చు అవుతుందని ఇంజనీరింగ్ విభాగం ప్రాధమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్‌లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటి ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పున ర్నిర్మాణ పనులు అన్ని ఒకేసారి కాకుండా దశలవారీగా పనులు పూర్తికి రోడ్‌మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

# ఇఎస్‌వై(ఇజి) పేరిట విద్యాశాఖలో కొత్త యాప్ ప్రారంభం!

## రెండు, మూడు రోజుల్లో ప్రారంభించనున్న సర్కార్

## వారం రోజుల్లో ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యాశాఖలో కొత్తగా ఒక యాప్‌ను ప్రారంభించనున్నారు. విద్యాశాఖలోని ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన సమస్యలను వారం రోజుల్లోగా పరిష్కరించడం కోసం ఈ యాప్‌ను ప్రారంభించనున్నారు. రెండు, మూడు రోజుల్లో యాప్‌ను ప్రారం భించనున్నట్టు తెలిసింది. యాప్‌ను ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ సర్వీసెస్ ఫర్ యూ(ఈఏఎస్‌వై)ఈజీ పేరుతో యాప్‌ను రూపొందించారు. ఈ యాప్ లోని పాఠశాల విద్య, ఇంటర్ విద్య, సాంకేతిక విద్య, కళాశాలకు సంబంధిం చిన ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం కోసం కొత్తగా ఈ యాప్‌ను రూపొందించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన రూపకల్పనను పూర్తి చేసినట్టు తెలిసింది. ఈజీ యాప్‌కి సంబంధించి నోడల్ ఆఫీసర్‌గా ఇంటర్ విద్య డైరక్టర్ శృతి ఓజాను నియమించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈజీ యాప్‌ను రెండు మూడు రోజుల్లో ప్రారంభించాలని భావిస్తున్నారు. అయితే ఈ యాప్‌ను విద్యా శాఖను తనదగ్గరే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొన్న డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను ప్రారంభించినట్టుగానే ఈజ యాప్‌ను కూడా రేవంత్ రెడ్డి తన నివాసంలో సోమవారం లేదా మంగళవారం ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈజీ యాప్‌లో ఉద్యోగులు, సిబ్బంది తమ సమస్యలను గ్రివెన్‌సెస్‌గా తీసుకొని వారం రోజుల్లో వాటిని పరిష్కరించడం కోసం ఈ యాప్‌ను ప్రారంభించనున్నారు.

వారం రోజుల్లో సమస్యను సంబంధిత అధికారి పరిష్కారం చేయకపోతే.. ఆటోమేటిక్‌గా పైఅధికారికి గ్రివెన్‌సెస్ వెళ్లేలాగా యాప్‌ను రూపొందించారు. అంటే ఒక సూపరింటెండెంట్ తన పరిధిలోని సమస్యను వారం రోజుల్లో పరిష్కరించకుంటే.. ఆ గ్రివెన్‌సెస్ వారం రోజుల తరువాత పైఅధికారికి వెళుతుంది. ఇది పాఠశాల విద్యతోపాటు ఇంటర్ విద్య, కళాశాల, సాంకేతిక విద్య శాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుంది. సర్వీస్ సమస్యలతోపాటు ఇతర మెడికల్ బిల్స్, సెలవుల మంజూరికి సంబంధించిన సమస్యలను ఈ యాప్ ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నం చేయనున్నారు. ఈ యాప్ కనుక సక్సెస్ అయితే ఇతర శాఖల్లో కూడా ఇదే మాదిరిగా చేయాలనే ఆలోచనలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈజీ యాప్‌కి సంబంధించి నోడల్ అధికారిగా ఇంటరన విద్య డైరక్టర్ ఐఎస్ అధికారిణి శృతి ఓజాను నియమించినట్టు తెలిసింది.

# ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 18 నుండి ఫౌండేషన్ కోర్సు

## 10న ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని స్టడీ సర్కిళ్లలో వివిధ ఫౌండేషన్ కోర్సులకు ఈ నెల 18వ తేదీ నుండి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 10వ తేదీన ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించనుంది. తెలంగాణలోని సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 12 ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో టిఎస్‌పీఎస్సీ గ్రూప్ 1, 2, 3, 4, బ్యాంకింగ్, ఆర్‌ఆర్‌బి, ఎస్‌ఎస్‌సీ ఉద్యోగ పరీక్షల కోసం 5 నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు అందించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆ శాఖ అధికారులు తెలిపారు. అర్హులైన తెలంగాణకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులు మార్చి 6వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నిజామాబాద్, సిద్దిపేట్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్లా, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని స్టడీ సర్కిళ్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఎంట్రన్స్ టెస్టులో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులు ప్రతి జిల్లా శాఖకు 100 సీట్ల చొప్పున ఎంపిక చేస్తారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం, బిసి, మైనార్టీలకు 15 శాతం సీట్లు కేటాయిస్తారు.

# రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు సిఎం కృషి

## ఉ. ప. చట్టం రద్దుకు సిఎం సానుకూల స్పందన

## ప్రొఫెసర్ హరగోపాల్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:** తెలంగాణలో రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మానవ హక్కుల పరిరక్షణతో పాటు పౌర హక్కులను కాపాడుటకు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని ఇది హర్షనీయమని డాక్టర్ ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పీపుల్స్ ఫ్రెంట్ రాష్ట్ర కో కన్వీనర్ రవిచంద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పీపుల్స్ ఫ్రెంట్ జాక్ నేతలు, మేధావులు, ప్రొఫెసర్ కోదాండ రామ్ నేతృత్వంలో ప్రజాపాలనలో కలిశామని హరగోపాల్ తెలిపారు. గత 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన కొనసాగించారని పౌర హక్కులను కాలరాశారని, సహజవనరులను విధ్వంసం చేయడమే కాకుండా నిజాం నిరంకుశ పాలనను తలదాన్నేలా కుటుంబ పాలనను కొనసాగించాడని గత ప్రభుత్వ విధానాలను ఈ సందర్భంగా హరగోపాల్ ఎండగట్టారు. ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేస్తూ కమీషన్లలకు కక్కుర్తి పడి నాణ్యత లోపంతో ఆంధ్ర కాంట్రాక్టర్లచే ప్రాజెక్టులు నిర్మించారని కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి పోవడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 250 మందిపై ఉ ప చట్టం ఉపయోగించి ఇబ్బందులకు గురిచేశారని తెలంగాణలోని 15 కుటుంబాలు ఇప్పటికీ జైల్లో మగ్గుతున్నారని ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అన్ని విన్న సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని హరగోపాల్ తెలిపారు. కో కన్వీనర్ రవిచంద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో మాజీ సీఎం కేసీఆర్ విద్యను, వైద్యాన్ని పట్టించు కోలేదని రైతులను కూడా పట్టించుకోలేదని ప్రైవేట్ వ్యక్తులకు విశ్వ విద్యాలయాలను కట్టబెట్టారన్నారు.

## జిహెచ్‌ఎంసిలో రెండు రోజుల్లో 50 మందికిపైగా అధికారుల తొలగింపు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో ప్రక్షాళన మొదలైంది. రెండోరోజుల్లో 50మందికి పైగా అధికారులను బల్దియా నుంచి తొలగించారు కమిషనర్ రోనాల్డ్ రోస్. రిటైర్డ్ అయినా విధుల్లో కొనసాగిన 37మందిని మార్చి1న టర్మినేట్ చేశారు. అక్రమాలకు పాల్పడిన మరో 14మందిని శనివారం విధుల నుంచి తొలగించారు. ఫేక్‌ఫింగర్ ప్రింట్స్ ద్వారా జిహెచ్‌ఎంసికి నష్టం చేసిన 14మంది సూపర్ వైజర్లను సస్పెండ్ చేశారు.


అంబర్‌పేట్‌లో 11మంది, శేరిలింగంపల్లి నుంచి ముగ్గురు సూర్‌వైజర్లపై వేటు వేశారు. వచ్చేరోజుల్లో మరికొందరిపై వేటుకు రంగం సిద్దమైనట్లు సమాచారం.

ఇంకా 46మంది ఉద్యోగులు ఎక్స్‌టెన్షన్ విధులు నిర్వహిస్తున్నారని మిగతావారిని వారికి ప్రత్యామ్నాయంగా ఉద్యోగులను నియమించిన తర్వాత వారికి ఉద్వాసన పలుకుతామని కమిషనర్ తెలిపారు.

# వేసవి సెలవులకు విస్తృత ఏర్పాట్లు

## ఏప్రిల్ 1నుండి ఆన్‌లైన్‌లో దర్శనం,సేవా టిక్కెట్లు భక్తులకు వసతి

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రానున్న వేసవిసెలవుల్లో అధికసంఖ్యలో భక్తులు వస్తారని, వారికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఏప్రిల్,మే.జూన్ నెలలు వేసవిసెలవులు కావున సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేందుకు ప్రణాళికలురూపొందించామన్నారు. అందుకు తగ్గట్లు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శనాలు, విఐపి బ్రేక్ ,శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు తగ్గిస్తామన్నారు. వారాంతంలో పూర్తిగా ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామన్నారు. వేసవిలో భక్తులుక ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా అన్ని ఏర్పాట్లుచేపడతామన్నారు. శనివారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తులనుద్దేశించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి సదుపాయాలు, భక్తులకు కల్పించే మెరుగైన సౌకర్యాల వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ నుండి జులై వరకు తిరుమలలో అధికంగా భక్తుల రద్దీ ఉంటుందని, అందువల్ల సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు దర్శనం టిక్కెట్ల కోటా తగ్గించామన్నారు. తిరుమలలో దాదాపు 7,500గదులు ఉన్నాయని, 85 శాతం గదులు సామాన్య భక్తులకే కేటాయిస్తున్నట్లు చెప్పారు. తిరు పతి లోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో రెండేళ్ళలో 12 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, 2,485 గుండె ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. స్విమ్స్‌కు అనుబంధంగా పద్మావతి మహిళ వైద్యకళాశాల. ఆస్పత్రిలో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆప్తమాలజీ, ఇఎన్‌టి,



- టిటిడి ఇఒ ధర్మారెడ్డి

జనరల్ మెడిసిన్ ,జనరల్ సర్జరీ విభాగాల్లో నగదు రహిత వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువచ్చా మాన్నారు. మార్చి 20వతేదీ నుండి 24వరకు స్వామివారి సాలకట్ల వార్షిక తెప్పోత్సవాలు జరగనున్నాయని, ఐదురోజులు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవాలు జరుగుతాయన్నారు. ఈనెల 8వతేదీ తిరుమలలో క్షేత్రపాలకుడికి మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుగు తాయన్నారు. ప్రపంచ నలుమూలల ఉన్న హిందూ భక్తులు ఫిబ్రవరి నెలలో తిరుమలకు వచ్చితమ ఇష్టదైవాన్ని 19.06లక్షలమంది దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 111.71కోట్లు రూపాయలు లభించింది. 95.43లక్షల లడ్డూలు విక్రయించారు. 6.56లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు

## నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల

## స్థలం ఉంటే రూ. 5 లక్షల సహాయం

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేదలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఇండ్లు తప్ప కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నేరవేరాక పోగా పేదలు కళ్ల కాయలు కాసేలా ఎదురుచూసి ఎదురుచూసి వేసారిపోయారు.కాగా ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.అందుకు అవపరమైన ఏర్పాట్లు చేయాలని శనివారం అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శ్రీమతి సోనియా గాంధీ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని శనివారం సచివలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంతి సలహాదారులు నరేందర్‌రెడ్డిలు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబందించిన మార్గదర్శకాలపై సమిక్షా సమావేశం నిర్వహించారు. అసలైన లబ్ధిదారులకు ఈ పథకం అందేలా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గానికి మొదటి దశగా 3500ల ఇండ్లను మంజూరి చేయాలని సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్తింటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు అందించనున్నట్లు సీఎం తెలిపారు. దీనికి సంబందించిన నిబంధనలను సిద్దం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం సూచించారు. తప్పనిసరిగా ఒక వంటగది టాయిలెట్ ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

## తిరుమలలోస్వామిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. కేంద్రమంత్రి మురుగన్, వైసిపి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీనటుడు పృధ్వీరాజ్ శనివారం ఉదయం వేర్వేరుగా ఆలయం చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో తెలుగు ప్రజలు సుబిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ తెలిపారు. కుటుంబంతో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఖమ్మంలో గంజాయిపై ఉక్కుపాదం

## ముగ్గురి నుంచి కొనుగోలు.. 23 మంది అరెస్టు

## పోలీస్ కమిషనర్ సునీల్‌దత్



శనివారం ఖమ్మంలోని ఎసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం, మార్చి 2, ప్రభాతవార్త:** నగరంలో విచ్చలవిడిగా ముగ్గురు వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తూ పట్టుబడిన 23మందిని శనివారం అరెస్టు చేశామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం నగరంలో ఎసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి ఉక్కుపాదంతో అణిచివేస్తామని ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ప్రధానంగా విద్యాలయాలు, కూడల్లి ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని యువకులు చెడుమార్గాన్ని ఎంచుకొని గంజాయి వ్యాపారంకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు.ఖానాపురంహావేలి పరిధిలోని గొల్లగూడెం రోడ్డులో చెరుకూరి మామిడితోటలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నక్రమంలో గంజాయి వ్యాపారంతో పాటు కియోకారు, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్లు సైతం పట్టుబడ్డాయి.సుమారు లక్ష రూపాయలు విలువ చేసే నాలుగు కేజిల గంజాయి కారు,ఐపాడ్,7చరవాణిలు స్వాదీనం చేసుకున్నారు.ఈస్ట్‌గోదావరి జిల్లా రాజమండ్రి హౌసింగ్ కాలనీకి చెందిన మణికుమార్, ఖమ్మంనగరంలోని మమతరోడ్డునందు గల లోకేష్‌నాయక్,ఖానాపురంహావేలి స్టేషన్ పరిధిలోని అహ్మద్ అనే వ్యక్తుల ద్వారా మిగతా 23మంది గంజాయిని కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో అన్ని సొమ్ము చేసుకోవడానికి పాల్పడుతున్న క్రమంలో పోలీసులకు చిక్కారు.ఈ విలేకర్ల సమావేశంలో ఏసిపి ఎస్వీరమణమూర్తి, సిఐలు రామకృష్ణ, రామకృష్ణ,భానుప్రకాష్,ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

### రైతు ఐక్యవేదిక

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను వేగవంతం చేయాల్దని రైతు ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఈ షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల చెరుకు రైతులతో పాటు, కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరణ నిమిత్తం అవసరమైన సిఫార్సుల కమిటీని ఏర్పాటు చేయడం మంచి పరిణామమని చెప్పారు. వీలైనంత త్వరితగతిన సమగ్ర నివేదికను రూపొందించి షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కృషి చేయాలని కోరారు.

## మూడు కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని మూడు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. వీటిలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా కోత్వాల్‌ను ఎంపిక చేసింది. అలాగే ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా తాహెర్ బిన్ హందాన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి దీపక్ జాన్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడైంది. ఈ మేరకు వీటికి సంబంధించి నేడో రేపో ఉత్తర్వులు విడుదల కానున్నట్లు అధికార వర్గాల ద్వారా సమాచారం అందింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ అందానీ,క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ కలిశారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం. 25/2023-24 తేది: 01.03.2024
1. ఖమ్మం (R&B) డివిజన్ పరిధి క్రింద 2నం.ల FDR, 1 No. ER మరియు 8నం.ల యొక్క బిల్డింగ్ ER పనులకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరుదారులు టెండర్ షెడ్యూల్‌ను 'ఇ' మార్కెట్ ప్లేస్ https://tender.telangana.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 07.03.2024 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. సంబంధిత EE యొక్క పేరు, చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, ఖమ్మం. ఫోన్ నం. 9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్ :: ఖమ్మం.
DIPR.No.2874-DP/CL/Advt/1/2023-24 తేది: 02.03.2024

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్,
సంగారెడ్డి ఫోన్: 08455-270180
1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం. 17/2023-24 తేది:01.03.2024
ఓ & ఎం - సంగారెడ్డి జిల్లా - పుల్కల్ (మం), సింగూర్ (గ్రా) నందు ఎం.బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్ట్ కోసం కొత్త 250 KVA ట్రాన్స్‌ఫార్మర్ సరఫరా, రవాణా మరియు అమర్చడం కోసం తేది: 05.03.2024 నుండి తేది: 14.03.2024 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ : రూ.13.76 లక్షలు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం www.tender.telangana.gov.in వెబ్ సైట్ నందు తేది: 04.03.2024 నుండి చూడగలరు.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, నీటిపారుదల సర్కిల్, సంగారెడ్డి.
DIPR.No.11155-PP/CL/Advt/1/2023-24 తేది: 02.03.2024

# రైతుల ఉద్యమం ఫలించేనా?

ఏడాది కాలం పాటు సుదీర్ఘ ఉద్యమం చేసి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ప్రయత్నం చేసిన వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునేలా చేయడంలో సఫలీకృతులైన రైతులు తమ డిమాండ్ల సాధనకోసం మరోసారి నిరసన బాటపట్టారు.తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు యునైటెడ్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆందోళనలు చేపట్టింది. అయితే ఈ ఆందోళనల ఫలితం ఎంతవరకూ ఉంటుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది. రెండేళ్లక్రితం ఢిల్లీ వి వారులో రైతు ఉద్యమం ఉధృతంగా సాగడంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్-2020(వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య చట్టం), ఫార్మర్స్ అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్-2020 (ధరల హామీ, వ్యవసాయ సేవలపై రైతు ఒప్పందచట్టం)లను ఆమోదించాల్సి వచ్చింది. అలాగే ఎసెన్షియల్ కమొడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్-2020(నిత్యావసర వస్తువుల సవరణ చట్టం)కు సంబంధించి 2021లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ చట్టాలతో కొన్ని పంటలకు కనీస మద్దతు ధర నిబంధనను రద్దుచేసి, వ్యవసాయంలో కార్పొరేటీకరణను ప్రోత్సహించే అవకాశం ఉందని, అవి అమల్లోకివస్తే బడా కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడాల్సివస్తుందని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని లఖంపూర్ ఖేరిలో నిరసన తెలియచేస్తున్న సిక్కు రైతులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాతేనికి చెందినకారు దూసుకెళ్లడంతో నలుగురు రైతులు చనిపోయారు. వ్యవసాయ చట్టాలను కేంద్రం ఉపసంహరించుకోవడంతో రైతులు కూడా తమ ఉద్యమాన్ని విరమించుకున్నారు.కనీస మద్దతు ధర కల్పిస్తామని అప్పట్లో ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. దానితో పాటు, మరికొన్ని డిమాండ్లను నెరవేరుస్తామని స్పష్టం చేసింది. రైతులకు కాలుష్య చట్టాలనుండి విముక్తి కల్పించడమే కాకుండా ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు అందచేయడం వంటివి ఉన్నాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

మరో రెండు, మూడు నెలల్లో దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. వ్యవసాయ చట్టాలకు వ్యతి రేకంగా 2021లో జరిగిన ఉద్యమ సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల అమలుకు వత్తిడి తెచ్చేందుకు ఇదే సరైన సమయమని భావించిన రైతులు మరోసారి నిరసన బాట పట్టారు. కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు, అప్పట్లో ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, లచంపూర్ ఖేరి ఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు,గాయపడిన వారికి 10లక్షల రూపాయల చొప్పున పరిహారం వంటి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు ఫిబ్రవరి13న చలో ఢిల్లీ నినాదంకూడా చేపట్టారు. హారియాణా, పంజాబతో సహా అనేక రాష్ట్రాల్లో రైతులు భారీ ఎత్తున ఆందోళనలకు సన్నద్ధమవుతున్నారు. ఇంటింటికీ తిరిగి ఆహారానికి అవసరమైన వస్తువులను సేకరిస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీలను సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు రైతుల నిరసనలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా పంజాబ్, హరియాణాల మధ్య ఉన్న శంభు సరిహద్దును సిమెంట్ బ్యారికేడ్లు, ముళ్ల కంచెలతో ఇప్పటికే మూసివేశారు. హరియాణా నుండి ఢిల్లీ వైపు ట్రాక్టర్లు రాకుండా ఘగ్గర్ నదిపై వంతెనను అధికారులు మూసివేశారు. గత రైతు ఉద్యమ సమయంలో బ్రిడ్జిపై అడ్డంకులు సృష్టించడంతో ఈ దారులగుండానే రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. దీంతో గత సంఘటనలు పునరావృతం కాకుండా అటువంటి దారులన్నింటినీ దిగ్బంధనం చేస్తున్నారు. ఇదే సమయంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా బయలుదేరిన రైతులను పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఖనౌరీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వాటికి రైతులు ఎదురొడ్డడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. ఈ ఘర్షణలో కొంతమంది యువకులకు గాయాలయ్యాయి. రబ్బర్ బుల్లెట్లు తగిలిన ఓ రైతు మరణించినట్లు రైతు సంఘాలు ఆరోపించాయి.అయితే కిసాన్ ఆందోళనలో రైతులు ఎవరూ మరణించ లేదని హరియాణా పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పోలీసులు తీసుకున్న చర్యలపై కాంగ్రెస్‌పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా 18 నెలల పాటు సాగిన 2020-21 రైతు ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని చాలా మంది దీన్ని కిసాన్ ఆందోళన 2.0గా పిలుస్తున్నారు. అయితే పోయిన సారి ఉద్యమంతో పోలిస్తే ఈ ఉద్యమం చాలా భిన్నమైంది. ప్రస్తుత రైతు ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, ఉద్యమంపై ప్రభుత్వ వైఖరి, రైతుల డిమాండ్లలో కూడా పాత ఉద్యమంతో పోలిస్తే చాలా వ్యత్యాసాలు ఉన్నాయి.



కానీ ఈ ఉద్యమాన్ని 2020-21 రైతు ఉద్యమానికి కొనసాగింపు లేదా తదుపరి దశగా పిలుస్తున్నారు. గతంలో జరిగిన ఉద్యమం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. కానీ ఈసారి ఎన్నికలు కూడా దగ్గరడ్డాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఉద్యమం అంతగా ఆకట్టుకోలేకపోతోంది. అప్పుడు ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్, ఫార్మర్స్ అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్ ఉపసంహరణ, పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, కాలుష్య చట్టాల నుండి రైతులకు మినహాయింపులపై రైతులు ఉద్యమం చేశారు. అయితే 2020-21 ఉద్యమం సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చలేదనే అసంతృప్తితో పాటు, మరికొన్ని సమస్యలు ప్రస్తుత ఉద్యమానికి కారణమైంది. ఇందులో భాగంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు చట్టపరమైన కనీస మద్దతు ధర కల్పించాలని, 2013 భూసేకరణ చట్టం జాతీయ స్థాయి అమలు, భూసేకరణలో రైతు లిఖితపూర్వక సమ్మతితో పాటు, కలెక్టర్ నిర్ణయించిన ధరకు నాలుగు రెట్లు చెల్లించడం, విద్యుత్ సవరణ బిల్లు 2020ను ఉపసంహరించడం, ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయడం, రోజుకు 700 రూపాయల చొప్పున ఏడాదికి 200 రోజుల ఉపాధి హామీ కల్పించడం, రైతులు, రైతు కూలీలకు పూర్తి రుణ మాఫీ అమలు, లచంపూర్ ఖేరి ఘటన బాధ్యులకు శిక్ష పడేలా చూడాలని, 2020-21 ఢిల్లీ కిసాన్ ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రైతులు, కార్మికులకు వృధాప్య పింఛన్ పథకం అమలు చేయాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ కంపెనీలు, వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలుండేలా చూడాలని, పసుపు, మిరప, ఇతర సుగంధ ద్రవ్యాల సాగు ప్రోత్సాహానికి కమిషన్ల ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో ఈ సారి రైతులు ఉద్యమిస్తున్నారు. అయితే గత ఉద్యమ తరహాగా ఈసారి నిరసనలకు వివిధ రాష్ట్రాలు పెద్దగా మద్దతు ఇవ్వడం లేదు. ?ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం కాలేదు. ఇక 2020-21 ఉద్యమం భారతీయ కిసాన్ యూనియన్, యునైటెడ్ కిసాన్ మోర్చా నేతృత్వంలో జరిగింది. యునైటెడ్ ఫార్మర్స్ ఫ్రంట్ కింద దేశ వ్యాప్తంగా 500 లకు పైగా రైతు సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. ఇందులో పంజాబ్‌కు చెందిన భారతీ కిసాన్ యూనియన్ ఉగ్రహాన్ సహా 37 సంఘాలు ఉన్న యునైటెడ్ కిసాన్ మోర్చా లేదు. ప్రస్తుత ఉద్యమానికి యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నేతృత్వం వహిస్తున్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) 2022లోయునైటెడ్ కిసాన్ మోర్చా నుండి విడిపోయిన ఒక వర్గం. ప్రస్తుత ఉద్యమంలో 200కు పైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించిన ముఖ్యులు ఈసారి కనిపించడం లేదు. ఈసారి రైతు నాయకత్వం రెండుగా విడిపోయింది. గతంలో అలా జరగలేదు. ఉద్యమంలో ఓ వర్గం ముందుంటోంది. గత ఉద్యమ సమయంలో ముందున్న చాలా మంది రైతునేతలు, ప్రముఖులు ఈసారి మౌనంగా ఉండటం విశేషం. గతంలో అన్ని రైతు సంఘాలు పాల్గొన్నాయి. కానీ ఈసారి అందులో ఒక వర్గమే పిలుపునిచ్చింది. రెండు ఉద్యమాల మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే ఐక్యత, అనైక్యతగా చెప్పవచ్చు. కిందటి సారి ఢిల్లీ సరిహద్దుల వద్ద దీర్ఘకాల నిరసన చేపట్టాక రైతు సంఘ నాయకులతో కేంద్రం 12 సార్లు సమావేశాలు నిర్వహించింది.ఆ తర్వాత మూడు సాగుచట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. రైతులతో వరుసగాసమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం చాలా సమయం తీసుకుంది. అయితే ఈసారి చలో ఢిల్లీ కార్యక్రమం మొదలవ్వడానికి ముందే రైతు నాయకులతో రెండు సార్లు సమావేశమైంది. ఫిబ్రవరి 8న మొదటిసారి సమావేశం జరగ్గా, అదే నెల 12న రెండో సమావేశం జరిపింది. రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖమంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రిపీయూష్ గోయల్, హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్‌లతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పటికే ఈకమిటీ నాలుగు సార్లు చర్చలు జరిపింది. ఈ చర్చల్లో రైతు సంఘాల నేతలతోపాటు, పంజాబ్ ఆమ్ఆద్మీపార్టీ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌సింగ్ సైతం పాల్గొన్నారు. రైతు నేతలతో మళ్లీ 15,19 తేదీల్లో చర్చలు జరిపింది. ఇలా కేంద్రం, రైతుసంఘాల మధ్యపలుమార్లు జరిగిన ఈ చర్చలు ఒక కొలిక్కిరావడం లేదు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత 5ఏళ్ల పాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని కేంద్రం ప్రతిపాదించింది. కందులు, మినుములు, మైసూర్‌పప్పు, మొక్కజొన్న పండించే రైతులతో ఎన్‌సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయని, కొనుగోలు పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదని మంత్రులు హామీ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అయితే రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని రైతు నేతలు అంటున్నారు. కాగా రైతు ఉద్యమంపై ఈ సారి ప్రభుత్వ వైఖరి గతంలో కన్నా కఠినంగా ఉందనేది అర్థమవుతోంది. ●

# ముప్పు తప్పినట్లేనా!

హిమాచల్‌ప్రదేశ్

గతవారం గోతిలో పడినట్లేపడి, త్వరగానే గట్టెక్కింది హిమాచల్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ హఠాత్పరిణామానికి దారి తీసినవి రాజ్యసభ ఎన్నికలు. ఈ రాష్ట్రం నుంచి ఒక్క రాజ్యసభ స్థానానికి గత మంగళవారం (27,ఫిబ్రవరి) జరిగిన ఎన్నిక ఒక్కసారిగా కాంగ్రెస్‌లో చిచ్చు రగిల్చింది. ప్రభుత్వం కూలిపోయే దశకు వెళ్లింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఊహించని విధంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమవడంతో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌సుఖూ రాజీనామా చేయక తప్పదనే అంతా భావించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అభిషేక్ మనుసింఘ్వి పరాజితుడు కావడంతో రాష్ట్రంలో హఠాత్తుగా రాజకీయ సంక్షోభం తొంగిచూసింది. బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమైన ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే సుఖూ ప్రభుత్వం మైనారిటీలో పడినట్లే. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలంటూ బిజెపి నేతలు అప్పటికప్పుడు డిమాండ్ చేయడం కూడా ఆరంభించారు. అయితే మరో హఠాత్పరిణామం సంభవించడంతో ప్రస్తుతానికి సుఖూ సర్కార్ గట్టెక్కినట్లే భావిస్తున్నారు. గత గురువారం ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్‌సింగ్ పథాలియా అనర్హతవేటు వేయడంతో సుఖూ సర్కార్ గండం నుంచి బయటపడింది కానీ, సంక్షోభం చాపకింద నీరులా ప్రవహిస్తూనే ఉంది. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం 68 నుంచి 62కు తగ్గింది. కాంగ్రెస్ బలం 34. ముగ్గురు స్వతంత్రులతో కలిసి బిజెపి బలం 28. స్పీకర్ కూడా అనూహ్యంగానే ఈ చర్య తీసుకొన్నారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే అభియోగంతో వారిపై అనర్హత వేటు వేసే అధికారం లేకపోవడంతో, ఆ ఆరుగులు పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించారనే అభియోగంపై స్పీకర్ వారిని అనర్హుల్ని చేసినట్లుగా ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి తప్పక హాజరు కావాలనీ, చర్చలో పాల్గొనాలనీ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. అయినా ఆ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరవడంతో, ఓటింగ్‌లో పాల్గొనక పోవడంతో అటువంటి వారు సభకు అవసరం లేదంటూ స్పీకర్ అనర్హతవేటు వేశారు.

**ఎ.వి.వి ప్రసాద్**

ఫిరాయింపుల చట్టం కింద వారిపై ఆయన తీసుకొన్న చర్యను బహిరంగంగా ఎవరూ విమర్శించకపోయినా, తగిన గుణపాఠం చెప్పారని స్పీకర్‌ను అంతా ప్రశంసించారు. ఇక్కడితో కథ ముగియాలి కానీ, కొత్త మలుపు తిరగడమే గమనించవలసిన విషయం. రాజ్యసభలో క్రాస్ ఓటింగ్ ఘటనకు, తాజా పరిణామానికి ఎలాంటి సంబంధం లేదని స్పీకర్ ప్రకటించినా, కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి అసలు వైఖరి అందరికి అర్థమైందని పరిశీలకులు భావిస్తున్నారు. అనర్హులైన వారిలో రాజేందర్ రాణా, సుధీర్‌శర్మ, ఇంద్రదత్, దేవీందర్‌కుమార్, రవి ఠాకుర్, చైతన్యశర్మ ఉన్నారు. వారికి స్పీకర్ షోకాజ్ నోటీసు జారీ చేసి విచారణకు బుధవారం రమ్మని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్నతర్వాత తీర్పును తొలుత రిజర్వ్ చేసి తర్వాత గురువారం వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ద్వారా రాష్ట్రంలో అంత మంచి ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం కూడా ఇదే మొదటిసారి. ఇప్పుడు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్తానంటున్నారు సభ్యుడు రాజేందర్ రాణా. ఇదే అదనుగా కాంగ్రెస్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను బిజెపి కలియడంతో వివాదం కొత్త మలుపు తిరిగింది. ఆరుస్థానాలు ఖాళీగా ఉన్నాయి గనుక కాంగ్రెస్ బలం తగ్గిపోయిందనీ, తమకు ఒక్క అవకాశం ఇవ్వాలనీ బిజెపి నేతలు హడావుడి చేయడం ఆరంభించడంతో పోలీసులు కూడా తలలు పట్టుకొంటున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని ఉవ్విళ్లూరుతున్న బిజెపి నేతలు గవర్నర్‌ను కలుసుకొన్న తర్వాత సభలో నినాదాలు చేశారన్న కారణంగా 15 మంది బిజెపి ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. తర్వాత మూజువాణి ఓటుతో ఆర్థిక బిల్లును ఆమోదించి సభను నిరవధికంగా వాయిదా వేశారు.అనర్హత వేటు కారణంగా ఎమ్మెల్యేల సంఖ్యాబలం 62కు తగ్గడంతో ప్రభుత్వ మనుగడకు కావాల్సిన మెజారిటీ సంఖ్య కూడా 35 నుంచి 32కు మారింది. తాజా పరిణామాల అనంతరం 34 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో ఉన్నందున సర్కార్‌కు తక్షణమేఎలాంటి ముప్పు రాదని అంటున్నారు. ఏప్రిల్‌లో ఖాళీ అవుతున్న 56 రాజ్యసభ స్థానాలకు గాను, 41చోట్ల ఎన్నిక ఏకగ్రీవమైనా, మిగిలిన కొద్ది చోట్ల వివాదాస్పదమైంది. యుపిలో 10,కర్ణాటకలో 4, హిమాచల్‌లో ఒకటి చొప్పున 15స్థానాలకు జరిగిన మిగిలిన ఎన్నికలలో ఏదోఒక వివాదం తలెత్తినా, హిమాచల్‌లో మాత్రం ప్రభుత్వం పతనం అంచులదాకా వెళ్లిచివరలో ఆగింది. అసెంబ్లీలోసంఖ్యాబలం మేరకు యుపిలో బిజెపి ఏడు సీట్లకు పోటీ చేయవలసి ఉండగా, ఎనిమిదో సీటుకు కూడా అభ్యర్థిని నిలిపింది. హిమాచల్‌లోని ఒక్కసీటు కాంగ్రెస్‌కు రావలసి ఉండగా బిజెపి చేజిక్కించుకొంది. బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు గెలిచే అవకాశం లేకపోయినా, క్రాస్ ఓటింగ్‌తో గట్టెక్కడంతో మళ్లీ ఎలాంటి మార్పులు జరుగుతాయోననే ఆందోళన కాంగ్రెస్ నేతలలో కనిపిస్తోంది. 15 మందికి పక్ష సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేయడంతో బడ్జెట్ తేలికగానే ఆమోదం పొందగలిగింది కానీ సంక్షోభం పూర్తిగా సమసిందని చెప్పడానికి వీలు లేకుండా ఉంది. ఏదిఏమైనా పతనం అంచున దొరికిన ఆధారంతో సుఖూ సర్కార్ ప్రస్తుతానికి నిలబడి ఉందని చెప్పాలి. వీరభద్ర సింగ్ కుమారుడైన మంత్రి విక్రమాదిత్య రాజీనామాకు సిద్ధపడి మళ్లీ యు-టర్న్ తీసుకోవడం కూడా పెద్ద వివాదాన్నే సృష్టించింది. విక్రమాదిత్యకు మరికొందరు మంత్రుల మద్దతుఉన్నట్లు కూడా తెలుస్తోంది.బిజెపి ప్రభావం ఎప్పుడైనా పనిచేయవచ్చు. జారుడు మెట్లపైఉన్నసుఖూ ఎంతకాలం నిలబడగలరో చూడాలి. హిమాచల్ పరిణామాలపై కాంగ్రెస్ ఆలోచించుకోవాలి. ●



సుఖ్వీందర్ సుఖూ

# అధ్యక్షరేసులో తొలిసారి మహిళ!

మెక్సికో

అమెరికాకు సుదీర్ఘ నిడివి కలిగిన సరిహద్దు ఉన్న మెక్సికో దేశం ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. అందులోనూ మొట్ట మొదటిసారి మెక్సికో చరిత్రలో ప్రథమ మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు ఆ దేశ ఓటర్లు సిద్ధం అవుతున్నారు. బరిలో నలుగురైదుగురు అభ్యర్థులున్నా ప్రధాన పోటీ అధికార విపక్షానిదే. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుఎల్ లోపెజ్ ఒబ్రెడార్(ఆమ్లో) విధేయురాలు,కేబినెట్ సహచరి అయిన క్లాడియా షీన్‌బామ్‌కు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటితోపాటు వామపక్ష భావాలతో దూసుకువస్తున్న విపక్ష అభ్యర్థి గ్జోచిల్ గాల్వెజ్ కూడాఆమెకు గట్టిపోటీ ఇస్తున్నారు. ఇద్దరిలో క్లాడియా మెక్సికోసిటీ మేయర్‌గా కూడా పనిచేసారు. వచ్చే జూన్ 2న ఎన్నికలు జరుగుతాయి. మరో మూడునెలలు ఉండగానే షీన్‌బామ్ 63శాతం మద్దతును కూడగట్టుకోగలిగారు. మరోపక్క విపక్ష అభ్యర్థి గాల్వెజ్ సైతం 31శాతం మద్దతు సాధించినట్లు ఎన్నికల సర్వేలు చెపుతున్నాయి. ఇక జార్జ్అల్వారెజ్ మూడో స్థానంలో నిలిచారు. ఆమెకు కేవలం ఐదుశాతం మంది ఓటర్ల నుంచి మాత్రమే మద్దతు ఉంది. లాటిన్ అమెరికాలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న మెక్సి కో దేశంలో నిత్యం డ్రగ్స్ మాఫియా ముప్పు పొంచి ఉంటుంది. 2006 నుంచి ఇప్పటివరకూ సుమారు 4.60 లక్షల మంది హత్యలకు గురయ్యారు. 12.6 కోట్ల మంది జనాభా ఉన్న దేశం ఎక్కువగా పర్యాటకంపైనే ఆధారపడుతుంది. అంతేకాకుండా దేశానికి నిత్యం డ్రగ్‌మాఫియా, అరాచకాలతో పాటు అక్రమ వలసలు కూడాకొంత చేటుతెచ్చిపెడుతున్నాయి. అటు గాల్వెజ్ ఇటు అధికారంలో ఉన్న ఒబ్రెడార్ మద్దతుదారు క్లాడియా షీన్‌బామ్ ఇరువురు కూడా ఎవరికి వారు ప్రత్యేక వ్యూహాలతో ముందుకుపోతున్నారు. తన ప్రచారాన్ని కూడా ఇటీవల హింసకు మృతిచెందిన బాధితులు, ఆచూకీ గల్లంతయిన లక్షమంది క్షేమం కోరుతూ ప్రార్థనలు నిర్వహించి ఆ తర్వాత ప్రచారాన్ని షురూ చేసింది. ఇప్పుడు మెక్సికోను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్ మాఫియా. ఈ ముప్పు నుంచి దేశాన్ని రక్షించేందుకు ప్రస్తుత అధ్యక్షుడు ప్రత్యేక పాలసీని కూడా అమలు చేసాడు. ఈప్రమాదకర నేర వ్యవస్థను రూపు మాపాలంటే పేదరిక నిర్మూలన ఒక్కటే మార్గమని, అసమానతలను నిర్మూలించేందుకు మిలిటరీ ఫోర్స్‌ను కూడా వినియోగించి కొంతమేర కట్టడిచేయగలిగారు. అందువల్లనే అధికారపక్ష అభ్యర్థిగా క్లాడియ డ్రగ్స్ కట్టడివ్యూహం తప్పదని ధైర్యంగా చెప్పుకుంటూ వస్తున్నారు. మెక్సికలో ఈ డ్రగ్స్ అరాచకంలో

**గన్ని మోహన్**

4.50 లక్షలమందికిపైగా హత్యలకు గురయ్యారు. ఇందుకోసమే మెక్సికో మిలిటరీ యాంటిడ్రగ్ మాఫియా నినాదాన్ని అమలులోకి తెచ్చింది. అమలవుతున్న తరుణంలోనే మిలిటరీగ్రూప్‌పై పేలుడు సామాగ్రి వినియోగించి మట్టుబెట్టిన ఉదంతం తాజాగా వెలుగులోకివచ్చింది. అత్యంత ప్రమాదకరంగా ఉన్న మిచోకన్ రాష్ట్రంలోనే ఈ దారుణం జరిగింది. ఈ మాఫియా అరికట్టే ఏకైక అజెండాతో వస్తున్న షీన్‌బామ్‌కు జనంలో కూడా పలుకుబడి పెరిగింది. అంతేకాకుండా అధ్యక్ష పదవిలోకి ఆమె రావడం మంచిదేనన్న అభిప్రాయం 70శాతం ప్రజానీకంలో వ్యక్తం అవుతోంది. బల్గేరియా, లిథువేనియాకు చెందిన జెవిష్ కుటుంబానికి చెందిన షీన్‌బామ్ ఒబ్రెడార్ విధానాలను తూచా తప్ప కుండా అమలుచేస్తేనే దేశానికి భవిష్యత్తు ఉందని చెపుతోంది. ఇప్పటి వరకూ ఉన్న పరిస్థితులను చూస్తే గాల్వెజ్‌తో పోలిస్తే షీన్‌బామ్‌కే ఎక్కువ అవకాశాలున్నాయని చెపుతున్నారు. రాజకీయాల్లో కాదేది అనర్హం. సాధ్యం కానిది అంటూ ఏదీ లేదని చెప్పే సూక్తులు ఇక్కడ కూడా వర్తిస్తాయి. అందుకే ఇప్పుడు విపక్ష అభ్యర్థి గాల్వెజ్‌కు రానురాను ప్రజల్లో ఆదరణ పెరుగుతూ వస్తోంది. అయితే మరోపక్క ఆమ్లోగా పరిచయమైన ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ విధానాలుకూడా అంతేశక్తివంతంగా ఉన్నాయి. అందువల్లనే షీన్‌బామ్ విజయం తథ్యం అన్నభావన 80శాతం మంది ప్రజల్లో వ్యక్తం అవుతోంది. సంస్థా గత విప్లవ పార్టీ సాయంతో ఒక సంకీర్ణ విపక్ష కూటమిగా ఏర్పడిన గ్రూప్‌నకు గాల్వెజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ గ్రూప్ ఆధ్వర్యంలోనే 70 ఏళ్ల పాటు అంటే నాలుగేళ్లక్రితం వరకూ మెక్సికోలో పాలన జరిగింది. పరిస్థితులు ఇలా ఉంటే వచ్చే ప్రభుత్వం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించాలి. 3169 కిలో మీటర్ల సరిహద్దు ఉన్న మెక్సికో అమెరికాదేశాల్లో సరిహద్దు వివాదాలు, అక్రమ వలసలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు కృషిచేయాలి. అమెరికాతోపాటే గ్వాటెమాలా, బెలిజ్, క్యూబా, హోండురాస్‌లతో సరిహద్దులున్న మెక్సికోకు ఈ దేశాల ప్రజలు కూడా వలసవాదులుగా వచ్చి స్థిరపడ్డారు. మెక్సికో ఓటర్లతో పాటు వసల ఓటర్ల తీర్పు కూడా కొత్త మెక్సికో అధ్యక్షుడికి కీలకం అవుతుంది. 19.73లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ లాటిన్ అమెరికా దేశంలో జరుగుతున్న ఎన్నికలు ఇతర యూరోపియన్,ఉత్తర అమెరికా దేశాలను సైతం ప్రభావితం చేస్తాయి. అందువల్లనే ఈదేశ అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా ప్రభావం తప్పక ఉంటుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. 12.99 కోట్లమంది జనాభా ఉన్న ఈదేశ జీడీపి కొనుగోలుశక్తి ఆధారంగా చూస్తే 3.277 లక్షలకోట్ల డార్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 24,975 డాలర్లు అని చెప్పాలి. అభివృద్ధిపథంలోనే దూసుకువెళ్లాల్సి ఉన్న మెక్సికోను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతంతోపాటు అక్రమ వలసలను అరికట్టడం కొత్త పాలకుల ముందున్న ప్రధాన కర్తవ్యం.అంతేకాకుండా అధ్యక్షబరిలో నిలుచున్న ఇద్దరుఅభ్యర్థులకుకూడా ఇదే పెద్దసవాలు అని చెప్పకతప్పదు. ఇపుడు జూన్‌లో ఎన్నిక కానున్న ప్రథమ మహిళ దేశాన్ని పట్టిపీడిస్తున్న ఈరెండు సమస్యలను ఎలా కట్టడి చేస్తారన్నది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది. ●




క్లాడియా షీన్‌బామ్

# అడ్డంకులను అడ్డుకునేందుకు విషప్రయోగం!

రష్యాలో పుతిన్ ఆరాచకాలకు అడ్డే లేకుండాపోతోంది. నియంతలా పాలిస్తూ తనకు అడ్డువచ్చిన వారిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాడు. తాజాగా ప్రతి పక్షనాయకుడు అలెక్సీ నావల్నీ కూడా అనుమానస్పద స్థితిలో విగత జీవిగా కనిపించడంతో యావత్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. తనకు అడ్డు అనుకుంటే అతనికి భూమ్మీద నూకలు చెల్లినట్లే. రష్యాలో ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు గత దశాబ్ద కాలం నుంచి పుతిన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్న అలెక్సీ నావల్నీ అక్కడి ఆర్కిటిక్ సర్కిల్ జైల్లో కన్ను మూశారని జైల్ సర్వీస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. పుతిన్‌ను తీవ్రంగా విమర్శించినందుకు ఆయనపై వివిధ రకాల అభియోగాలు మోపి గత 19సంవత్సరాల నుంచి దేశంలోని ప్రతి జైలును తిప్పుకుంటూ పోయారు. ఆయనపై మోపిన అభియోగాలు రాజకీయ ప్రేరేపితమైనవని రష్యా ప్రజలు కూడా భావిస్తుంటారు. ఇదిలా ఉండగా నావల్నీని గత ఏడాది దేశంలో అత్యంత కఠినమైన జైలుకు తరలించారు. అయితే నావల్నికి అత్యంత సన్నిహిత సహచరులు మాత్రం జైల్లోనే ఆయనను చంపేశారని చెబుతుండగా జైలు అధికారులు మాత్రం ఆయన వాకింగ్‌కు వెళ్లివచ్చిన తర్వాత నుంచి అనారోగ్యానికి గురయ్యారని చెబుతున్నారు. కాగా ఆయన భార్య యులియా మాత్రం అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని పుతిన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని వేడుకుంటున్నారు. ఇక జైలు అధికారులు మాత్రం ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన వెంటనే ఎమర్జెన్సీ మెడికల్ టీంను పిలిపించామని వారు వచ్చి ఆయనకు చికిత్స ప్రారంభించారు. ఎంత ప్రయత్నించినా ఆయన స్పృహలోకి రాలేదని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. డాక్టర్లు కూడా నావల్నీని బతికించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని తెలిపారు. కాగా ఆయన మృతికి నిరసనగా తెలపడానికి కూడా రష్యా ప్రజలను అనుమతించలేదు. సెంట్రల్ మాస్కోతోపాటు సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో పాటు దేశంలోని పలు నగరాల్లో నిరసనగా కారులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. కాగా 47 ఏళ్ల నావల్నీ చనిపోవడానికి ఒక రోజు ముందు కూడా ఆరోగ్యంగా హుషారుగా కనిపించారు. కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా రెండు రోజుల క్రితం నావల్నీ తన భార్యకు ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్ట్ చేశారు. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్నా తాను మాత్రం ప్రతి సెకన్ నువ్వు నా దగ్గరే ఉన్నట్లు భావిస్తుంటాను అని రాసుకొచ్చారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఒకరు దాషా ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్నారు. జాకర్ ప్రస్తుతం స్కూల్లో చదువుకుంటున్నారు. జైలు అధికారులే చంపేశారని రష్యాలోని మెజారిటీ ప్రజలు నమ్ముతున్నారు.ఇక రష్యాలో పుతిన్‌కు అడ్డు వచ్చిన వారికి ఆయన తేలికగానే అడ్డు తొలగించుకుంటారు. ఉదాహరణకు రష్యా కిరాయి సైనికుడు ఉక్రెయిన్‌పై యుద్ధంలో కీలకపాత్ర పోషించిన ప్రిగోజిన్‌ను కూడా చంపించాడు పుతిన్. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. అయినా రష్యా ఉక్రెయిన్‌ను యుద్ధంలో ఓడించలేకపోతోంది. రష్యా మిలటరీ ఉన్నతాధికారుల్లో పేరుకు పోయిన అవినీతిని ఎండగట్టి, మాస్కోపై తిరుగుబాటు చేయడానికి తన కిరాయి సైనికులతో క్రెమ్లిన్ వైపు దూసుకురాగా పుతిన్‌తో సహా అతని మిలిటరీ ఉన్నతాధికారులు హుటాహుటిన హెలికాప్టర్లలో పారిపోయారు. అటు తర్వాత బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వం నెరిపి తన దేశంలో ప్రిగోజిన్‌కు ఆశ్రయం ఇస్తానని హామీ ఇచ్చి క్రెమ్లిన్ వైపు నుంచి తన దళాలను

**లక్కాకుల కృష్ణమోహన్**

వెనక్కి రప్పించేలా చేశాడు. అటు తర్వాత కొన్ని నెలలకు ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోవడంతో దుర్మరణం పాలయ్యాడు. ఇంతకు ప్రిగోజిన్ చేసిన నేరం ఏమిటంటే సైనికుల బాగోగులను చూడాలని కోరడం దీనికి పుతిన్ తననే ఎదిరించే స్థాయికి ఎదిగాడని ప్రిగోజిన్‌ను



చంపించాడు. ఇక పుతిన్ తన ప్రత్యర్థులను ఎలా చంపించింది రష్యాలో కథలు కథలుగా చెబుతుంటారు.కేవలం రష్యా రాజకీయ నాయకులనే కాదు ఉక్రెయిన్ రాజకీయ నాయకులను కూడా పుతిన్ ఒక పథకం ప్రకారం చంపుకుంటూ పోయాడు. ఉదాహరణకు ఉక్రెయిన్‌కు చెందిన రాజకీయ నాయకుడు విక్టర్ యుష్‌చెకినోవ్‌ను ఒక పద్ధతి ప్రకారం ఆహారంలో విషం కలిపి చంపారని ఆయనను పరీక్షించిన డాక్టర్లు చెప్పారు.ఉక్రెయిన్ అధికారులతో రష్యా అధికారులకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇదిలా ఉండగా 2004లో రష్యాలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ సమయంలో విక్టర్ యుష్ చెకినోవ్ మాస్కోకు అనుకూలంగా ఉండే నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. దీంతో ఆయనకు ఆహారంలో ఒక పద్ధతి ప్రకారం విషం కలిపారు.ఈ విషం ప్రభావం ఆయన ప్రేగులపై పడింది. ముఖం పూర్తిగా మారిపోయింది. ఇలా విక్టర్ ఒక్కరినే కాదు చాలా మంది రష్యాఎజెంట్లను తమకు వ్యతిరేకంగా ఉండేవారికి విషం ఇచ్చిచంపడం మామూలు అయిపోయింది.అలాగే రష్యాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు. పుతిన్ తీవ్రంగా విమర్శించే అన్నాపోలిటికోస్కారాను కూడా 2004లో ఇలానే చంపేశారు. ఆమె మాస్కో నుంచి బెస్లాన్‌కు విమానంలో ప్రయాణం అయ్యారు. అక్కడ జరుగుతున్న అల్లర్లను కవర్ చేయడానికి వెళ్లారు.అటు తర్వాత ఆమె అనారోగ్యానికి గురయ్యారు. తీరా తెలిసింది. ఏమిటంటే ఆమెకు విమానంలో ఇచ్చిన టీ తాగిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని. అటు తర్వాత ఆమెపై 2008లో కాల్పులు జరిపారు. ఆమె కేసు విచారించడానికి ముందుకు వచ్చిన లాయర్‌ను బెదిరించడం జరిగింది. ఆమె లాయర్ కరీన్నా మోసోలెన్కోను వేధింపులకు గురిచేశారు. ఆమె హత్యకేసును విచారించరాదని తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. కోర్టులో కేసు విచారణకు వచ్చినప్పుడు ఆమె లాయర్ కరిన్నా కారు సీటులోపల పెద్ద ఎత్తున్న మెర్క్యురీ పెల్లెట్స్ పెట్టారు. దీంతో ఆమెకు తలనొప్పి వాంతులు, తల తిరగడం లాంటివి జరిగాయి. 2004లో రష్యాకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రోమాన్ సెపోవ్ ఒకప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడు.ఒకసారి అతను,అతని సహచరులు కలిసి స్థానిక ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఆఫీస్‌కు వెళ్లారు.అక్కడ ఒక కప్ టీ తాగారు. టీతాగిన వెంటనే అనారోగ్యానికి గురయ్యాడు. ఓ పక్షం రోజుల తర్వాత ఆయన మృతి చెందాడు. చనిపోయిన జర్నలిస్టు అన్నాకు రష్యాలోని సెక్యూరిటీ ఏజెంట్ నుంచి బెదిరింపులు వచ్చేవి.అలానే క్రెమ్లిన్‌ను తీవ్రంగా విమర్శించే అలెగ్జాండర్ లిటివినెకో 2006లో లండన్‌లో చనిపోయాడు. ఇక స్కాట్‌లాండ్ యార్డు డిటెక్టివ్‌లకు లిటివెన్కో తనకు ఇచ్చిన టీలో విషం కలిపారని చెప్పాడు.అలెగ్జాండర్ లిటివెన్కోను చంపడానికి కిరాయి ముఠాకు చెందిన ఆండ్రీ లుగోవో, దిమిత్ర కోవ్‌టన్ మొట్ట మొదటిసారి లిటివెన్కోనుర్ లండన్ లోని వెనోర్ ఫ్రంట్‌బోర్డు రూంలో మీటింగ్‌కు పిలిచారు.అతనికి ఆఫర్‌చేసిన టీలో అత్యంత ప్రమాదకరమైన పోలోనియామ్ కలిపారు.అయితే అతను దాన్ని తాకలేదు.ఆ తర్వాత జరిగిన ఓ బార్‌లో మీటింగ్ జరిగింది. అయితే లిటివెన్కో ఆల్కహాల్ తాగడు. అయితే అతనికోసం ఒక పాట్‌లో గ్రీన్ టీ తెప్పించి ఉంచారు.కప్ క్లీన్ చేసి గ్రీన్ టీఇవ్వడం ఆయన తాగడంవెంటనే స్పృహకోల్పోయి మృతి చెందాడు. చకచకా జరిగిపోయాయి.అలాగే 2015లో రష్యాలో ప్రముఖ రాజకీయ నాయకుడు వ్లాదిమిర్ కరముర్జా జూనియర్ రెస్టారెంట్‌లో లంచ్ చేసిన తర్వాత అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఇలాంటి సంఘటనే 2017లో జరిగింది.అలాగే 2018లో ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు పుస్సీ రాయిట్ ట్రూపునకు చెందిన పైటోర్ వెరిజోలోవ్ కోర్టులో విచారణ తర్వాత అనారోగ్యానికి గురయ్యాడు. 30 ఏళ్ల వయసు కలిగిన వెరిజోలోవ్‌కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. అతనిపై కూడా విషప్రయోగం జరిగిందని తర్వాత తేలింది. అదే ఏడాది అంటే 2018లో రష్యాకు చెందిన గూఢచారి సెర్గీ ప్రర్కీపాల్.. బ్రిటన్‌లో ఆయన డబుల్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అతని కుమార్తె యూలియాను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమె పర్ఫ్యూమ్.. బాటిల్‌లో విషం కలిపారు. అయితే ఆమె రెస్టారెంట్‌లో భోజనం చేసినతర్వాత ఆమెప్లేట్‌లో విషం ఉన్న ఆనవాళ్లు కనిపించాయని తేలింది. పుతిన్‌ను వ్యతిరేకించేవారికిమాస్కో టీలో విషం కలిపి చంపడం ఆనవాయితీ అయింది. ●

# పోటీనుంచి మమ్మల్ని తప్పించండి..

## బిజెపి హైకమాండ్‌కు ఇద్దరు సిట్టింగ్‌ల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మార్చి 2:** ఎన్నికల విధులనుంచి తనను విడుదలచేయాలంటూ భారతీయ జనతాపార్టీకి చెందిన మరో ఎంపి కేంద్రానికి పార్టీ హైకమాండ్‌కు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే ఢిల్లీ ఎంపి గౌతమ్‌గంభీర్ పార్టీ హైకమాండ్‌ను కోరిన సంగతి తెలిసిందే. అదే దారిలో ఇపుడు జార్ఖండ్ నేత మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్‌సిన్హా కుమారుడు జయంత్‌సిన్హా బిజెపి అధిష్టానాన్ని తనను ఎన్నికల్లో పోటీచేసేవిధులనుంచి తప్పించాలని అభ్యర్థించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాకు లేఖరాసిన వీరిద్దరూ తమను ఈ విదులనుంచి తప్పిస్తే తమకున్న ఇతర ముఖ్య కార్యకలాపాలపై దృష్టిసారిస్తామని తెలిపారు. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌కు చెందిన ఎంపి జయంత్ తన ఎక్స్ మీడియా పోస్టులో ప్రత్యక్ష ఎన్నికలనుంచి తనను తప్పించాలని కోరారు. ప్రపంచ వాతావరణ మార్పులపై తాను మరింత కృషిచేసేందుకు వీలవుతుందని, భారత్ తోపాటు ఇతరప్రపంచ దేశాల్లోను ఈకృషిని మరింతపెంచుకోగలుగు తానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఇద్దరు నాయకులకు టికెట్లు రాకపోవచ్చన్న సమాచారంతో ముందుగానే వీరు ఇలా ఎన్నికల్లో పోటీనుంచి తమను తప్పించాలని కోరినట్లు పార్టీ నేతలు చెపుతున్నారు. బిజెపి ఈ సారి ఎన్నికల్లో కొందరు కొత్త నాయకులకు టికెట్లు ఇస్తోంది. దీనితో పార్టీలో ఇప్పటివరకూ సిట్టింగ్‌లుగా ఉన్నవారు తమను ఎన్నికల విధులనుంచి తప్పిస్తే తాము ఇతర సంస్థాగత పనులపై దృష్టిపెడతామని చెప్పారు. టికెట్లకేటాయింపునకు సంబంధించి బిజెపి హైకమాండ్ విస్తృత సర్వేను నిర్వహించింది. ఓటర్లలో ఎవరికి ఎక్కువప్రాధాన్యత ఉందనే అంశాన్నే ప్రత్యేకించి తీసుకుని ఫోకస్ పెంచింది. గౌతమ్ గంభీర్, జయంత్ సిన్హాలకు ఈసర్వేల్లో సంతృప్తికర ఫలితాలు రాలేదు. అందువల్లనే వారికి టికెట్లు రాకపోవచ్చన్న ముందస్తు సమాచారం ఉంది. దీనితో వారు ముందుగానే తమను ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరుతూ ట్వీట్లు పెట్టారు. మరోపక్క బిజెపి తొలితిజాబితాలో వందమందిపేర్లను విడుదలచేసేందుకు సిద్ధం అవుతోంది. వారిలో ప్రధాని నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలపేర్లు ఉంటాయనే అంచనా. అభ్యర్థుల ఎంపికకోసం పార్టీ సుదీర్ఘ సమావేశాలు నిర్వహిస్తోంది. తెల్లవారుఝామువరకూ జరిగిన ఈ సమావేశాల్లో 100 సీట్ల అభ్యర్థుల జాబితా ఓ కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది.

# రెబెల్ ఎమ్మెల్యేలు తొమ్మిదిమంది టచ్‌లోనే ఉన్నారు

## సీఎం వ్యాఖ్యలపై తిరుగుబాటునేత రాజీందర్‌రాణా



**సిమ్లా, మార్చి 2:** రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై వేటువేసిన హిమాచల్ సీఎం ప్రత్యేకగ్రూప్‌గా ఏర్పడిన ఎమ్మెల్యేలనుంచి మరికొందరు తమతో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. క్రాస్‌ఓటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించి రెబెల్ ఎమ్మెల్యే రాజీందర్‌రాణా ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ అదంతా అవాస్తవమని తనతో మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటూ వచ్చారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సుఖు ప్రజలను తనప్రకటనలతో తప్పు దారిపట్టిస్తున్నారని తెలిపారు. తిరుగుబాటు ప్రకటించిన వారిలో ఎవ్వరూ తిరిగి వచ్చేందుకు సిద్ధంగా లేరని, కనీసం తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని రాణా చెప్పారు. మరోపక్క కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబంధించి 80శాతం పార్టీ సమిష్టిగా ఐకమత్యంతో ఉందని సమన్వయ కమిటీ ఏర్పాటయిన తర్వాతపరిస్థితులు మరింతగా మారతాయని, తాను అనర్హత వేటుపడిన ఆరుగురు ఎమ్మెల్యేలతోను చర్చలు జరిపినట్లు సుఖు చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌ప్రతిష్ట ప్రజల మనోభావాలను పరిగణనలోనికి తీసుకునే అనర్హత వేటువేసినట్లు తెలిపారు. ఒకవేళ అభిషేక్‌మనుసింఘ్వీకాకుండా సోనియా గాంధీ పోటీచేసి ఉంటే మీరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారా అన్న ప్రశ్నపై రాణా స్పందిస్తూ అప్పటిపరిస్థితి వేరుగా ఉండేదన్నారు. క్రాస్‌ఓటింగ్ జరగడంతో బిజెపి హిమాచల్‌లోని ఏకైక రాజ్యసభ స్థానాన్ని గెలిచింది. హర్షమహాజన్ ఈస్థానం నుంచి సింఘ్వీని ఓడించారు. అంతేకాకుండా దీనితో రాష్ట్ర అసెంబ్లీలో అవిశ్వాసం ప్రతిపాదనను కూడా తెరపైకి బిజెపి తెచ్చింది. రెబెల్ ఎమ్మెల్యే ఇందర్‌దత్ లఖన్‌పాల్‌మాట్లాడుతూ రెబెల్స్‌ను పార్టీ ద్రోహులుగా చెపుతున్నారని, మా ఆంతరాత్మకు అనుగుణంగా మేం వెళుతున్నామని అది మావ్యక్తిగత నిర్ణయమని చెపుతున్నారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సిగ్ సుఖు మాట్లాడుతూ రెబెల్స్ సమస్య తాత్కాలికమేనని, పరిస్థితులు మారేందుకు సమన్వయకమిటీ ఏర్పాటవుతోందని, లోక్‌సభ ఎన్నికల్లో మరింత శక్తివంతంగా మారతామని ధీమా వ్యక్తం చేసారు.

# అరెస్టు ఎప్పుడు జరగాలో నిందితులే నిర్ణయిస్తున్నారు

## బెంగాల్ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు




**కోల్‌కతా, మార్చి 2:** త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని నరేంద్రమోడీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన ర్యాలీలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతాబెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'బిజోయ్ సంకల్ప సభ'కు భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలను చూసి మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ అభిమానాన్ని చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ 400లకుపైగా సీట్లు గెలుచుకుంటుందనే ఆత్మవిశ్వాసం మరింత బలపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనితీరు బెంగాల్ ప్రజలు నిరాశకు గురవుతున్నారన్నారు. దౌర్జన్యాలు, రాజవంశ రాజకీయాలు, ద్రోహాలకు టిఎంసి పర్యాయపదమని ఆరోపించారు.
సందేశ్‌ఖాలీ అంశాన్ని ప్రధాని మోడీ లేవనెత్తారు. వేధింపులకు గురైన తల్లులు, సోదరీమణులు న్యాయం కోసం పోరాడుతుండగా.. వారికి అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని ఆరోపించారు. బాధితుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు అరెస్టు జరగాలో నేరగాళ్లే నిర్ణయించుకునేంతగా పరిస్థితి మారిందని విమర్శించారు.
**టిఎంసి అంటేనే అవినీతి..** పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 సీట్లతో బిజెపి విజయం సాధించాలనే లక్ష్యంతో టిఎంసిని ప్రధాని మోడీ టార్గెట్ చేశారు. ఆయన శనివారం కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 'టిఎంసి అంటేనే అవినీతి. ఇక్కడికి వచ్చిన ప్రజలు ఇచ్చిన విశ్వాసంతో చెబుతున్నా.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కార్ 400 స్థానాల్లో విజయం సాధిస్తుంది. టిఎంసి అంటే దౌర్జన్యాలు, కుటుంబ రాజకీయం, ద్రోహానికి ప్రతిరూపం. బెంగాల్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పట్ల విసుగుచెందారు. టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. సందేశ్‌ఖాలీ మహిళల విషయాన్ని ప్రస్తావిస్తూ టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. బాధలో ఉన్న తల్లులు, సోదరీమణులకు మద్దతు ఇవ్వాల్సింది పోయి టిఎంసి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని మోడీ విమర్శించారు. న్యాయం కోసం సందేశ్‌ఖాలీ మహిళలు ఎంత వేడుకుంటున్నా, నిరసనలు తెలిపినా టిఎంసి ప్రభుత్వం మాత్రం వినిపించుకోలేదని మోడీ మండిపడ్డారు.

# అబుదాబిలోని హిందూ మందిర్‌లో నిబంధనలు కఠినం

## డ్రెస్‌కోడ్ తప్పనిసరి..

**అబుదాబి, మార్చి 2:** భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత నెలలో ప్రారంభించిన బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ మందిరంలో డ్రెస్‌కోడ్ వార్తల్లో నిలిచింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇక్కడ ప్రజలు దర్శనాలకు అనుమతిచ్చిన నేపథ్యంలో నియమనిబంధనలు, భక్తుల డ్రెస్‌కోడ్‌కు సంబంధించిన నియమాలు, మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా క్యాప్స్, టీషర్ట్స్, అభ్యంతరకరమైన దుస్తులకు అనుమతి ఉండదు.



**డ్రెస్‌కోడ్, ఇతర నిబంధనలు:**
అబుదాబి మందిర్ ట్విట్టర్(ఎక్స్)లో షేర్ చేసిన వివరాల ప్రకారం ప్రతి మంగళవారం - శనివారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తుల సందర్శనార్థం ఈ మందిర్ తెరిచి ఉంటుంది. సోమవారం మాత్రం ఆలయాన్ని మూసివేస్తారు. ముస్లిం దేశంలో అబుదాబిలో తొలి హిందూ దేవాలయం బాప్స్‌లో డ్రెస్‌కోడ్, మార్గదర్శకాల విషయంలో కఠినంగా వ్యవహరించనున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం.. మెడ, మోచేతులు, మడమల వరకూ కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి. టైట్‌గా ఉన్న దుస్తులు, స్లీవ్‌లెస్, షార్ట్స్‌కు అనుమతించరు. శబ్దాలు చేసే ఉపకరణాలనూ ఆలయంలోకి అనుమతించరు. బయటి ఆహారాన్ని ఆలయంలోకి తీసుకురా కూడదు. పెంపుడు జంతువులకు కూడా ఆలయం లోకి ప్రవేశం నిషిద్ధం. అంతేకాదు.. దేవాలయం పరిసరాల్లో డ్రోన్స్ వినియోగంపై కూడా నిషేధం విధించారు.
**ఫొటోలకు అనుమతి ఉందా?:**
వ్యక్తిగత అవసరాల కోసమే ఫొటోలు తీసుకోవచ్చు. ఎవరైనా వాణిజ్య అవసరాల నిమిత్తం విడియోను రికార్డ్ చేయాలనుకుంటే, వారు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆలయంలో ఆధ్యాత్మిక, ప్రశాంత వాతావరణానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా భక్తులు నియమాలను పాటించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు. కాగా రూ.700 కోట్ల వ్యయంతో 27 ఎకరాల్లో బాప్స్ సంస్థ ఆధ్వర్యంలో అబూ మారేఖ్ ప్రాంతంలో ఆలయ నిర్మాణంజరిగింది. శిల్పకళ ఉట్టిపడేలా నిర్మించిన ఈ ఆలయంలో ఒకేసారి 5 వేల మంది ప్రార్థనలు చేసేలా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే.

# నాలుగు కేసుల్లో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్

**లాహోర్, మార్చి 2:** వివిధ కేసుల్లో ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు నాలుగు కేసుల్లో తాత్కాలిక బెయిల్‌ను స్థానిక కోర్టు మంజూరుచేసింది. గత ఏడాది మేనెల 9వ తేదీ నాటి హింసాత్మక సంఘటనలకు సంబంధించి నమోదయిన ఈకేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట లభిస్తోంది. 71 ఏళ్ల పాకిస్థాన్ పిటిఐ అధినేత ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంతభద్రతమధ్య ఆది యాలా జైలులో



ఉన్నారు. ఆయనపై సుమారు 171 కేసుల వరకూ నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది పిటిఐ కార్యకర్తలు, ఇమ్రాన్ మద్దతుదారులు జిన్నాహౌస్‌తోపాటు మియాన్‌వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్‌ఐ భవనం వంటివి ఉన్నాయి. ఈకేసులకు సంబంధించి పాకిస్థాన్‌లోని యాంటి టెర్రరిజమ్ కోర్టు న్యాయమూర్తి అర్షద్ జావేద్ ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్ ఇస్తున్న అంశాన్ని ధృవీకరించారు. జమన్‌పార్క్ బయట పోలీసులపై దాడులు, పటిఐ కార్యకర్త జిల్లేషా హత్య, పాకిస్థాన్ పిఎంఎల్ఎన్ ఆఫీస్ దగ్గం కల్మా చౌక్‌లోని ఒక కంటైనర్ దగ్ధం కేసుల్లో ఆయనకు బెయిల్‌మంజూరుచేసింద.ఇ అంతేకాకుండా ఈకేసుల్లో పూచీకత్తుకింద ఐదుల క్షల పాకిస్తానీ రూపాయలు జమచేయాల్సి ఉంటుంది. మరో ఎటిసి కోర్టు న్యాయమూర్తి నవీద్ ఇక్బాల్ మాజీ ప్రధానికి ఇప్పటికే మూడుకేసుల్లో మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను ఈనెల 7వ తేదీ వరకూ పొడిగించారు.

## మేనిఫెస్టో రూపకల్పనపై

# కాంగ్రెస్ కసరత్తు

## ఎంఎస్పీ, ఖాళీల భర్తీ, కులగణనలే కీలకం

**న్యూఢిల్లీ, మార్చి 2:** సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. వీటిలో రైతాంగానికి అత్యవసరమైన కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం, దేశవ్యాప్తంగా కులగణన కొనసాగించడంతోపాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన భర్తీచేస్తామని ప్రకటించింది. మానిఫెస్టె కమిటీ ఛైర్మన్ మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం ఇందుకు సంబంధించి నాల్గవ తేదీ ముసాయిదాపై చర్చలు జరపనున్నారు.




సత్వరమే ఖరారుచేసి ప్రకటించేందుకు నిరణయించారు. మేనిఫెస్టోముఖ్యంగా పాంచ్‌న్యాయ్ లేదా ఐదు న్యాయానికి ఐదు పిల్లర్లు అన్న సూత్రంపైనే ఫోకస్‌పెడుతోంది. గడచిన రెండు నెలలుగా దేశంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న న్యాయ్‌జోడోయాత్రపరంగా వస్తున్న సమస్యలను కూడా పరిగణనలోనికి తీసుకుని ఆవిధంగా జనాకర్షక మేనిఫెస్టోనురూపొందిస్తోంది. తాము పండించిన పంటకు కనీసమద్దతుధరను ప్రకటించి చట్టరూపంలో తమకు హామీ ఇవ్వాలని రైతాంగం గడచిన కొంతకాలంగా నిరవధిక ఆందోళనచేపట్టిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకూడా ఇందుకోసం తగిన ప్రాధాన్యత నిస్తోంది. రైతు రుణమాఫీ వంటి అంశాలతో పాటు మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం రంగాలకు సంబంధించిన అంశాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. నిరుద్యోగనిర్మూలనదిశగా అజెండాలో ప్రస్తుతం ప్రభుత్వ ఖాళీల భర్తీని ప్రకటించనున్నది. ఇక పేదకు కార్పొరేట్ వైద్యం అందించేదిశగా ప్రస్తుత మోడీ సర్కారు అందిస్తున్న ఆయుష్మాన్‌భారత్ కంటేమరింత ఎక్కువ మొత్తంతో కూడిన ఆరోగ్యశ్రీని అమలుచేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# పక్షంరోజుల్లోనే లోక్‌సభకు ఎన్నికల నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, మార్చి 2:** లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న పదిహేను 20 రోజుల్లోనే రానున్నాయి. సీనియర్ అధికారులుప్రస్తుతం అన్ని రాష్ట్రాలపర్యటనల్లో ఉన్నారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో సంప్రదింపులు, కసరత్తులు, సన్నద్ధత ప్రణాళికలను అధ్యయనం చేస్తున్నారు. జమ్ముకాశ్మీర్ సిఇఒ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు 15 లేదా 20 రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తుందని, అనంతనాగ్, కుల్గామ్, షోపియన్ జిల్లాల్లో జిల్లా అధికారులతో చర్చలుజరిపినట్లు తెలిపారు. పారదర్శకంగాను, స్వేచ్ఛగా, నిష్పాక్షిక వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాశ్మీర్‌లోభద్రతా పరిస్థితుల దృష్ట్యా అదనపు బలగాలను మోహరింపచేయాలని ఎన్నికల సంఘానికి నివేదికలు ఇచ్చినట్లు జమ్ముకాశ్మీర్ సిఇఒ వెల్లడించారు. మొత్తం 97 కోట్లమంది ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, గత ఫిబ్రవరిలోనే భారీ ఎత్తున ప్రత్యేక ఓటర్ రివిజన్ కార్యక్రమం పూర్తిచేసినటు సిఇఒ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో ఏకకాలంలో లోక్‌సభతో పాటు అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.



# ముంబై పేలుళ్ల కీలక సూత్రధారి మృతి

**ఇస్లామాబాద్, మార్చి 2:** 26/11 ముంబై బాంబు పేలుళ్ల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఇటి) సీనియర్ కమాండర్ జామ్ ఛీమా గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్ నగరంలో ప్రాణాలు కోల్పోయినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. మల్కాస్‌వాలాలో అజామ్‌కు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిసింది. కేవలం 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు అజామ్ సూత్రధారి. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉంది. నాటి ఘటనలో 188 మంది ప్రాణాలు కోల్పోయారు. 800ల మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు నవంబరు 26, 2008న ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం నుంచి ముంబైలోకి ప్రవేశించారు. బృందాలుగా విడిపోయి అనేక చోట్ల విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.
దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు అమెరికన్లు కూడా ఉన్నారు. అజామ్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడని అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. దాంతో అతని పేరును మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చింది.

# వెయ్యి 'అమృత్ భారత్' రైళ్ల తయారీ:రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 2: దాదాపు 1000 'అమృత్ భారత్' రైళ్లు తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వేదాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటలకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. పీటీఐ'వార్తా' సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తా -హవ్‌డా నగరాలను కలుపుతూ దేశంలోనే తొలిసారి నదీ గర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ. 454 ఖర్చుతో 1000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి. అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎగుమతి ప్రారంభమవుతుందన్నారు. 'యువతలో 'వందేభారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టా లెక్కుతోంది. రాబోయే కొన్నేళలలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారు చేస్తాం" అని వెల్లడించారు. కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ కారిడార్ (మెట్రోలైన్-2)లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్ పశ్చిమ తీరంలో హవ్ డా



మెట్రోస్టేషన్‌లు నిర్మించారు. ఈ రెండింటిని కలుపుతూ నదీ మట్టానికి 32 మీటర్లలోతుతో, 520 మీటర్ల పొడవునా మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంలో కోల్‌కత్తాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హావ్‌డా మైదాన్ వరకు మెట్రో స్టేషన్.. దేశంలోనే అతి లోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

# బిజెడికి షాక్.. రాజీనామా చేసిన సీనియర్ ఎమ్మెల్యే

**భువనేశ్వర్, మార్చి 2:** పార్లమెంట్ ఎన్నికలు, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజూ జనతా దళ్ (బిజెడి) నేతలు ఆ పార్టీకి షాక్ ఇస్తున్నారు. తాజాగా ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన అరబింద ధాలి శనివారం అధికార బిజెడి పార్టీకి రాజీనామా చేశారు. ఆయన బిజెపి చేరనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అరబింద ధాలి కోరాధా జిల్లాలోని జయదేవ్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. ధాలి తన రాజీనామా పత్రాన్ని బిజెడి అధ్యక్షుడు, సిఎం నవీన్ పట్నాయక్‌కు ఇ-మెయిల్ ద్వారా పంపారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి గల కారణాలను వెల్లడించలేదు. ధాలి మొదటిసారి 1992లో బిజెపి టిక్కెట్‌పై మల్కాన్‌గిరి ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం రెండు పర్యాయాలు ఆ స్థానంలోనే ధాలి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత ధాలి బిజెడిలో చేరాయి. 2009లో ఆయన జయదేవ్



నియోజకవర్గంలో విజయం సాధించారు. గత 2019లో కూడా ఇదే నియోజకవర్గంలో బిజెడి టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు. నవీన్ పట్నాయక్ కేబినెట్‌లో ధాలి ట్రాన్స్‌పోర్టు మంత్రిగా పనిచేశారు. గత నెల బిజెడి నుంచి బహిష్కరణకు గురైన ఇద్దరు ఎమ్మెల్యేలు పాణిగ్రాహి, ప్రశాంత్ జగదేవ్ ప్రతిపక్ష బిజెపిలో చేరారు. మాజీ రాష్ట్ర మంత్రి దేబాసిస్ నాయక్ సైతం ఇటీవల బిజెడి నుంచి పార్టీ మారారు. ఒడిశాలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతల రాజీనామాలు బిజెడికి తలనొప్పిగా మారింది.

# నర్సింగ్ విద్యార్థిని హత్య..అమెరికాలో రాజకీయ దుమారం

**వాషింగ్టన్, మార్చి 2:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయం వేడెక్కుతోంది. మెక్సికోతో సరిహద్దు వివాదం అంతకంతకూ రాజుకుంటోంది. దేశంలోకి అక్రమంగా వలస వచ్చిన వ్యక్తి చేతిలో లేకెన్ రిలే (22) అనే నర్సింగ్ విద్యార్థిని ఇటీవల హత్యకు గురైంది. దీనిపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇటీవల టెక్సాస్‌లోని సరహద్దుకు వెళ్లిన ఆయన అక్కడ చేసిన ప్రసంగంలో అధ్యక్షుడు బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. దేశంలోకి అక్రమ వలసదారుల ప్రవేశం ఎక్కువవడానికి బైడెన్ చేతగానితనమే కారణమని మండిపడ్డారు. రిలే తల్లిదండ్రులతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. రిలేను తాను ఎన్నటికి మరచిపోలేనని, ఆమె హత్య అంశాన్ని అధ్యక్షుడు బైడెన్ అసలే పట్టించుకోలేదన్నారు. ఇదే విషయమై రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి ఇప్పటికే తప్పుకున్న మరో నేత వివేక్



రామస్వామి కూడా ఘాటుగా స్పందించారు. బైడెన్ జార్జ్‌ఫ్లాయిడ్ పోలీసింగ్ యాక్ట్ బిల్లు పాస్ చేయడానికి బుదులు లేకెన్ రిలే సెక్యూర్ ద బోర్డర్ బిల్లు పాస్ చేయాల్సిందని, దీని ద్వారా అక్రమ వలసదారులను వెనక్కి పంపి పోలీసులకు భారాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. కానీ లేకెన్ రిలే మార్నింగ్ వాక్‌కు వెళ్లినప్పుడు దుండగుడు ఆమెపై దాడి చేసి కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపరిచి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన అమెరికాలో ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ యేడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా పార్టీల అధ్యక్షఅభ్యర్థులను నిర్ణయించే ప్రైమరీ ఎలక్షన్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

# కాంగ్రెస్‌కు గడ్కరీ లీగల్ నోటీసు

**న్యూఢిల్లీ,మార్చి 2:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీనియర్ నేత జైరామ్ రమేష్‌కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి లీగల్ నోటీసుల పంపారు. తన ఇంటర్వ్యూను వక్రీకరిస్తూ 19 సెకన్ల వీడియోను 'ఎక్స్'లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పోస్టు చేసినందుకు ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గందరగోళం, సంచలనం సృష్టించడంతోపాటు బీజేపీ నేతగా తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతోనే ఈ క్లిప్‌ను షేర్ చేశారని గడ్కరి ఆరోపించాడు. ఇంటర్వ్యూలో తాను చెప్పిన అంశాలకున్న ప్రాధాన్యతను వక్రీకరించి, పార్టీలో విభేదాల సృష్టికి ప్రాధాన్యతను వక్రీకరించి తప్పు పట్టారు. గడ్కరి తరఫున ఆయన న్యాయవాది బాలేందుకు శేఖర్ ఈ నోటీసు పంపారు.

# జార్ఖండ్‌లో స్పెయిన్ యువతిపై గ్యాంగ్‌రేప్

**రాంచీ, మార్చి 2:** భర్తతో కలిసి జార్ఖండ్ పర్యటనకు వచ్చిన స్పెయిన్ దేశానికి చెందిన యువతిపై దారుణం జరిగింది. దుమ్కాలో 10 మంది దుండగులు కలిసి అర్ధరాత్రి యువతిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. అదుపులోకి తీసుకున్న నిందితులను ప్రశ్నిస్తున్నట్లు దుమ్కా ఎస్పీ తెలిపారు. టూరిస్టు వీసా మీద భారత్ వచ్చిన స్పానిష్ జంట మోటార్ బైక్‌పై దుమ్కాలో పర్యటిస్తూ పలు ప్రదేశాలు సందర్శిస్తున్నారు. ఇక్కడి కుంజి గ్రామంలో టెంట్లు వేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దుండగులు బాధితురాలిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. రేప్‌కు గురైన తర్వాత యువతిని ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. మొత్తం ఆసియా ఖండంలో టూర్‌కు ప్లాన్ చేసిన స్పానిష్ జంట తొలుత పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో టూర్ పూర్తి చేసుకున్నారు.

# చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేత దారుణ హత్య

**రాయ్‌పూర్, మార్చి 2:** చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో బిజెపి నేతను గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపారు. ఈ ఘాతుకానికి పాల్పడింది మావోయిస్టులు అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జన్‌పద్ పంచాయతీ సభ్యుడైన బిజెపి నేత కట్ల తిరుపతి బీజాపూర్ జిల్లాలోని టోయనార్ గ్రామంలో ఓ పెళ్లికి హాజరైనాడు. కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి వెళుతుండగా కొందరు వ్యక్తులు పదునైన ఆయుధంతో అతడిని పొడిచి చంపారని బీజాపూర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్ర యాదవ్ తెలిపారు. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా దారి మధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బిజెపికి చెందిన నేత హత్యకు గురవడం గత సంవత్సర కాలంలో ఇది ఏడోసారి కావడం కలకలం రేపుతోంది. గత యేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారాయన్‌పూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రతన్‌దూబెను మాయిస్టులు హత్య చేశారు.

# పేదరికాన్ని జయించిన భారత్ అమెరికా సంస్థ నివేదిక!

**న్యూఢిల్లీ,మార్చి2:** ఏళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న కఠిన పేదరికాన్ని అధిగమించిందని అమెరికాకు చెందిన ఓ నివేదిక వెల్లడించింది. ఇందుకుగాను భారత్ కృషిని అభినందిస్తూ ప్రసంశలు కురిపించింది. అమెరికన్ థింక్ ట్యాంక్ బ్రూకింగ్స్ తన తాజా నివేదిక. ఆర్థిక వేత్తలు సుర్జిత్ భల్లా, కరణ్ భాసిన్ దీనిని రూపొందించారు. భారత ప్రభుత్వ బలమైన నిర్ణయాలే ఈ విజయానికి కారణమని అందులో ఉంది. 2011-12లో 12.2% పేదరికం ఉండగా.. 2022-23 నాటికి ఆసంఖ్య 2 శాతానికి పడిపోయింది.

# విద్య, ఆరోగ్య, రక్షణ ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** విద్య, ఆరోగ్యం రక్షణ సరిగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని గాంధీ సెంటినరీ హాల్‌లో శనివారం జరిగిన సామాజిక సంస్థలు, ప్రజాసంఘాలు, నిరుద్యోగ ప్రతినిధులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజలు ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారనే అంశంపై చర్చలు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వర్ధిల్లినపుడు మాత్రమే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన విధంగా నిరుద్యోగులు న్యాయం చేస్తామని దీసాదాస్‌మున్షీ తెలిపారు. ప్రజాసంఘాలు పాలనలో భాగస్వామ్యమైతే సమాజంలోని అంతమ పౌరుడి ఆకాంక్షలు కూడా ప్రభుత్వంకు చేరుతుందని తద్వారా వారి సంక్షేమం అభివృద్ధికి అనుకూలంగా కార్యాచరణ రూపొందించేందుకు ప్రభుత్వంకు అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్ రూమ్ చైర్మన్ మల్లాది పవన్, డా.రియాజ్,ప్రసన్న, హరికృష్ణా, ఎర్షాద్, డా.హరినాథ్, డా.భూమయ్య, మల్లేశం, శివానంద స్వామి, అశోక్‌రెడ్డి, సురేశ్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.



**కాంగ్రెస్‌లో చేరిన భులింగగౌడ్**

షుగర్ కేన్ ఇండస్ట్రీ డిప్యూటీ కమిషనర్ తీగల భులింగ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరగా ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హను మంతరావు, టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు ఎంఎల్‌సి మహేష్‌కుమార్‌గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి సిద్దిపేట ఇన్‌చార్జి హరికృష్ణ లక్ష్మణ్ ప్రభాకర్ సుప్రభాతరావు రాంచందర్ వెంకటరెడ్డి అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

### 11వ తేదీ వరకు అవకాశం

### ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును మరోసారి పెంచారు. మార్చి 3 నుంచి 11వ తేది వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఏప్రిల్ 7న పరీక్షను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఉన్న మోడల్ స్కూల్స్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు.. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటికే జారీ చేశారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 1 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మోడల్ స్కూల్స్‌లో ఏప్రిల్ 7వ తేదిన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకోసం పరీక్షను నిర్వహిస్తుండగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. ఓసీ విద్యార్థులకు ఫీజును రూ. 200గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు. ఈ నెల 12 నుంచి మోడల్‌స్కూల్స్‌కి చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం పొందుపర్చినట్టు పాఠశాల విద్య శాఖ జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది.

## ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో

# ఉచిత కరెంటు అమలుకు ఎంఎల్‌ఎల్‌సి కోడ్ అడ్డు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ నెల ఒకటవ తేదీ నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం అమలవ డం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలుకు సంబంధించి విద్యుత్ శాఖ ఉద్యోగులు అన్ని ప్రాంతాలను సందర్శించి ఈ ప థకం అమలుకు అర్హులైన వారికి జిఒ కరెంటు బిల్లులు ఇచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ ఈ పథకం అమలైనా కొన్నిచోట్ల చాలా మందికి ఈ పథకం అందుబాటులోకి రాలేదు.

దీనిపై ఫిర్యాదులు రాగానే ఈ సమస్యల పరిష్కారం కోసం శనివారం నుంచి జిహెచ్‌ఎంసి పరిధిలో ఆయా ప్రాంతాల జోనల్ కమిష నర్ కార్యాలయాలు, మండలాలలో అయితే తహసీల్దార్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించారు. అయితే ఈలోపు ఉమ్మడి ర ంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఉచిత కరెంటు అమలుకు సంబంధించిన హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు ఆగిపోయింది. దీంతోపాటు ఈ రెండు జిల్లాలలో జిరో కరెంటు పథకం కూడా ఎంఎల్‌సి ఎన్నికలు ముగిసే వరకు ఆగిపోయిందని విద్యుత్ విభాగం అధికారులు తెలిపారు.

### మ్యాన్‌హోల్‌లో పనిచేస్తుండగా

# ఊపిరి ఆడక ముగ్గురు కూలీలు మృతి

**హైదరాబాద్ (జియాగూడ), మార్చి 2, ప్రభాతవార్త:** మ్యాన్‌హోల్‌లో పనులు చేస్తుండగా విషవాయువులతో ఊపిరి అందక ముగ్గురు వ్యక్తులు అసువులు బాసిన సంఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పురానాపూల్ నుంచి జియాగూడ కొత్తరోడ్డులో భారీ సివరేజ్ పైపులైన్ మాన్యహోల్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పనులు చేస్తున్న సమయంలో విషవాయువులు, గ్యాస్‌తో ఊపరిరాడక ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. మరొకరు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. పురానాపూల్ చౌరస్తా సమీపంలోని జియాగూడ కొత్త బైపాస్‌రోడ్డుపై గల ఎస్టీపి(సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నుంచి కార్వాన్ మొగల్‌కానాలా వరకు జలమండలి ప్రాజెక్టు విభాగంలో ఆధ్వర్యంలో300 ఎం.ఎం భారీ సివరేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. కొత్త పైపులైన్ నిర్మిస్తూనే దానికి స్థానిక కాలనీల సివరేజ్ లైన్‌లకు అనుసంధానం చేస్తున్నారు. దీనికితోడు జియాగూడ కబేళా నుంచి వచ్చే వ్యర్థపదార్థాల నుంచి రక్తంనీరు వేరు చేయడానికి పనులు చేపడుతున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన వెంకట్ రాములు(55),కామారెడ్డి జిల్లా బిచ్కుందకు చెందిన హన్మంతు(40),వనపర్తి జిల్లాకు చెందిన శ్రీనివాస్(40)లు కలిసి సివరేజ్ పనులు చేస్తున్నారు.పైపులైన్ పొడవునా భారీ మ్యాన్‌హోల్స్ నిర్మిస్తున్నారు.అందులోకి డ్రైనేజీ నీరు చేరకుండా గొనెసంచులను తొలగించేందుకు అందులోకి దిగారు.దీంతో ఒకసారి విషవాయువులు బయటకు వచ్చి ఉక్కిరిబిక్కిరై మరణించారు.శనివారం ఉస్మానియా మార్చురీలో మృతదేహాలకు పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.పనులల్లో నిర్లక్ష్యం వహించిన అయ్యప్ప ఇన్‌ప్రాస్ట్రక్చర్స్ సంస్థపై కుల్సుంపురా పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా పొట్టకూటి కోసం వచ్చి ముగ్గురు కూలీలు ఆసువులు బాసారు.

# ముగిసిన జెఇఇ మెయిన్ చివరివిడత సెషన్ దరఖాస్తు గడువు

### ఏప్రిల్ 4 - 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్ తుది విడత పరీక్షలకు సంబంధించిన దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. దేశ వ్యాప్తంగా చివరి విడత జేఈఈ మెయిన్ ఎడిషన్ పరీక్షలకు సుమారు 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. జేఈఈ తుది విడత పరీక్షలను ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) పేర్కొంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1తో జేఈఈ మొదటి విడత సెషన్ పరీక్షలు ముగిసిన విషయం తెలిసిందే. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 2 నుంచే తుది విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించి.. శనివారం వరకు దరఖాస్తులను స్వీకరించారు. రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. తుది విడత పరీక్షలను నిర్వహించిన అనంతరం రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. తొలివిడత పరీక్షలకు దేశ వ్యాప్తంగా 12,21,615 మంది దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 11,70,036 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 95.80 శాతం మంది హాజరైనట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. తుది విడత జేఈఈ మెయిన్ ఫలితాలను ఏప్రిల్ 20న విడుదల చేయనున్నారు.

# ఆయిల్ పామ్ గెలలకు లాభదాయక ధరలు ప్రకటించాలి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు లేఖ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం వాటి గెలలకు లాభదాయకమైన ధరలు ప్రకటించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. టన్నుకు కనీసం 18 వేల రూపాయలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు శనివారం కేంద్రానికి రాసిన లేఖలో నూనె ఉత్పత్తి శాతం 22 శాతం ఉన్నా, కేంద్రం 19 శాతంగా నిర్ణయించడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని తెలియచేశారు. ధరలను స్థిరీకరించేందుకు ముడి పామాయిల దిగుమతిపై సుంకాలను విధించాలన్నారు. రాష్ట్రంలో 1992 నుండి ఇప్పటి వరకూ దాదాపు 2 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ సాగు విస్తరణకు 14 కంపెనీలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు పెంపకానికి ఇప్పటి వరకూ 42 నర్సరీలను ఏర్పాటు చేశాయన్నారు. రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా పెద్ద ఎత్తున ఈ పంట సాగును చేపట్టేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు.

# డిజిపి ఆఫీసులో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు డిజిపి కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా డిజిపి రవి గుప్తాతో పాటు రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్, ఏఐజి రమణ కుమార్ తదితరులు శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాగా పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలోనూ శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనం గా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ఈ విభాగం ఎండి రమేష్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న డిజిపి రవి గుప్తా. చిత్రంలో రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్, ఏఐజి రమణకుమార్ తదితరులు

# అగ్రవర్ణ పేదలకు ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి



అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వి.రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** తెలంగాణలోని అగ్రవర్ణ పేదల అభ్యున్నతి కోసం ఇబిసి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి శనివారం సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని అగ్ర కులాల్లో 80.శాతం మంది పేదరికంలో ముగ్గుతూ, దుర్భర జీవితనంను గడుపుతున్నారన్నారు. అగ్ర కులాలుగా పిలువబడుతున్న బ్రాహ్మణులు, క్షత్రీయులు, వైశ్యులు, రెడ్లు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ కులాల్లోని పేదలు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కూడు, గూడు, గుడ్డల కోసం నిత్యం శ్రమిస్తున్నారన్నారు. పూట గడువాలంటే పొద్దం తా ఒళ్లంతా హూనం చేసుకుంటున్నారని తెలిపారు. ఓసీ కుల సర్టిఫికెట్లు ఉండడం వలన అపారమైన తెలివి తేటలున్నా ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవు తున్నారన్నారు. బిసిలకు వర్తింపజేస్తున్న రిజర్వేషన్లు అన్నింటిని ఇబిసిలకు కూడా వర్తింపచేయాలని సీఎంను కోరామన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల వలే ఈబిసి విద్యార్థులకు స్టడీ సర్కిల్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి, పావులా వడ్డీ రుణసౌకర్యం, గృహవసతి వంటి సంక్షేమ పతకాలలో సైతం రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని రవీందర్‌రెడ్డి వివరించారు.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పిఆర్‌సిని ప్రకటించాలి

## ప్రభుత్వానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 2023 జులై 1 నుంచి రావలసిన రెండవ పీఆర్‌సీని 40 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసీయుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ పీఆర్‌సీ కమిటీ ఛైర్మన్ శివశంకర్‌ను కలిసి నివేదికను అందించినట్టు తెలిపారు.

కనీస వేతనం రూ. 30,400 గరిష్ట వేతనం రూ. 2,58,980గా ఉండేలా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య, ఆరోగ్య శాఖను మిగిలిన ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడొద్దని.. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు అనునిత్యం రకరకాల వ్యాధులతో ఉన్న రోగుల మధ్య తీవ్రమైన రిస్క్‌తో పనిచేయవలసి ఉంటుందన్నారు. అందుకోసం రిస్క్ అలవెన్స్‌తోపాటు మెరుగైన వేతన సవరణ చేయాలని కోరారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలని అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

# హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో 104 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో 104 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. ఇందులో హైదరాబాద్ పరిధిలో 63 మంది, సైబరాబాద్ పరిధిలో 41 మంది బదిలీ అయ్యారు. ఈ మేరకు హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్లు కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, అవినాష్ మొహంతి ఆదేశా లు జారీ చేశారు.

# ఇంటర్ పరీక్షల్లో మూడు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

## రేపటి నుంచి సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంట ర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో మూడు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు 96.79 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారం జరిగిన పరీక్షలకు 4,49,868 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,35,387 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.79 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14,481 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. జనగాంలో రెండు, ఖమ్మంలో ఒకటి మాల్‌న ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు. రేపటి(సోమవారం) నుంచి సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సుమారు 7.5లక్షల వరకు జవాబు పత్రాలు ఉండటంతో ముందుగా సంస్కృతం మూల్యాం కనం ప్రారంభించనున్నారు.

# పత్తి క్వింటాలు రూ.7,500

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెల్ల బంగారంగా పిలిచే పత్తి ధరలు మెరుస్తున్నాయి. అంర్జాతీయ మార్కెట్లో బేళ్లు, గింజల ధరలు పెరగడంతో వ్యాపారులు పోటీ పడి మరీ పత్తి కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం క్వింటాలు 7,400 రూపాయల నుండి 7,500 రూపాయల వరకూ ధర పలుకుతోంది.. తెలంగాణలోని జిల్లా కేంద్రం ఖమ్మంలోని మార్కెట్ మార్కెట్ యార్డులో అత్యధికంగా 7.500 రూపాయలు పలుకగా, కరీంగనర్ జిల్లాలోని జమ్మికుంట మార్కెట్‌లో 7,400 రూపాయలు పలికి రెండో స్థానంలో నిలిచింది. ఇక వరంగల్ వ్యవసాయ మార్కెటన యార్డులో పత్తి ధర క్వింటాలుకు 7,100 రూపాయలు పలికింది. కాగా జమ్మికుంట ప్రతీ ఏటా అక్టోబరు నుండి ఇక్కడ పత్తి కొనుగోళ్లు ప్రారంభం అవుతాయి. ప్రారంభ సమయంలో క్వింటాలు 6,200 రూపాయలు మాత్రమే ధర పలికింది. దీంతో రైతాంగం నిరాశ చెందారు. ఆ సమయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రంగ ప్రవేశం చేసింది. 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తికి మద్దతు ధర 7,020 రూపాయల నుండి 6,712 రూపాయలు వరకూ చెల్లించి కొనుగోళ్లు చేపట్టింది. అయితే మళ్లీ ఇప్పుడు పత్తి ధరలు పైపైకి ఎగబాకుతూ 7,500 రూపాయలకు చేరుకున్నాయి.

## తెలంగాణ కొలువుల జాతర ఆరంభంతో

# అమరవీరుల స్తూపానికి యూత్ కాంగ్రెస్ పాలాభిషేకం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్‌సి వేయడంతో పాటు అనేక ప్రభుత్వ శాఖలో ఖాళీలను భర్తీచేయడానికి కొలువుల జాతర ప్రారంభించడంతో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో గన్‌పార్క్ అమరవీరుల స్థూపంకు శనివారం పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్బ:గా శివసేనారెడ్డి మాట్లాడుతూ 11,062 పోస్టులతో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు మానసిక స్థైర్యంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్పించారిన అన్నారు.నిరుద్యోగు జీవితాల్లో రేవంత్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు. దేశంలో బిజెపి బిఆర్ఎస్‌లను ఓడించాలని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటుపరం చేస్తున్నారని అన్నారు. మా ప్రభుత్వం37 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తారని తెలిపారు.

# డ్రగ్స్‌పై పోరుకు మరో వినూత్న కార్యక్రమం

## విద్యాశాఖ, టి.నాబ్‌తో కలిసి డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్ పేరిట విద్యార్థుల్లో చైతన్యానికి సదస్సు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జంట నగరాలలో మాదకద్రవ్యాలను సమూలంగా పారదోలేందుకు కంకణం కట్టుకున్న సిటీ పోలీసు విభాగం ఇందులో భాగంగా ఆదివారం నాడు విద్యా శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)తో కలిసి డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ పేరిట విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు సదస్సు నిర్వహి ంచనుంది. సిటీ పోలీసు కమిషనర్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ హోదాలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించనుండగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

ఆయనతో పాటు టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, డాక్టర్ తరుణ్ జోషి, టి.నాబ్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ సహా మరికొందరు ప్రముఖులు పాల్గొనున్నారు.

బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఉదయం పదిన్నర గంటలకు జరగనున్న ఈ సదస్సుకు నగరంలోని పలు పాఠశాలలకు చెందిన వెయ్యి మంది కి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. గత ఏడాది కూడా సిటీ పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ తరహా సదస్సు జరిగింది. ఈ ఏడాది కూడా ఈ తరహా సదస్సుకు సిటీ పోలీసు విభాగం ఘనంగా ఏర్పాట్లు చేసింది.

# రామమందిర నిర్మాణమే రామ రాజ్యస్థాపనకు నాంది

## స్వామి దయానందుడి రచనలు యువతకు ఆదర్శం

### యోగా గురువు రాందేవ్ బాబా



శనివారం నల్లగొండలో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జయంతి వేడుకలో మాట్లాడుతున్న యోగా గురువు రాందేవ్‌బాబా

**నల్గొండ, మార్చి 2, ప్రభాతవార్త:** స్వామిదయానందుడి రచన లను నేటి యువత అధ్యాయనం చేయాలని, భారతీయ గురుకులలో బోధన చేయుటకు ముందుకు రావాలని ఆర్యసమాజ్ 100 సంవత్సరాల వేడుకల్లో ప్రఖ్యాత యోగ గురువు రాందేవ్‌బాబా పాల్గొని మాట్లాడారు. శనివారం ఆర్యసమాజం నల్గొండ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్యప్రతినిధి సభ తెలంగాణ సౌజన్యంతో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జన్మజయంతి వేడుకల్లో పాల్గొనడానికి నల్గొండకు విచ్చేసి ఆయన మాట్లాడుతూ రామమందిర నిర్మాణమే రామరాజ్యస్థాపనకు నాంది అని పేర్కొన్నారు.దీంతో దేశమంతా రామమయం అయిందన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఎంత ఎక్కువ మాట్లాడితే ప్రధాని మోదీకి అంత లాభమని,ఓవైసీ బిజెపి బీటి అని ప్రచారం ఉందని అది నేను చెప్పడం లేదని అన్నారు.ఓవైసీతో బిజేపికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. తమ సంస్థల ఆద్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు సామాజిక సేవ కోసమే కాని వ్యాపార దోరణితో కాదని తెలిపారు. భారతీయ సంస్కృతిలో రెండు రకాలైన సంవిధానాలు గలవాని వాటిలో ఒకటి రాజకీయపరమైనది.రెండవది సనాతన భారతీయ రాజ్యాంగమన్నారు.

భారత రాజ్యాంగ మూలాల్లో స్వామి దయానంద సరస్వతి మూలాలు ఉన్నాయన్నారు. దయానందుడు రాసిన సత్యార్ధ ప్రకాష్ గ్రంధ ప్రేరణతో అనేక మంది స్వతంత్ర సంగ్రామంలో జాతీయ నాయకులు ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. మన అందని గురువు దయానందుడి పురుషోర్ధం వల్లనే దేశ సంస్కృతిలో అనేక సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో స్వామి దయానంద సరస్వతి సిద్ధాంతాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. జనవరి 22 తర్వాత బాల శ్రీరాముని అయోధ్యలో ప్రతిష్టాపించడం ద్వారా దేశంలో సనాతన ధర్మం ప్రాముఖ్యత పెరిగిందని పేర్కొనా ్నరు. శ్రీరామనవమి అనంతరం పూర్తిగా రామరాజ్యం ప్రభావం వేగమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికోసం ప్రతిపౌరుడు జాగృతంతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భారతీయ శిక్షాస్మృతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి గొప్ప పనిచేసిందని రాబోయే కాలంలో అందరూ భారతీయ శిక్ష బోర్డును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద విద్యార్ ్ధని విద్యార్థులకు భారతీయ గురుకులాల్లో బోధన చేయడానికి ముందుకు రావాలన్నారు.

నల్గొండ జిల్లాలో ఆర్యసమాజ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలకు తరలివచ్చిన వారికి అభినందనలు తెలిపారు.తాను దేశ వ్యాప్తంగా పాదయాత్రలు చేశానని, నల్గొండ జిల్లాలో పాదయాత్రచేయలేదని త్వరలో చేస్తానని వారు అన్నారు. ప్రపంచ దేశాలకు చెందిన వారు ఎవరైనా సరే అయోధ్యలో నిర్మించే గురుకులాలలో వేదాలను పారాయణ యజ్ఞములు స్వామి ప్రణవానంద సరస్వతి,స్వామి ఆర్యవైశ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ నాయకులు విఠల్‌రావు, బి.శివుడు, శ్రీధర్,పటేల్ శివకుమార్,రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# 'రాడిసన్' కేసులో మరో నిందితుడు!

**ఎఫ్ఐఆర్‌లో చేర్చిన పోలీసులు**

**డైరక్టర్ క్రిష్ మూత్ర పరీక్షలో నెగిటివ్**

**ఇంకా అందని రక్త పరీక్ష నివేదిక**

**డ్రగ్ స్మగ్లర్ మీర్జా వాహిద్ బేగ్ రిమాండు రిపోర్టులో మరోసారి క్రిష్ పేరు**

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. ఈ కేసులో ఇప్పటివరకు 12 మంది నిందితులు వుండగా తాజాగా శనివారం నాడు ఎ13గా అబ్దుల్ రహమాన్ అనే వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. మరోవైపు ఈ కేసులో నిందితుడుగా వున్న టాలీవుడ్ డైరక్టర్ క్రిష్ జాగర్లమూడికి పోలీసులు నిర్వహించిన పరీక్షలో మూత్ర పరీక్షకు సంబంధించి నెగెటీవ్ రిపోర్టు రావడం క్రిష్‌కు కొం తమేర ఊరటనిచ్చింది. అయితే రక్త పరీక్షకు సంబంధించిన నివేదిక ఇంకా అందాల్సి వుందని, దీని తరువాతే క్రిష్‌కు సంబంధించి ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ కేసులో కీలకంగా వున్న డ్రగ్స్ స్మగ్లర్ మీర్జా వాహిద్ బేగ్ రిమాండు రిపోర్టులో పోలీసులు అనేక విషయాలను పొందుపరిచారు. ఇందులో డైరక్టర్ క్రిష్ పేరును పోలీసులు మరోమారు ప్రస్తావించారు.

రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు వ్యవహారం కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మంది నిందితులు వుండగా తాజాగా దీని సంఖ్య 13కు చేరింది. 13వ నేరగాడుగా అబ్దుల్ రహమాన్ పేరును చేర్చారు. ఇతను డ్రగ్ పెడ్లర్ మీర్జా వాహిద్ బేగ్‌కు సన్నిహితుడుగా చెబుతున్నారు. ఇతను కూడా పరారీలో వు న్నాడు. మరోవైపు ఈ కేసులో టాలీవుడ్ డైరక్టర్ క్రిష్‌కు స్వల్ప ఊరట ల భించింది. రాడిసన్ హోటల్ డ్రగ్స్ పార్టీలో డైరక్టర్ క్రిష్ పలుమార్లు పాల్గొన్నాడ ని పోలీసులు చెబుతుండగా ఇదే విషయాన్ని డ్రగ్ పెడ్లర్ మీర్జా వాహిద్ వెల్లడించాడు. దీంతో ఈ కేసులో క్రిష్‌ను నిందితుడుగా చేర్చిన పోలీసులు ఆయ నను శుక్రవారం సాయంత్రం విచారించి రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించారు. ఇందులో మూత్ర పరీక్షకు సంబంధించి నెగెటీవ్ రిపోర్టు రావడం క్రిష్‌కు కొంత ఊరటనిచ్చింది. కాగా ఇదే కేసులో త నకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని క్రిష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ జరగనుంది. క్రిష్‌కు ముందస్తు బెయిల్ లభిస్తుందా? లేదా అనేది అదే రోజు తేలిపోనుంది. క్రిష్‌కు ముందస్తు బెయిల్ లభిస్తే సరే... లేకుంటే పోలీసులు ఏం చేయనున్నారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసు లో అరెస్టయిన రాడిసన్ హోటల్ నిర్వాహకుడు వివేకానంద్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లుగా చేసే వీలుంది. దీనిపై సోమవారం సాయంత్రం స్పష్టత వచ్చే వీ లుంది.

**మీర్జా వాహిద్ రిమాండు రిపోర్టులో కీలక విషయాలు... స్నాప్‌చాట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు వెల్లడి**

ఇదిలావుండగా ఈ కేసులో 12వ నిందితుడుగా వున్న మీర్జా వాహిద్ బేగ్ రిమాండు రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను వెల్లడించారు. బేగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించి జైలుకు తరలించిన అనంతరం వెలుగుచూసిన వివరాలను పోలీసులు కోర్టుకు వెల్లడించారు. బేగ్‌కు పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన ఇమ్రాన్, అబ్దుల్ రెహమాన్ అనే ఇద్దరు డ్రగ్ పెడ్లర్లు పరిచయం వున్నారని పోలీసులు తెలిపారు. ఇందులో రెహమాన్ ద్వారా బేగ్ కొకైన్ కొనుగోలు చేసినట్లు తేలింది. ఈ కేసు వెలుగుచూశాక ఇమ్రాన్, రెహ మాన్ పారిపోయారు. ఇక ఈ కేసులో మీర్జా వాహిద్ బేగ్ స్నాప్ చాట్ చేస్తూ మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తుండే వాడని పోలీసులు తే ల్చారు. బేగ్ వద్ద 3.58 గ్రా ముల కొకైన్‌ను జప్తు చేశారు. సయ్యద్ అలీ అనే వ్యక్తి ద్వారా రాడిసన్ హోటల్ నిర్వాహకుడు వివేకానంద్‌కు బేగ్ కొకైన్‌ను అందించినట్లు పోలీసులు తేల్చారు. గత ఫిబ్రవరి నెలలోనే బేగ్ అతని అనుచరులు పదిసార్లు కొకైన్ విక్రయించినట్లు తేలింది. బేగ్ అనేక మందితో సంబంధాలు కలిగివున్నాడని, ఇందులో డైరక్టర్ క్రిష్ కూడా వున్నాడని పోలీసులు తెలిపారు. బేగ్‌కు రెహమాన్, ఇమ్రాన్ ఏడాదిగా పరిచయం వుందని పోలీసులు తెలిపారు. రాడిసన్ హోటల్‌లో గడచిన నెల రోజుల వ్యవధిలో పదిసార్లు డ్రగ్ పార్టీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో మొత్తం 14 మంది ప్రమేయం వున్నట్లు తేలింది. వీరిలో హీరో యిన్లు లిషి, శ్వేతతో పాటు వివేకానంద్ అనుచరులు సందీప్, నీల్ ఇప్పటి వరకు పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. వీరిలో శ్వేత గోవాలో సందీప్ కర్నాటకలో వున్నట్లు తేలింది. వీరి కోసం గాలిస్తున్నారు.



## ముంబయి జట్టు మూడో విక్టరీ

### ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబీ ఓటమి

**బెంగళూరు:** మహిళలప్రీమియర్‌లీగ్‌లో ముంబయి ఇండియన్స్ మూడో విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆతిథ్య జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును చిత్తుగా ఓడించింది. ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టిన ముంబయి ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. మంధాన సేన నిర్దేశించిన 132 పరుగుల స్వల్పఛేదనలో ఓపెనర్లు హేలీ మాథ్యూస్ 26, యస్తికాభాటియా 31 పరుగులుచేసారు. బౌండరీలతో వీరు విరుచుకుపడ్డారు. ఆర్సీబీ బౌలర్లను వణికిస్తూ తొలి వికెట్‌కే 45 పరుగులుజోడించారు. సోఫీ డెవిన్ ఓవర్‌లో రిచాఘోష్‌డైవింగ్ క్యాచ్‌తోయస్తిక పెవిలియన్‌చేరింది. ఆ తర్వాత కెప్టెన్ నాట్‌సీవర్‌బ్రంట్ 27, ఆమేలియా కేర్ 40 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. జట్టును గెలుపుదిశగా నడిపించారు. 118 పరుగులవద్ద బ్రంట్ ఔట్ అయినా కేర్, పూజావస్త్రాకర్ నాటౌట్‌లుగా నిలిచి లాంఛనంపూర్తి చేసారు. దాంతో ముంబయి జట్టు ఇపుడు పాయింట్లపట్టికలో అగ్రస్థానానికి చేరగా వరుసగా రెండో ఓటమితో ఆర్సీబీమూడోస్థానంలో నిలిచింది. చిన్నస్వామి స్టేడియంలో టాస్‌ఓడి బ్యాటింగ్‌కుదిగిన ఆర్సీబీ జట్టు ఆదినుంచి తడబ డింది. మూడో ఓవర్‌లోనే డేంజరస్ స్మృతి మంధానను ఈసీ వాంగ్ వెనక్కి పంపింది. ఆ తర్వాత వచ్చిన సబ్బినేని మేఘన 11, సోఫీ డెవిన్ తొమ్మిది పరుగులుచేసి ఇన్నింగ్స్ నిర్మించే యత్నంచేసారు. కానీ సీవర్‌బ్రంట్, ఇషాక్ ఓవర్లలో ఈ ఇదనదరూ ఔ ట్ కావడంతో ఆర్సీబీ 33 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఆదశలో అలీసా పెర్రీ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. జార్జియా వరేహమ్ 27పరుగులతో ఒత్తిడిలోనూ కీలకిన్నింగ్స్ ఆడి స్కోరు 100 దాటించారు. పట్టుదలగా ఆడి ఆరోవికెట్‌కు 52పరుగులు జోడించారు. దాంతో ముంబయి ఇండియన్స్ బౌలర్లు విజృంభించడంతో నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 131 పరుగులుచేసింది. ముంబయి బౌలర్లలో పూజావస్త్రాకర్, నాట్‌సీవర్‌బ్రంట్‌లు తలా రెండు వికెట్లు తీసారు. సైకా ఇషాక్ అమేలియా చెరొక వికెట్‌తీసారు.

## ఏప్రిల్ మొదటివారంలో దేశవ్యాప్తంగా ఎన్నికలు

**రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 'ఖేల్' ఖతం**

**బిఆర్ఎస్‌కు ఓటువేస్తే మూసీలో వేసినట్టే**

**విజయ్‌సంకల్పయాత్ర ముగింపు సభలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పనైపోయిందని, కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయిపోయారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి అంబర్‌పేటలో జరిగిన విజయసంకల్పయాత్ర ముగింపు సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని, తెలంగాణకు కెసిఆర్ అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక తరహాలో ప్రజలను మోసం చేస్తోందని, రాష్ట్రంలో ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చారని, బిఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు పెద్ద తేడా ఏమిలేదని అన్నారు. నాడు కెసిఆర్ కుటుంబం పరిపాలిస్తే నేడు రాహుల్‌గాంధీ కుటుంబం తెలంగాణను పరిపాలిస్తుందని ఎద్దేవా చేశారు. నాడు కెసిఆర్ నేడు కాంగ్రెస్ దోచుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మోదీ హయాంలో రూ.9లక్షల కోట్ల నిధులను వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వెచ్చించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ మొదటివారంలో పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగబోతున్నాయని, మోదీ రాకముందు పదేళ్ళ క్రితం దేశం ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో చూస్తున్నామని, ప్రతి ఒక్కరు కుటుంబ భవిష్యత్తు, దేశభవితను దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత గొప్ప వ్యక్తుల్లో ప్రధానమంత్రి మోదీ పేరు నిలిచిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో బొగ్గు, 2జీతోపాటు రూ.12లక్షలకోట్ల కాంగ్రెస్ పార్టీ దోచుకుందని ఆరోపించారు. మోదీ తన పదేళ్ళ కాలంలో అవినీతి ప్రభుత్వం అని ఎవరూ కూడా నిందించలేదని, కాంగ్రెస్‌పార్టీ తరిమికొట్టి మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధమై 10సంవత్సరాల పాటు అధికారాన్ని కట్టబెట్టారన్నారు. ఎందుకంటే అంత గొప్పగా 10 సంవత్సరాల పాటు పాలన అందించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ప్రజల డబ్బుకు ధర్మకర్తగా వ్యవహరించిన ఘనత మోదీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ఉగ్రవాదుల కార్యకలాపాలు విచ్చలవిడిగా ఉండేవని, ఉగ్రవాదులు ఎలా రెచ్చిపోయారో అందరికి తెలుసునని, ఎప్పుడైతేమోదీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదుల దాడులు ఆగిపోయాయని, పాకిస్తాన్ ఉగ్రవాదులు తోకముడిచారన్నారు. దేశంలో జాతీయ రహదారుల విస్తరణ వేగంగా జరిగిందని, 66ఏళ్ళుగా వేసిన రోడన్లకు డబుల్‌గా తొమ్మిదిన్నర సంవత్సరాలలో రహదారులను విస్తరించడం జరిగిందన్నారు. కట్టెలపోయితో ఇబ్బందులు పడుతున్న మహిళలు తన కన్నతల్లిగా భావించి కష్టాన్ని గ్రహించి మహిళలకు గ్యాస్‌కనెక్షన్‌లు ఇచ్చారని, కరోనా వ్యాక్సిన్‌ను ప్రోత్సహించి అందరికి ఉచితంగా అందించారన్నారు. ఆర్టికల్ 370రద్దుతో జమ్ముకశ్మీర్‌లో హింస తగ్గిందని, ముస్లీం మహిళలకు సమస్యగా ఉన్నతలాక్‌ను రద్దు చేశారని, 500 ఏళ్ళ కల అయిన ఆయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని మోదీ ఇచ్చిన మాట ప్రకారం సాకారం చేశారన్నారు. ఏప్రిల్‌లో జరిగే మన పిల్లల భవిష్యత్ కోసం జరిగే ఎన్నికలు, ఆలోచించి ఓటు వేసి నరేంద్రమోదీ నాయకత్వంలో తిరిగి కేంద్రంలో బిజెపికి అధికారంలోకి తీసుకురావడానికి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీమంత్రి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శనివారం రాత్రి అంబర్‌పేటలో జరిగిన విజయసంకల్ప యాత్రముగింపు సభలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

## టీఎస్ఆర్‌టీసీకి 5 జాతీయ స్థాయి అవార్డులు

### ఈ నెల 15న ఢిల్లీలో ప్రదానం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ ఆర్‌టీసీ) జాతీయ స్థాయిలో అవార్డులను సొంతం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ టాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్(ఏఎస్ఆర్‌టీయూ) ప్రతి ఏడాది అందించే ప్రతిష్టాత్మకమైన 5 నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్టు ఎక్స్‌లెన్స్ అవార్డులు టీఎస్ఆర్‌టీసీని వరించాయి. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు వచ్చాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. 5 అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ ఆర్‌టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి పొన్నం అభినందించారు. టీఎస్ ఆర్‌టీసీ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి ప్రయాణీకులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని తెలిపారు.

## త్వరలో ట్యాంక్‌బండ్‌పై శ్రీపాదరావు విగ్రహం: సిఎం రేవంత్

**అంగరంగ వైభవోపేతంగా దుద్దిళ్ళ 87వ జయంతి**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 2 ప్రభాతవార్త :** తన యావత్ జీవితాన్ని తెలుగుజాతి అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన అమరుడైన సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై త్వరలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసిన త్యాగమూర్తులను, మహోన్నత నాయకులను స్మరించుకొంటూ, భవిష్యత్తు తరాలకు గుర్తుచేయడానికి వారి విగ్రహాలను కూడా ట్యాంక్‌బండ్ ఏర్పాటు చేయడానికి ఉపసంఘం వేసి కృషిచేస్తానన్నారు. శ్రీపాదరావు భారత మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు ఆశయాలను, ఆదర్శాలను కొనసాగించే అనుచరుడుగా మంథని నియోజకవర్గం నుండి 3సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర శాసనసభ సభాపతి అత్యంత కీలకమైన బాధ్యతలు పోషించారన్నారు. ఆయన వారసత్వం పుణికిపుచ్చుకొని అదేరీతిలో పనిచేస్తున్న కుమారుడు శ్రీధర్‌బాబు సలహాలు, సూచనలను తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత మొదటిసారి ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో తానూ తీసుకుంటూ ముందుకెళుతున్నట్లు స్పష్టం చేశారు. తొలిసారిగా మేడిగడ్డ సమస్యను వెలుగులోకి తెచ్చి రాహుల్‌గాంధీ, తననూ అక్కడికి తీసుకువెళ్లారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా శ్రీపాదరావుపై రూపొందిన పాటను ఆవిష్కరించి శ్రీపాదరావు పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాలను విద్యావేత్త బాలలత, డా. నరేంద్రకుమార్‌కు, కూచిపూడి నర్తకి హిమాన్షి, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణలను ఘనంగా సత్కరించి ప్రదా నంచేసి అభినందించారు. సభకుముందు రవీంద్రభారతి ఫోయర్‌లో ఏర్పాటుచేసిన శ్రీపాదరావు ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, ఎంతో ఆసక్తితో తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విశిష్ట అతిథులు రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, సభా ప్రారంభకులు రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఐటి, పరిశ్రమశాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి సీతక్క, ఏఐసిసి ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, గౌరవ అతిథులు డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సిపిఐ చాడ వెంకట్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రాయమ్యర్, డా. మామిడి హరికృష్ణ తదితరుల నాయకులతో కలిసి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతిప్రకాసనంతో ఘన నివాళులర్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభోపన్యాసంలో తన తండ్రి జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో పాటు చాడ వెంకటరెడ్డి తదితర ప్రముఖులు ప్రసంగించారు. ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ వందన సమర్పణతో శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు విజయవంతంగా ముగిసాయి.



శ్రీపాదరావు విగ్రహానికి పుష్పాంజలితో నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, శ్రీధర్‌బాబు, పొన్నం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## అంగన్వాడీలకు ఇంటర్ అర్హత

### రాష్ట్రంలో 9 వేల ఉద్యోగాల భర్తీ

**త్వరలో నోటిఫికేషన్‌కు మహిళా, శిశు సంక్షేమ శాఖ కసరత్తు**

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల నియామకానికి సంబంధించి ఇక నుండి ఇంటర్మీడియట్ అర్హత ఉండాలని రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగం దీనికి సంబంధించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో సూపర్ వైజర్లుగా ప్రమోషన్లు, ఉద్యోగాలను వదలి వెళ్లిపోవడంతో వాటిలో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటినీ క్రోడీకరించిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు 9 వేల పోస్టులు టీచర్లు, హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించింది. వీటి నియామకాల ప్రక్రియ కోసం కార్యచరణను సిద్ధం చేస్తోంది. ఈ పోస్టుల్లో హెల్పర్ల నుండి 50 శాతం పోస్టులను టీచర్లుగా పదోన్నతి కల్పించనున్నారు. మిగిలిన పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన వెంటనే జిల్లాల వారీగా కలెక్టర్ల నేతృత్వంలో ఖాళీల భర్తికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి

**పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** మాజీ స్పీకర్ శ్రీపాదరావు 87వ జయంతిని శనివారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించటంతో ఈ వేడుకల్లో ప్రభుత్వ అధికారులు కూడా పాల్గొన్నారు. మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని శ్రీపాదచౌక్, రావుల చెరువుకట్ట వీధిలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దివంగత స్పీకర్ శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం అదికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరిన వెంటనే అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. తన తండ్రి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటానికి సహకరించిన ఎమ్మెల్యేలకు విప్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు మంత్రి శ్రీధర్‌బాబు కృజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీ ్పకర్‌గా ఉన్న శ్రీపాదరావు ఆపదవికే వనె ్న తెచ్చే విధంగా నిర్వహించాడని ఆయన అన్నారు. ఆయన చూపిన మార్గంలోనే తమ కుటుంబం ముందుకు సాగుతుందన్నారు. స్పీకర్‌ఉన్న ఉన్న సమయంలోనే మంథని నియోజకవర్గమునకు అనేక రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస ్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల ప్రచార కనీ ్వనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ ఛైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, టిపిసిసి ఎన్నికల కమీషన్ సభ్యుడు శశిభూషణ్‌కాచే, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, నక్క నాగేంద్ర శంకర్, కుర్ర లింగయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఆజీంఖాన్, శ్రీరంభట్ల సంతోషిణి, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, మాజీ ఎంపిటిసిలు ఒడ్నాల ప్రవల్లిక, పోలు రజిత, నామని సుగుణ, జనగామ రత్నదీప, మూల సరోజన, జిల్లా యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మహిళా నాయకురాళ్లు లైశెట్టి రజిత, యెల్లంకి రాధిక, మార్వాక నిహారిక, మాదాసి పద్మ, నాయకులు రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, పెండ్రు సురేష్‌రెడ్డి, యెల్లంకి వంశీ, మంథని సత్యం, భండారి ప్రసాద్, పర్శవేన మోహన్ యాదవ్, శ్రీనివాస్, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, దుద్దిళ్ల మారుతి, దుద్దిళ్ల గణపతి, జాగరి సదానందం, దొరగొర్ల శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్**

మాజీస్పీకర్ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకల్లో పెద్దపల్లి జిల్లా అదనపు కల్టెర్ శ్యాంలాల్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మంథని పట్టణంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



శనివారం ఆనాదలకు బట్టలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రాయితీలు

### సిఐఐ తెలంగాణ సదస్సులో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి2:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీలు ఇవ్వడంతో పాటు పూర్తి సహకారం అందించడానికి సంసిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం బట్లి విక్రమార్క పేర్కొన్నారు. హైటెక్ సిటీలో ప్రైవేట్ హోటల్‌లో జరిగిన సిఐఐ తెలంగాణ స్టేట్ అన్యువల్ 2023-24 సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కొత్త ఇండ్రస్టీ పార్కుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేస్తుందన్నారు.

## 45 మంది డిఎస్పీల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి2:** రాష్ట్రంలో పనిచేస్తున్న 45 మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి రవిగుప్త శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఒకే పార్లమెంట్ పరిధిలో గత నాలుగేళ్లలో మూడు సంవత్సరాల పాటు పనిచేసిన వారిని బదిలీ చేయాలని ఎన్నికల సంఘంఉత్తర్వుల మేరకు పెద్ద ఎత్తున బదలీలను చేపట్టారు.

## టిడిపిలోకి 'వసంత'

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీ ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్(కెపి) టిడిపిలో చేరారు. శనివారం ఉదయం ఆయన హైదారాబాద్‌లోని టిడిపి అధినేత చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. చంద్రబాబు ఆయనకు పసుపు పచ్చ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన ఒక ఎంపిపి, ఇద్దరు వైస్ ఎంపీపీలు, 12మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఎంపి టిసి సభ్యులు, ఏడుగురు సహకార సంఘాల అధ్యక్షులు, ఇద్దరు వైకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు టిడిపిలో చేరారు.

# 'సరిపోదా శనివారం' రిలీజ్ డేట్

నాచురల్ స్టార్ నాని , టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ సరిపోదా శనివారం.. చిత్రంలో నాని మునుపెన్నడూ కన్పించని యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో అలరించనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాయ్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. ఇటీవల విడుదలైన



టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ ఈచిత్రాన్ని ఆగస్టు 29న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్‌చేశారు.. హీరో నాని పిడికిలి బిగించి మరో చేత్తో రౌడీని పట్టుకున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది.. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్..ఎస్‌జె సూర్య కీలకపాత్రలో నటిస్తునానరు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ పాన్‌ఇండియా మూవీ తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నితిన్ 'రాబిన్‌హుడ్'.. సంగతులు

హీరో నితిన్ తనకు బ్లాక్‌బస్టర్ 'భీష్మ'ను అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం 'రాబిన్‌హుడ్'.. ఈచిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్‌లో అలరించనున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న హ్యూమర్స్ యాక్షన్ అడ్వెంచర్‌లో నితిన్ దొంగగా నటిస్తున్నారు..



కొద్ది రోజు క్రితం విడుదల చేసిన క్యారెక్టర్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. వెంకీ కుడు ముల , నితిన్ పాత్రను చాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తున్నారు. పాత్ర సీరియస్‌గా కన్పించినా, అతని యాక్షన్స్ ఫన్ క్రియేట్ అవుతుంది. తాజాగా ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్‌ను ప్రారంభించారు. ఎపుడూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చే రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రెస్టింగ్‌గా డిజైన్ చేశారు. ఇంటర్వెల్‌లో రానున్న ఈ యాక్షన్ సక్వెన్స్ కోసం వారు స్పె షల్ కేర్ తీసుకుం టున్నారు.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రా నికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లో నటి స్తున్నారు.

# కావాలని ఇలాంటి పాత్రలను ఎంచుకోలేదు: ఇమ్రాన్ హష్మీ...



షోటైమ్‌లో ఇమ్రాన్ హష్మీ తన యాంటీ హీరో పాత్రలను పోషించటంలో నిల కడగా రాణించారు. ఆయన రఘు ఖన్నా పాత్రలో పూర్తిగా లీనమయ్యారు.. హాట్‌స్టార్ స్పెషల్స్ షోటైమ్ మార్చి8 నుంచి ప్రత్యేకగా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారంకానుందని తెలిపారు. దీనిపై ఇమ్రాన్ హష్మీమాట్లాడారు.. నేను పూర్తిగా క్లీన్ అని, నీతివంతమైన పాత్రను పోషించగలనని నేను నమ్మను అని అన్నారు. కనీసం నా స్క్రీన్ ఇమేజ్‌ను బట్టికాదు.. అందులో కొంత భాగం నేను కన్పించే తీరు వల్ల కావచ్చు అని అన్నారు. ప్రజలు నా గురించి కుట్ర లేదా, మోసపూరిత భావాన్ని ఫీల్ అవుతారని, నా మొదటి చిత్రం నుంచి నేను కావాలని ఈ పాత్రను ఎంచుకోలేదని అన్నారు. నా కెరీర్ ప్రారంభంలో అలాంటి పాత్రలకు అవకాశాలు వచ్చా యని, ఆదశలో ఎవ్వరూ కూడ సెలెక్టివ్‌గా ఉండలేదన్నారు. నాకు అందిన అవకాశాలను నేను ఉత్త మంగా ఉపయోగించు కుంటు న్నానని, కాలక్రమేణా ప్రేక్షకులు నన్ను గ్రేషేడ్స్ ఉన్న పాత్రల్లో ఆదరించారని అన్నారు. ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా దర్శకత్వం వహించిన ఈ ధారా వాహికలో మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు.

## శ్రీవిష్ణుచే ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'

# ఫస్ట్ లిరికల్ సాంగ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం' ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్‌వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభంసినిమా నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్ అనగా అనగా... యంగ్ హీరో శ్రీవిష్ణు రిలీజ్ చేశారు. అనంతరం మాట్లాడారు.. టీజర్, ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను చూశానని, చాలా బాగుందన్నారు. ఫ్రెష్‌గా అన్పించిందన్నారు. ఈ మూవీ నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేయటం చాలా హ్యాపీగా ఉందని, ప్రేక్షకులకు ఈచిత్రం నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. అనగా అనగా.. పాటకు స్వరూప్ గోలి లిరిక్స్ అందించారు.. ఎస్‌పి చరణ్ ఆలపించారు.. సింజిత్ ఎర్రమిల్లి క్యాచీ ట్యూన్‌తో పాటను కంపోజ్ చేశారు. ఒక ఊరి నేపథ్యంగా ఆహ్లాదకరంగా ఈ పాటసాగింది.. త్వరలో ఈసినిమాను రిలీజ్ చేయనున్నారు.




# బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివ కందుకూరి హీరోగా నటించిన యూనిక్ క్రైమ్‌థ్రిల్లర్ 'భూతద్దం భాస్కర నారాయణ'. స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్‌తోరూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మార్చి 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అన్ని వర్గాల ప్రేక్షకులను అందించి థ్రిల్లింగ్ ప్యాక్డ్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈనేపథ్యంలోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహిం చింది.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, సినిమా స్టార్ట్‌చేసినపుడు సినిమా భాగా వస్తే చాలు అని అనుకున్నామని, తర్వాత ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులకు రీచ్ అయితే చాలనుకున్నామని తెలిపారు. అన్నిటికి మంచి ఒక మంచి హిట్ కొడితే బాగుండు అని కోరిక లోపల ఉండేదని, మా టీం అందరి కోరిక బలంగా ఉందన్నారు. మేం అనుకున్న హిట్ ఈసినిమాతో అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. మాకు ఇంత బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. అద్భుతమైన రివ్యూలు వచ్చాయన్నారు. ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని, వారికి ఇవ్వాల్సిన విజువల్స్ ఎక్స్‌పీరియన్స్ ఈసినిమాతో



ఇవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారని, మంచి కంటెంట్‌ఉన్న చిత్రాలనుప్రేక్షకులు ఎక్కడ ఉన్నా అయినా ప్రోత్సహిస్తారు అనే విషయాన్ని ఈచిత్రం రుజువు చేసిందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రాశీసింగ్, దర్శకుడు పురుషోత్తం రాజ్, రాజ్ కందుకూరి, నిర్మాతలు స్నేహాల్, శశిధర్ తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటో లుక్: సమంత రూత్ ప్రభు

# 'ప్రేక్షకుల వల్లే ఈ విజయం సాధ్యమైంది

## 'హనుమాన్' 50రోజుల వేడుకలో హీరో తేజ సజ్జా

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరించారు. రికార్డుబ్రేక్ కలెక్షన్లు రాబట్టుకుంది.. ఈసందర్భంగా 50 రోజుల వేడుకను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, 50 రోజుల పండగ చూసి చాలా కాలమైందన్నారు. అది హనుమాన్‌కు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు పనిచేసిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. సక్సెస్‌ఫుల్ సినిమా ఇండ్రస్టీలోని చాలా మంది జీవితాలను మారుస్తుందని అన్నారు. అందుకే



సినిమా వేడుక చాలా ముఖ్యమని తెలిపారు.. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోయే చిత్రాలకు హనుమాన్ విజయం గట్టిపునాది వేసిందని తెలిపారు. హీరో తేజ సజ్జా మాట్లాడుతూ, ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. వారి వల్లే ఈ అద్భుత విజయం సాధ్యపడిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాతనిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ,చాలా రోజుల తర్వాత 50 రోజుల వేడుక హనుమాన్‌తో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఇంకా అద్భుతమైన చిత్రాలు రాబోతున్నాయని తెలిపారు. తేజ చాలా నమ్మ కంతో అంకితభావంతో సినిమా చేశారని అన్నారు. అనంతరం జ్ఞాపికలను ప్రదానం చేశారు.

**మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'గామి' విద్యాధర్ కాగిత దర్శకుడు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీస్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్.. ఈసినిమాకు క్లైజ్‌ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విశ్వక్‌సేన్ మీడియాతో మాట్లాడారు..**

**గామి జర్నీ ఎపుడు స్టార్ట్ అయ్యింది?**

దర్శకుడు విద్యాధర్... నేను చేసిన 'వెళ్లిపోదామా' చూసి సంప్రదించారు. అప్పటికే ఈ నగరానికి ఏమైంది. రిలీజ్ కాలేదు.. తను కథ చాలా పెద్ద కాన్వాయ్‌లో కథ రాసుకున్నారు.. తను ఆ కథను తీయగలడనే నమ్మకంతో ప్రాజెక్టులోకి వెళ్లాను. ఈ సినిమాకు ఐదేళ్లు పడుతుందని నాకు ముందే తెలుసు.. ఒకవేళ ఏడాదిలో తియాలనుకుంటే వందకోట్ల పైగా బడ్జెట్ అవుతుంది.. వారణాసి, కుంభమేళలోగొరిల్లా షూట్ చేయగలిగాం... అలా బడ్జెట్ కలిసివచ్చింది.. సమమయే దీనికి పెద్దపెట్టుబడి.. ఇది ఎపుడొచ్చినా కొత్తగా

## నిజంగా అఘోరా అనుకుని దానాలు చేశారు..



ఉండే సినిమా. ఈ తరహాలో ఇప్పటి వరక ఎవరూ తీయలేదు..

**అప్పటికీ ఇప్పటికీ మీ ఇమేజ్‌లోమార్పు వచ్చింది.. ఏమైనా మార్పులు చేశారా?**

అలాచేస్తే సినిమా చెడిపోతుంది.. మా టీంలో ఆ సందేహాలు లేవు. ఆ మీటర్‌లో లెక్కలు వేసుకుని చేసిన సినిమా కాదు.

**దర్శకుడు విద్యాధర్ గురించి చెప్పండి?**

విద్యాధర్ షూటింగ్ ముందుస్రినకప్ట అంతా చదవాలని చెప్పాడు.. చదివాను..చాలా పెద్ద స్క్రిప్ట్.. చదువుతున్నపుడే అసలు దీన్ని ఎలా తీయగలమనే భయం వేసింది.. ఈసినిమాకోసం దర్శకుడు ఓ మూడేళ్లు ముందుగానే ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసుకున్నాడు.. తన ఆఫీసు అంతా ప్రిపరేషన్ ఉంటుంది... దాదాపు తొమ్మిదేళ్లు ఈ సినిమాతోనే వున్నాడు.. తను అనుకున్న సినిమాను అనుకున్నట్టు తీయా లంటే ఎలాంటి రిసెర్చ్ చేయాలో ముందుగానే చేసుకున్నాడు. ఈసినిమా టీం మొత్తం పదిశాతం అయితే 90 శాతం కష్టం దర్శకుడితే..

**'గామి' విశ్వక్‌సేన్ గేమ్‌ఛేంజర్ అంటున్నారు... కథ,మేకింగ్ పరంగా అనుకోవచ్చా?**

ప్రతిసినిమాకు ఒకలానే కష్టపడతా. ప్రాణం పెట్టి పనిచేస్తాను. గామికి ఎంత కష్టపడ్డానో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీకి కూడ అంతే కష్టపడ్డాను.ఈమూడూ గేమ్‌ఛేంజర్స్ గానే భావిస్తాను.

**అఘోరాగా కన్పించటానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?**

లుక్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.. 15 రోజులకు ముందే షూటింగ్ గురించి తెలిపాక మెల్లగా ఆ లుక్‌లోకి రావటానికి ప్రిపేర్ అయ్యేవాడిని . అఘోర పాత్ర కోసం దర్శకుడు కావాల్సిన రీసెర్చ్‌చేశాడు. కుంభమేళాలో అయితే కొన్ని లక్షల మంది అఘోరాలు ఉంటారు.. వారిలో కలిసిపోయి ఉండేవాడిని నా స్లయిల్‌లో ఎక్స్‌ఫ్లోర్ చేసుకుంటూ వెళ్లాను.. నిజంగా నేను అఘోరా అనుకుని చాలా మంది దానాలు చేశారు. ఈసినిమా ప్రతిరోజు ఒక సవాలే.. మైనస్ 30 డిగ్రీల్లో షూట్ చేశాం. కాళ్లు చేతులూ గడ్డలు కట్టేసేవి... నిజంగా అవి తలుచుకుంటే ఇంత రిస్క్‌చేశామా ?, అన్పిస్తుంది.. ఇపుడు చేయమంటే మాత్రం చేయను (నవ్వుతూ).


**మిగతా భాషల్లో సినిమాను విడుదల చేస్తున్నారా?**

ప్రస్తుతం తెలుగు రిలీజ్‌పై దృష్టిపెడుతున్నాం. సినిమాను పిసిఎక్స్ ఫార్మెట్‌లో రిలీజ్ చేస్తున్నాం.. మన దగ్గర నాలుగు స్క్రీన్స్ ఉన్నాయి. ఒక తెలుగుసినిమా ఈ ఫార్మాట్‌లో రావటం తొలిసారి.

# 'సేవ్ ది టైగర్స్ 2' ట్రైలర్

సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ సేవ్ ది టైగర్స్ సీజన్2 వచ్చేస్తోంది.. ఫస్ట్‌సీజన్ సేవ్ ది టైగర్స్ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకోవటంతోఈ సెకండ్‌సీజన్‌పై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.. ఈనెల 15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ 2 స్ట్రీమింగ్ కాబోతోంది. మహి.వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్‌సిరీస్‌ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు.. ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ తదితరులు నటించారు. ఈసిరీస్ ట్రైలర్‌ను శనివారం విడుదల చేశ్వారు. మహి.వి.రాఘవ్ మాట్లాడుతూ, సెకండ్ సీజన్‌ను అనౌన్స్‌చేయటం ఆనందంగా ఉందన్నారు. ఫస్ట్ సీజన్‌కు మించిన హ్యూమర్, సస్పెన్స్, ఫన్‌ను ఈ సీజన్2లో మీకు అందించబోతున్నామని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తే ఈ మూవీ మంచి ఫన్ రైడింగ్‌గా ఉంటూ హిలేరియస్‌గా సాగింద న్నారు. వైవాహిక జీవితంలో విసిగిపోయిన భర్తలుగా ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్య కృష్ణ మరోసారి తమ ఫ్రస్టేషన్‌తో నవ్వించారని అన్నారు. సంసారంలో ఒత్తిడి నుంచి రిలాక్స్ కావటం కోసం ఈ ముగ్గురు చేసే ప్రయత్నాలు







హ్యూమరస్‌గా ఉన్నాయని తెలిపారు. భార్యలు కూడ తమ భర్తలకు బుద్ధి చెప్పే పనులు చేస్తుంటారని, ఈ క్రమంలోప్రియదర్శి అభినవ్, చైతన్య కృష్ణ.. ఈ ముగ్గురు హంసలేఖ మిస్సింగ్ కేసులో ఇరుకోనకవటంతో కథలో సస్పెన్స్ క్రియేట్ అవుతుందన్నారు. హంసలేఖ ఎవరు, ఆమెతో వీళ్లు చేసిన ఫ్రెండ్‌షిప్ ఎక్కడికి దారితీసింది.. ఆ కేసు నుంచి వీల్లు ఎలా బయటపడ్డారు అనే సీన్స్‌తో సేవ్ ది టైగర్స్ 2 ట్రైలర్ ఇంట్రెస్టింగా సాగింది.

# గురి తప్పని షూటర్ !




ఆటలోనైనా, జీవితంలోనైనా అదృష్టం కోసం ఎదురుచూడకూడదు. పట్టుదలతో ప్రయత్నించాలి.. అవకాశాల్ని సృష్టించుకోవాలి. అవే మనల్ని అందలానికి చేరుస్తాయి అంటారు షూటర్ ప్రీతి రజాక్. భారత సైన్యంలో చేరి తన అసామాన్య ప్రతిభతో సుబేదార్ పదవిని అందుకోవడమే కాదు.. ఆ స్థాయికి చేరుకున్న మొదటి మహిళగానూ గుర్తింపు పొందారు.

**క్రీడల్లో రాణించాలంటే..** శారీరక దృఢత్వం సాధించాలి. కుటుంబ, ఆర్థిక కష్టాలను దాటగలగాలి. సామాజిక సవాళ్లకు ఎదురీదాలి. ఆ తర్వాతే మైదానంలో పోటీని తట్టుకుని నిలబడగలిగేది. ప్రత్యర్థితో తలపడి గెలిచేది. ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం కావాలంటారు ప్రీతి రజాక్. ట్రాప్ షూటర్‌గా జాతీయ, అంతర్జాతీయ పతకాలెన్నో అందుకున్నారామె. 2022లో చైనాలో జరిగిన 19వ ఆసియన్ గేమ్స్ టీమ్ ఈవెంట్‌లో వెండి పతకం సాధించడంతోపాటు.. తన ప్రతిభకు గుర్తింపుగా ఆర్మీలో పనిచేసే అవకాశం అందుకున్నారు. అలా భారతసైన్యంలోని కార్ప్స్ ఆఫ్ మిలటరీ పోలీస్‌లో హవల్దార్‌గా చేరారామె. తాజాగా పదోన్నతి సాధించి సుబేదార్ స్థాయికి చేరుకున్నారు. ఈ అరుదైన ఘనత దక్కించుకున్న మొదటి మహిళా క్రీడాకారిణి ప్రతీతీ. ఇది నారీ శక్తికి దక్కిన విజయంగా ఆర్మీ అభివర్ణించింది. ప్రస్తుతం ప్రీతి ఆర్మీ మార్క్స్ మాన్‌షిప్ యూనిట్ (ఏఎమ్‌యూ)లో ఉంటూ 2024 పారిస్ ఒలింపిక్ క్రీడలకి సన్నద్ధమవుతున్నారు. ఇండియాలోని ట్రాప్ విమెన్ ఈవెంట్‌లో ఆరో ర్యాంక్ ఆమెది.

**డేర్ డెవిల్‌గా...**

ప్రీతిది మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం దగ్గర్లోని ఇటార్సీ పట్టణం. అక్కడే ఆమె తండ్రి డ్రైక్లీనింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈయనకి క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో కూతుర్ని ప్రోత్సహించారు. తల్లి జ్యోత్స్న సామాజిక కార్యకర్త. 2015లో మధ్యప్రదేశ్‌లోని షూటింగ్ అకాడమీలో చేరారు. కోచ్ ఇంద్రజిత్ దగ్గర మెలకువలు నేర్చుకున్నారు. అంతా అనుకున్నట్టుగానే ఆటలోనిన్నా, ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్నా లక్ష్యంపై ఆమె గురి తప్పలేదు. ఆనియా క్రీడలకంటే ముందు.. జర్మనీలో జరిగిన ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్‌లో పాల్గొని తన బృందంతో పాటు రజతాన్ని అందుకున్నారు. 2019లో కే సీజన్‌లో మూడు రజతాలు సాధించింది. తాజాగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మోటారు సైకిల్ మూడు రజతాలు సాధించింది. తాజాగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మోటారు సైకిల్ విన్యాసాలు చేసిన డేర్ డెవిల్స్ బృందంలో ప్రీతీ ఒకరు. ఇంతటి ప్రత్యేకత సాధించిన ఆమె. మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుతూ మనమూ శుభాకాంక్షలు చెబుదామా! □

# సాంకేతి'కథా' నాయికలు

ఆవిష్కరణలు, పరిశోధనలు, సైన్స్.. లాంటి విషయాలు అమ్మాయిలకు ఒంటపట్టవనేది పాతమాట. మరిప్పుడు? సైన్స్ అంటే సై అంటున్నారు. పరిశోధనల్లోనూ ముందుంటున్నారు. అందుకు ఉదాహరణే వీళ్లు. వయసుకు కష్టం. వేయడం ఎలానో చెప్పి ఒకమ్మాయి ప్రపంచ విజేతగా నిలిస్తే.. మరొకరు అంతరిక్ష పరిశోధనలకు ఎఐ జోడించి ఉమన్ అచీవర్ అవార్డుని గెలుచుకున్నారు. ఇంకొకమ్మాయి పేద రైతుల కోసం ఇంధన అవసరంలేని వాహనాన్ని తయారుచేసి శభాష్ అనిపించుకుంది.

**ఎఐ పరిజ్ఞానాన్ని జోడించి...**

అంతరిక్ష పరిశోధనల్లో.. ఇస్రో దూకుడు మనకు తెలిసిందే! ఈ పరిశోధనలకు ఎఐ పరిజ్ఞానం కూడా తోడైతే? హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన



'అడ్వాన్స్‌డ్ డేటా ప్రాసెసింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (అడ్రిన్)'లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సాయి వెంకటలక్ష్మి అంతరిక్ష పరిశోధనల్లో తనదైన ముద్రవేస్తున్నారు. వాళ్ళ గూర్చి తెలుసుకుందాం. నాకు చిన్న తనం నుంచీ సైన్స్ అంటే ఇష్టం. అమ్మానాన్నల ప్రోత్సాహం కూడా తోడై తెలిగ్గానే.. ఇస్రోలో అడుగుపెట్టగలిగా. మా సొంతూరు విశాఖపట్నం. నాన్న రైల్వేలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. పుట్టపర్తిలో బీఎస్సీ చేశాక, హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్ అండ్ ఆపరేషన్స్ రిసెర్చ్‌లో ఎంఫిల్ చేశా. పార్ట్‌టైమ్‌లో ఎంటెక్ చేశా. ఓ రోజు అనుకోకుండా మా ఫ్రెండ్ చేతిలో ఉన్న జిరాక్స్ కాపీని చూసి ఏంటని అడిగాను. ఇస్రోలో ఇంజినీర్ పోస్టులు పడ్డాయి. నువ్వూ దరఖాస్తు చేయమని సలహా ఇచ్చింది. ఇలా పరీక్షలు రాసి 1997లో హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన అడ్రిన్‌లో చేరాను. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ గ్రూప్‌కి సారథిగా పనిచేస్తున్నా. అంతరిక్ష పరిశోధనలను సులభతరం చేసేందుకు.. ఏఐ పరిజ్ఞానాన్ని జోడించి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ తయారుచేయడం మా పని. అలాగే స్పేస్ అండ్ రిమోట్ సెన్సింగ్ విభాగాలకు అవసరమైన సాంకేతికతనూ అందిస్తాం. భూఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు, మొదలుపెట్టి ఎన్ఆర్ సెన్సస్ వంటి ప్రాజెక్టుల్లో మా పరిశోధనలు కీలకంగా పనిచేశాయి. అలాగే రిశాట్-1 కోసం.. ప్రణవ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశాం. ఏదైనా విపత్తులు సంభవించినప్పుడు శాటిలైట్ సేవలకు అంతరాయం ఏర్పడకుండా ఉండటానికి.. ఇంటర్నేషనల్ చార్టర్ ఆఫ్ స్పేస్, మేజర్ డిజాస్టర్ సంస్థతో కలిసి ఒక ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశాం. శాటిలైట్లు పంపించిన చిత్రాలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకూ ఏఐ పరిజ్ఞానాన్ని వాడుతున్నాం. కృత్రిమ మేధ, మెషిన్ లర్నింగ్ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు యంగ్ ఇంజినీర్ అవార్డునీ, ఉమన్ అచీవర్ అవార్డుని అందుకోవడం గర్వంగా ఉంది.

**పేద రైతుల కోసం...** వ్యవసాయ పనుల కోసం పెద్దరైతుల దగ్గర ట్రాక్టర్లు ఉంటాయి. మరి చిన్న రైతుల సంగతేంటి? ట్రాక్టర్లని అద్దెకు తెచ్చినా వాటికయ్యే ఇంధనం ఖర్చు భరించాలి. వీటికి పరిష్కారంగా జీరో బడ్జెట్‌తో నడిచే సౌరశక్తి వాహనాన్ని కనిపెట్టింది సుహానీ చౌహాన్.. ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల సుహానీ చౌహాన్ ఎనిమిదో తరగతిలో ఉండగా ఓసారి పల్లె ప్రాంతాలకు వెళ్లింది. అక్కడి రైతుల సాగు ఇబ్బందులు చూసి పెద్దయ్యాక వాళ్లకు ఉపయోగపడే ఆవిష్కరణ ఏదైనా చేయాలనుకుంది. ఇంటర్‌కొచ్చాక సౌరశక్తితో నడిచే 'సో ఆప్ట్' అనే వాహనాన్ని రూపొందించింది. ఈ వాహనాన్ని సౌర ఫలకాలతో రూపొందించడం వల్ల కాలుష్యాన్ని వెలువరించదు. ఏటా రూ.1,800 కోట్ల ఇంధనం ఆదా అవుతుందట. ఈ వాహనంతో పొలానికి నీరు పెట్టడం, విత్తనాలు చల్లడం, గుంతలు తవ్వడం వంటి పనులూ చేసుకోవచ్చు అంటున్న సుహానీ ఈ ఆవిష్కరణకుగాను జాతీయస్థాయిలో ఇచ్చే ప్రధానమంత్రి రాష్ట్రీయ పురస్కారాన్నీ అందుకుంది. □



# కూరగాయలు పాడవుతున్నాయా !



అప్పటికప్పుడు తాజాగా కూరగాయల్ని కోసుకొచ్చి వండే రోజులు కావివి. కనీసం మార్కెట్ నుంచి కూడా ఏ రోజుకారోజు తెచ్చుకోలేం. అందుకే, వారానికోసారి మార్కెట్ నుంచి కొనుక్కురావడం, ఒక రోజు ముందే కట్ చేసుకుని బాక్సుల్లో సర్దుకోవడం వంటి పనులు ఇప్పుడు అందరి జీవితాల్లోనూ ఓ భాగం అయిపోయాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భద్రపరచడమే ఓ పెద్ద సవాల్. వీటిని ముక్కల్లా కత్తిరించి స్టోర్ చేసినా, నేరుగా కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నా తేమ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వాటిల్లో నీరూరి పాడయిపోతుంటాయి. మీకూ ఇలాంటి అనుభవముందా అయితే ఈ సారి ఇందుకోసం డ్రెయిన్ స్టోరేజ్ బాక్సుల్ని ఎంచుకోండి. రకరకాల పరిమాణాల్లో తొరుకుతున్నాయి. ఈ బాక్సుల్లో ఉండే జాలీ నుంచి నీళ్లు అడుగుకి చేరడం వల్ల కూరగాయలూ, పండ్లూ ఏ మాత్రం పాడవ్వవు. □

# మేకప్ తొలగిద్దాం..



పెళ్లిళ్లు, పార్టీలు అంటూ మేకప్‌ను వేసుకుంటాం. మరి దాన్ని తొలగించ డానికి టిష్యూని వాడి పైపైన తొలగిస్తాం. లేదంటే అలానే నిద్రపోతుంటాం. ఇలా చేయడంవల్ల మొటిమలు చర్మానికన పాడుచేస్తాయి. వీటిని దూరం చేయాలంటే..

★ తేనె సహజమైన మేకప్ రిమూవర్‌గా పని చేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా చేస్తుంది. రెండు స్పూన్ల తేనె తీసుకుని దానిలో కాటన్ బాల్‌ను ముంచి ముఖంపై ఐదు నిమిషాలు మృదువుగా మసాజ్ చేసి ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి.

★ పచ్చిపాలల్లో విటమిన్లు, ప్రొటీన్లు చర్మాన్ని ఆరోగనయంగా ఉంచడమే కాదు, మేకప్‌నూ తొలగిస్తాయి. పాలల్లో కాటన్ బాల్ ముంచి పది నిమిషాలు పాటు మర్దన చేసి ఆపై నీటితో శుభ్రం చేయాలి. పాలు సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి మెరుపును అందిస్తాయి.


★ ముఖానికి ఆవిరి పట్టి కూడా మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. పదినిమిషాలు ఆవిరిపట్టి.. తరవాత కాటన్ క్లాత్‌తో ముఖం తుడుచుకుంటే చాలు. చెమటతో పాటు మురికి పోతుంది. మొటిమలు రాకుండా ఉంటాయి.

★. దోసకాయ రసం.. ఉబ్బిన కళ్లకు ఉపశమనానినన అందించడమే కాదు, సహజ మేకప్ రిమూవర్‌గానూ ఉపయోగ పడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమల నుంచి కాపాడటంతో పాటు సహజ క్లెన్సర్‌గా పని చేస్తాయి. దోసకాయ రసంలో కాటన్ బాల్ ముంచి చర్మంపై రాసు కోవాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి. □

# నాన్‌వెజ్ బిర్యాని రుచులు

వేడుక.. పార్టీ.. సంతోష సందర్భం ఏదైనా సందడంతా బిర్యానీదే..కొత్తిమీర, పుదీనా పరిమళాలు.. కమ్మని నెయ్యి సువాసనలు, ఘాటైన మసాలాలు.. ఘుమఘుమలాడే రుచులతో.. వావ్ అనిపించే మటన్, చికెన్, ఫిష్, ప్రాన్స్, బిర్యానీలు మీ కోసం సిద్ధంగా ఉన్నాయి. లాగించేయండి మరి.

## మటన్ బిర్యాని



**కావాల్సినవి :** మారినేషన్ కోసం: మటన్-కేజీన్నర, అల్లంవెల్లులి ముద్ద-ఒకటిన్నర చెంచా, పసుపు-అర చెంచా, నిమ్మరసం, కారం, పెరుగు-రెండు చెంచాల చొప్పున, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, తరగిన పచ్చిమిర్చి-రెండు, వేయించిన ఉల్లిపాయ ముక్కల కోసం... నూనె-నాలుగు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు-ఏడెనిమిది (సనననగా ముక్కలుగా)

**దమ్ బిర్యానీ కోసం :** బాస్మతి బియ్యం-కెజి, నూనె-చెంచా, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, మసాలాదినుసులు (దాల్చిన చెక్క, ఇలాచీ, బిర్యానీ ఆకులు), కుంకుమపువ్వు కలిపిన పాలు- కొన్ని .

**తయారీ :** వెడల్పాంటి గిన్నెలో మటన్, అల్లం వెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, పసుపు, కారం, గరం మసాలా, ఉప్పు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. దీనికి పెరుగు పచ్చిబొప్పాయి తురుము జత చేయాలి. ఇందులోనే కొత్తిమీర, పుదీనా ఆకులు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని దాదాపు ఏడెనిమిది గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి కాస్త నూనె వేసుకోవాలి. అది వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి. మరోవైపు బియ్యానినన అరగంట నానబెట్టాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి ఎక్కువ మొత్తంలో నీళ్లు పోయాలి. అవి మరిగేటప్పుడు బియ్యం వేసుకోవాలి. కొద్దిగా ఉప్పు జత చేయాలి. మరో పొయ్యి మీద మందమైన అడుగు ఉండే పెద్ద పాత్ర పెట్టి నూనె, నెయ్యి వేసికోవాలి. దీంట్లో గరంమసాలా దినుసులు, మారినేట్ చేసిన మటన్ వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. కొత్తిమీర, పుదీనా, మూడొంతులు ఉడికించిన బియ్యంతోపాటు, కుంకుమపువ్వుపాలు జత చేయాలి. దీనిపై మరోపొర బియ్యం, కుంకుమపువ్వు పాలు పోసి, కొత్తిమీర, పుదీనా, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి మూత పెట్టాలి. మూత అంచును గోదుమ పిండితో పూర్తిగా మూసేయాలి. మూతపై ఏదైనా బరువు పెట్టాలి. ఈ గిన్నెను చిన్నమంటపై 45 నిమిషాల నుంచి గంటపాటు ఉడికించాలి. ఆ తర్వాత సర్వింగ్ బౌల్‌లోకి తీసుకుని మరిన్ని వేయించిన ఉల్లిపాయ ముక్కలు ఉడికించిన గుడ్ల2తో గార్నిష్ చేసుకుంటే టేస్టీ టేస్టీ మటన్ బిర్యానీ రెడీ.


## చికెన్ బిర్యాని



**కావాల్సినవి :** చికెన్ ముక్కలు-కిలో, బాస్మతి-కిలో, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిరపకాయలు-ఏడెనిమిది, మసాలా దిను సులు-కొన్ని, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర ధనియాల పొడి, బిర్యానీ మసాలా, జీలకర్ర పొడి ధనియాల పొడి.

**తయారీ:** ఇప్పుడువేయించిన ఉల్లిపాయ ముక్కలు, కాస్తంత నూనె వేసి మరోసారి కలియబెట్టాలి. దీన్ని గిన్నెలో సమానంగా పరిచి పెరుగు పోయాలి. దీంట్లో మసాలా దినుసులు (బిర్యానీ ఆకు, మిరియాలు, దాల్చి చెక్క, ఇలాచీ, లవంగాలు, జాపత్రి) వేసి గంటపాటు నానబెట్టాలి. వేరొక గిన్నెలో బియ్యాన్ని ఇరవై నిమిషాలు నానబెట్టాలి. స్టవ్ వెలిగించి గిన్నె పెట్టి నీళ్లు పోసి (కప్పు బియ్యానికి నాలుగు కప్పుల చొప్పున) ఉప్పు వేసి మరిగించాలి. ఇందులో షాజీరా వేసి, కాస్తంత నూనె పోయాలి, నీళ్ల మరుగుతున్నప్పుడు బియ్యం వేసి ఓసారి కలపాలి. మూడొంతులు ఉడికిన తర్వాత మంటను చిన్నగా చేసి చిల్లుల గరిటెతో అన్నాన్ని తీస్తూ చికెన్ మిశ్రమంలో పొరలా వేసుకోవలి. దీనిపై వేయించిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా తరుగు, నిమ్మరసం వేసుకోవాలి. దీంట్లో గులాబీ నీళ్లు పోసుకోవాలి. వీటిపై మరోసారి అన్నాన్ని పొరలా వేసుకోవాలి. చివరగా పుదీనా, ఉల్లిపాయ తరుగు, కుంకుమపువ్వు పాలు, నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి అంచులను గోధుమపిండితో పూర్తిగా మూసి, ఏదైనా బరువును పెట్టాలి. మొదట పద్దినిమిషాలు మంట పెద్దగా, ఆ తర్వాత మరో పదినిమిషాలు మధ్యస్థంగా, చివరికి చిన్నగా పెట్టుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ దమ్ బిర్యానీ రెడీ.

## ఫిష్ బిర్యాని



**కావాల్సినవి :** చేప ముక్కలు-ఏడెనిమిది, బాస్మతి బియ్యం-అరకిలో, టొమాటో ప్యూరీ-చిన్న కప్పు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచాన్నర, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు కరివేపాకు-రెండు రెమ్మలు, పెరుగు-రెండు చెంచాలు, కారం-పెద్ద చెంచా, పసుపు-పావు చెంచా, గరంమసాలా-చెంచా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర కొద్దిగా, పచినచమర్చి అయిదారు, నూనె-నాలుగైదు చెంచాలు, మసాలా దినుసులు-కొన్ని, నిమ్మరసం-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** చేప ముక్కలను శుభ్రం చేసి నిమ్మరసం, పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి నీళ్ళు పోసి మరిగించాలి. ఈ నీళ్లలో లవంగాలు, ఇలాచీలు, షాజీరా, దాల్చిన చెక్క, ఉప్పు వేయాలి. ఇందులోనే కడిగిపెట్టుకున్న బియ్యాన్నీ వేసి ముప్పావు వంతు వరకు ఉడికించాలి. మరో పాన్ టొమాటో పేస్ట్, అల్లంవెల్లుల్లి ముద్ద, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, పెరుగు, ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, నూనె, నిమ్మరసం వేసి కలపాలి. ఈ గిన్నెను పొయ్యి మీద పెట్టి చిన్నమంటపై పది నిమిషాలు ఉడికించాలి. కూర నుంచి నూనె బయటకు వచ్చే వరకు ఉడికించాలి. ఆ తర్వాత చేప ముక్కలను వేసి కొన్ని నీళు పోసి అయిదు నిమిషాలు ఉడికించాలి. దీనిపై ముప్పావు వంతు ఉడికించిన అన్నం నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి పావుగంటపాటు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అంతే బిర్యానీ రెడీ.

## ప్రాన్స్ బిర్యాని



**కావాల్సినవి :** బాస్మతి బియ్య-కప్పున్నర, రొయ్యలు-రెండు కప్పులు, నక్షత్ర పువ్వు- ఒకటి, లవంగాలు-మూడు, మిరాయాలు- నాలుగైదు చెంచాలు, పచ్చిమిర్చి-మూడు, పుదీనా తురుము-రెండు పెద్ద చెంచాలు, అల్లంముక్కలు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగైదు చొప్పున, కొత్తిమీర-కొద్దిగా, నెయ్యి-అరకప్పు, ఉల్లిపాయలు-మూడు (సన్నగా), కుంకుమపువ్వు పాలు-రెండు చెంచాలు, అల్లం ముక్కలు-కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి, నీళ్లు పోసి అవి వేడయ్యాక అందులో బాస్మతి బియ్యం, నక్షత్రపువ్వు, లవంగాలు, మిరియాలు, బిర్యానీ ఆకులు, ఉప్పు వేసి ఉడికించాలి. మరొక గిన్నెలో రొయ్యలు, నిమ్మరసం, ఉప్పువేసి కలిపి పెట్టుకోవాలి. బ్లెండర్‌లో పచ్చి కొబ్బరి తురుము, పచ్చిమిరపకాయలు, పుదీనా, కొత్తిమీర, అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసి కాసిన్ని నీళ్లు పోసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో రొయ్యలు వేయించిన ఉల్లిపాయ ముక్కలను వేసి కలపాలి. ముప్పావవు వంతు ఉడికిన అన్యాన్ని నీళ్లు పారబోసి చిల్లుల గిన్నెలో వేసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్‌లో నెయ్యి వేసి వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించాలి. వీటిపై మళ్లీ అననం, వేయించిన ఉల్లిపాయలు, సన్నగా చీల్చిన అల్లం ముక్కలు, గరంమసాలా వేసుకోవాలి.దీనిపై రొయ్యల మిశ్రమాన్ని వేయాలి. చివరగా మిగిలిన అన్నాన్ని వేసి..దీనిపై వేయించిన ఉల్లపాయ ముక్కలు,గరంమసాలా , అల్లం ముక్కలు కాస్తంత నెయ్యి, కుంకుమపువ్వు పాలు, పుదీనా వేసి మూత పెట్టేయాలి. దీన్ని ఇరవై నిమిషాలు మగ్గించాలి. ఆ తర్వాత పొయ్యి కట్టేసి మరో ఇరవై నిమిషాలు గిన్నెను అలాగే ఉంచాలి. అందులోని ఆవిరికి రొయ్యలు పూర్తిగా ఉడికిపోతాయి. □

# దేవుడి ప్రేమ గొప్పది..



'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు..ఆయన యందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు, సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు' (కీర్తన 36: 8,9,10). సువార్త పేరుతో క్రైస్తవులు ఇతర మతస్తులను మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తుంటారు. ఆరోపణలే కాదు, దౌర్జన్యాలు, దాడులు, హింసలకు పాల్పడుతున్నారు. చర్చిలపై దాడులు చేస్తూ, వాటిని తగులబెట్టి, ధ్వంసం చేస్తున్నారు. అయినా క్రైస్తవులు దాడులకు ప్రతిదాడులు పూనుకోవడం లేదు. తమపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా ఖండిస్తూ, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సరే, దేవుడి గురించి బోధిస్తూ, ఎవరూ ఎవరినీ బలవంతంగా మతమార్పిడులకు పాల్పడలేరు. తాము నమ్మిన దేవుడిని, మతాన్ని మార్చడం ఎవరితరం కాదు. అయితే యెహోవా దేవుడు, యేసుక్రీస్తు నిజమైన దేవుడని, ఆయన సర్వమానవాళి కోసం మరణించాడని, దృఢంగా విశ్వసించేవారు తప్పనిసరిగా ప్రభువును వెంబడిస్తారు.

యేసుక్రీస్తును వెంబడించడం అంటే మతాన్ని స్వీకరించడం కాదు, ఆయనను వెంబడించడం. ఎందుకంటే యేసుప్రభువే మార్గం, సత్యం, జీవమని స్వయంగా ప్రభువే చెప్పారు. యెహోవా ఉత్తముడని రుచి చూడమని దావీదు తన అనుభవాన్ని చెబుతున్నాడు. దేవుడంటే గుడ్డిగా నమ్మడం కాదు. ఆయన ప్రేమను, రక్షణను రుచిచూడమని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. ఆయనను ఆశ్రయిస్తే ఏ కొరత ఉండదు, సమస్యలు ఏవైనా వాటన్నింటిలో నుండి దేవుడే పరిష్కారం చూపుతాడు. ఆయన పరిష్కరించలేని సమస్య అంటూ ఏవీ లేవు. అన్నింటికంటే ఆయన తన ప్రాణాల్ని మనకోసం ఇచ్చాడు. ఈ త్యాగం ఎంతో గొప్పది. మనం సదా తనతో కూడా రాజ్యం ఏలాలని, తనతో ఉండేందుకు మనల్ని తీసుకునేపోయేందుకు మళ్లీ రానై ఉన్నాడు. కాబట్టి దేవుడు ప్రేమ, త్యాగాన్ని రుచి చూడాలి. దేవుడి రాకడ చాలా సమీపంగా ఉంది. ఆయన రాకడకు అన్ని సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి వ్యర్థమైనవాటిపై మనస్సు ఉంచుకోకుండా, దేవుడిపై మనసు, దృష్టిని పెట్టి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టి నవిగా ఉండ కూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

మా చిరునామా: 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ. ఈ మెయిల్ : cheli@vaartha.com

# ప్యారిస్ ఒలింపిక్స్‌పైనే భారత బాక్సర్లు ఫోకస్



**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ టార్గెట్‌గా భారత స్టార్ బాక్సర్లు పోటీపడుతున్నారు. ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలతో కూడిన భారతబాక్సర్ల బృందం వరల్డ్ క్వాలిఫికేషన్ టోర్న మెంట్‌లో తాడోపేడో తేల్చుకోనుంది. మార్చి 3న ఇటలీలో మొదలయ్యే మొదటి క్వాలిఫికేషన్ టోర్నీలో స్టార్ బాక్సర్లు శివథాపా, దీపక్ భోర్లా, నిషాంత్‌దేవ్‌లో తమ పంచ్ పవర్ చూపేందుకు తహతహలాడుతున్నారు.

ఒలింపిక్స్ బాక్సింగ్ విభాగంలో 49 బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఈ టోర్నీలో కనీసం సెమిఫైనల్ చేరినా విశ్వక్రీడల బెర్తు దక్కడం ఖాయం. అయితే భారత బాక్సర్లకు క్వాలిఫికేషన్ రౌండ్‌లో గట్టిపోటీ ఎదురవు తుంది. ఎందుకంటే ఎబుర్జెన్ మార్టినెజ్ (కొలంబియా) జపాన్‌కు చెందిన టొమోయ త్సుబోల్, కజకిస్థాన్‌కు చెందిన సబిర్‌ఖాన్, వెనిజిలాకు చెందిన యోఎల్ ఫినోల్ వంటి హేమాహేమీలు ఈ టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. భారత స్క్వాడ్ మహిళల్లో 60 కిలోల్లో జైస్మినే లంబమోరియా, 66కిలోల బరువున్న అంకుశిత బోరోలున్నారు. 51 కిలోల పురుషుల్లో దీపక్ భోరియా, మహ్మద్ హుసాముద్దీన్ 57 కిలోలు, శివధాపా 63.5 కిలోలు, సంజీత్ 92 కిలోలు, నిశాంత్‌దేవ్ 71 కిలోలు, లక్ష్యచాహర్ 80 కిలోలు, నరేంద్ర బెర్వాల్ 91 ప్లస్ కిలోల విభాగంలో పోటీపడుతున్నారు.



# ఐపిఎల్‌ప్రాక్టీస్‌వల్లే శ్రేయస్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** తనకు తగిలిన గాయాన్ని సాకుగా చూపించి రంజీమ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండటంతో బిసిసిఐ ఆగ్రహానికి గురయ్యాడు. అయ్యర్ ఇంగ్లండ్‌తోజరిగిన రెండు టెస్టుల్లోనూ పాల్గొన్నాడు. గాయం కారణంగా జట్టుకు దూరం అయిన ఆతడికి వార్షిక కాంట్రాక్టులో చోటివ్వకుండా బిసిసిఐ పక్కనపెట్టేసింది. ఇందుకు పలు కారణాలున్నాయి. రంజీ టోర్నీ క్వార్టర్‌ఫైనల్‌లో ముంబయి తరపున ఆడాలని బిసిసిఐ కోరగా ఫిట్‌నెస్‌తోలేనని తెలిపి ఐపిఎల్‌లో తాను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కోల్‌కత్తాజట్టుతో చేరి ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించింది. బిసిసిఐ సెలక్టర్ చీఫ్ అజిత్ అగార్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టు దక్కలేదని తెలుస్తోంది. గాయాన్ని సాకుగా చూపి మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేయడంవల్లనే ఆతడిపై వేటువేసారు. ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను వార్షిక కాంట్రాక్టు ఒప్పందానికి ఈసారి పరిగణనలోకి తీసుకోవడంలేదు. ఆటగాళ్లు జాతీయ జట్టుకుప్రాతినిధ్యం వహించని సమయాల్లో దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని బిసిసిఐ వెల్లడించింది. రంజీ క్వార్టర్స్‌లో ఆడకపోవడంతో వార్షిక కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ తమిళ నాడుతో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది.

# ప్రక్షాళన దిశగా ఆరెంజ్ ఫ్రాంచైజీ

## కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్!



**హైదరాబాద్:** ఐపిఎల్ సందడి మొదలవుతోంది. ఈనెల 22నుంచి ప్రారంభం అయ్యే ఐపిఎల్ 17వ సీజన్‌కు ఫ్రాంచైజీలు కసరత్తులు ముమ్మరంచేసాయి. సిఎస్కే ప్రాక్టీస్ షురూచేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకూడా కీలకనిర్ణయాలు తీసుకుంది. ప్యాట్ కమిన్స్‌కు సారధి బాధ్యతలు అప్పగిస్తోంది. బౌలింగ్ బ్యాటింగ్‌తోపాటు కెప్టెన్సీ సమర్థంగా నిర్వర్తించే సత్తా ఉన్న కమిన్స్‌కోసం సన్‌రైజర్స్ 20.50 కోట్లు కుమ్మరించింది. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ ఈస్టరన్‌కేఫ్‌ను మార్క్‌రమ్ గట్టిగా నడిపించినా ఐపిఎల్‌లో సత్తా చాటలేక పోతున్నాడు. గతసీజన్‌లో హైదరాబాద్ పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగున నిలిచింది. మరో వైపు 17వ సీజన్‌ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్‌కు షాక్ తగిలింది. బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ ఈసీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. కొత్తకెప్టెన్‌తోపాటు కొత్త బౌలింగ్ కోచ్‌ను మరికొన్ని రోజుల్లో ఆరెంజ్ ఆర్మీ నియమించుకుంటుంది. ఇప్పటికే జట్టులో ఎయిడెన్ మార్క్‌రమ్, అబ్దుల్ సమద్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, మయాంక్‌అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్రయాదవ్, నితీష్‌రెడ్డి, షాబాజ్ అహ్మద్, అభిషేక్‌శర్మ, మార్కోజాన్సన్, వాషింగ్టన్ సుందర్; సాన్‌విర్‌సింగ్, భువనేశ్వర్ కుమార్, యాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహుల్‌హక్‌ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, ప్యాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌మహరాజ్‌సింగ్; జాతవేద్ సుబ్రహ్మణియన్‌లుంటారు.



# ఆటకోసం రాజకీయాలకు గంభీర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 17వ సీజన్‌కుముందు భారత మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ రాజకీయాలకు స్వస్తిచెప్పాడు. ఎంపిగా కొనసాగుతున్న ఆతడు వచ్చే ఎన్నికల్లో పోటీచేయకూడదని నిర్ణయించుకున్నాడు. ఎక్స్‌వేదికగా తనను రాజకీయాల నుంచి ఎన్నికలలో పోటీనుంచి దూరంగా ఉంచాలని బిజెపి పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాకు విజ్ఞప్తి చేసాడు. నన్ను రాజకీయ విధులనుంచి తప్పించాలని గౌరవనీయ జెపినడ్డాను కోరుతున్నా. ఇకపై నేను క్రికెట్‌పై పూర్తిగా దృష్టిసారించాలనుకుంటున్నా. ఎంపిగా ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధానిమోడీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా జైహింద్ అని గంభీర్ తనపోస్టులో రాసాడు. గత ఎన్నికల్లో గంభీర్ ఉత్తరఢిల్లీనుంచి బిజెపి ఎంపిగా గెలిచాడు.

అప్పటినుంచి ఎంపిగా క్రికెట్‌కోచ్‌గా కొనసాగాడు. లెజెండ్స్‌క్రికెట్ లీగ్‌లో ఆడటమే కాకుండా స్టార్ స్పోర్ట్స్ కామెంట్రేటర్‌గా విధులు నిర్వహించాడు. ఎంపిగా ఉన్న సమయంలో క్రికెట్‌పైనే ఎక్కువ దృష్టిపెట్టాడన్న విమర్శలు ఆతనిపై ఉన్నాయి.

# కిషన్‌వ్యవహారశైలిపై బిసిసిఐ సీరియస్

**న్యూఢిల్లీ:** స్టార్‌క్రికెటర్ ఇషాన్ కిషన్ వ్యవహార శైలిపై బిసిసిఐ సీరియస్‌గా ఉంది. అందువల్లనే ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టులో చోటివ్వలేదని తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ప్రయత్నించినా అందుబాటులో లతేకపోవడం తోనే సెంట్రల్ కాంట్రాక్టు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణంగా క్రికెట్ వర్గాలు చెపుతున్నాయి. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే వ్యక్తిగత కారణాలతో జట్టు నుంచి బయటకొచ్చేసిన ఇషాన్ దుబాయ్‌లో పార్టీకి వెళ్లడం సెలక్టర్లకు నచ్చలేదు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కైనా అందుబాటులో ఉంటాడని భావిస్తే దానికి దూరంగా ఉన్నాడు. మరోవైపు ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్న విడియోలు వైరల్ అయ్యాయి. దేశవాళీ క్రికెట్ ఆడాలనిసూచించినా నిర్లక్ష్యంచేసి లీగ్‌కోసం ప్రాక్టీస్‌చేసుకోడం బిసిసిఐకి ఆగ్రహం పెంచింది. అందువల్లనే సెంట్రల్ జాబితాలో స్థానం ఇవ్వలేదని తెలుస్తోంది. జాతీయ జట్టుకు దూరంగా ఉండి మళ్లీ రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనన్న రాహుల్‌ద్రవిడ్ సూచలనను కూడా ఇషాన్ పట్టించుకోలేదు. ఇంగ్లండ్ సిరీస్‌కు సంప్రదించినా సరైన స్పందన రాలేదని తెలుస్తోంది. అందువల్లనే ఇషాన్‌కు సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో చోటివ్వలేదని తెలుస్తోంది.

# ఐపిఎల్‌తో రిషబ్‌పంత్ రీఎంట్రీ: గంగూలీ



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి ఏడాదిపాటు ఆటకు దూరమైన క్రికెటర్ రిషబ్‌పంత్ ఈ ఐపిఎల్‌లో ఆడతాడని ఢిల్లీ కేపిటల్స్ జట్టు డైరెక్టర్ భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ వెల్లడించారు. పంత్‌కు మార్చి 5న జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి అనుమతి లభించే అవకాశం ఉందని, ఆ తర్వాత మార్చి 22నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్‌కోసం జట్టు కెప్టెన్‌పై మేనేజ్‌మెంట్ ఆలోచిస్తుందన్నారు. మార్చి ఐదున పంత్‌కు అనుమతి లభించనివ్వండి వెంటనే జట్టులోచేరతాడు. అప్పుడే కెప్టెన్సీ గురించి మాట్లాడతామని అతడికి సుదీర్ఘమైన కెరీర్ ఉందని, మ్యాచ్‌లవారీగా పంత్ ఆటను చూస్తామని, ఇప్పుడే అంచనా వేయలేమని గంగూలీ అన్నాడు. వికెట్‌కీపింగ్ బాధ్యతలనుంచి తప్పుకుని బ్యాటర్‌గానే పంత్ కొనసాగనున్నాడు. దీనిపై మాట్లాడుతూ జట్టులో అనేకప్రత్యామ్నాయ ఆటగాళ్లు ఉన్నారన్నారు. వికెట్‌కీపింగ్‌లో కుమార్ కశాగ్రా, రిక్కిభుయ్, షాయ్‌హోప్, ట్రిస్టన్‌స్టబ్స్ ఉన్నారు. పంత్‌ఫిట్‌గా తిరిగొస్తే జట్టుకు మరింత బలం అవుతుందని, అన్ని ఫార్మాట్లలోప్రతిభ చూపిన ఆటగాళ్లుమాజట్టులో ఉన్నారన్నాడు. అయినా పంత్ టీమ్‌లో చాలాముఖ్య మైనవాడని, ఆతడు పూర్తిసీజన్ ఆడాలని ఆశిస్తున్నట్లు గంగూలీ అన్నాడు.


## వాణిజ్యం

# గూగుల్ యాక్షన్‌కు కేంద్రం రియాక్షన్..

**న్యూఢిల్లీ, మార్చి 2:** బిల్లింగ్ విధానాలను పాటించకపోవడంపై టెక్ దిగ్గజం 'గూగుల్' కొన్ని భారతీయ కంపెనీల మధ్య ఏర్పడిన వివా దం గురించి చర్చించడానికి ఐటి మంత్రి 'అశ్విని వైష్ణవ్' సోమవారం మార్చి 4 గూగుల్ ప్రతినిధులను ఆహ్వానించారు. సర్వీస్ ఫీజు చెల్లింపులపై వివాదాలను పేర్కొం టూ గూగుల్ భారతీయ కంపెనీ 10 యాప్‌ల ను తొలగించడానికి సిద్ధమైంది. ఇందులో భారత్ మ్యాట్రిమోనీ, జాబ్ సెర్చ్ యాప్ నౌక్రి వంటివి కూడా ఉన్నాయి. అయితే గూగుల్ చేపట్టిన ఈ చర్యకు కంపెనీలు కొంత అసహనం వ్యక్తం చేశాయి. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, గూగుల్ అధికారులతో చర్చ జరిపిన తర్వాత సానుకూలమైన ఫలితం రావచ్చని, తప్పకుండా ఈ కంపెనీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటా మని మంత్రి 'అశ్విని వైష్ణవ్' తన ఆశాభావం వెల్లడించారు. భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మాట్రిమోనిడాట్‌కమ్, భారత్ మాట్రిమోని, జోడి వంటి యాప్స్ సంభావ్యతను వివరిస్తూ, భారతదేశ ఇంటర్నెట్‌కు ఇది చీకటి రోజుగా పేర్కొన్నారు. ఒక్క భారత్ మాట్రియోని మాత్రమే 50 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా యాప్ డెవలపర్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు, ఈ కారణంగానే ఆ యాప్‌లను తొలగించనున్నట్లు స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా భారతీయ మార్కెట్లో 94శాతం వాటాను కలిగి ఉన్న టెక్ దిగ్గజం త్వరలో ఐటి మంత్రిని కలిసిన తర్వాత ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది తెలుస్తుంది.

# ప్లే స్టోర్ నుంచి నౌకరీ, 99 ఏకర్స్ ఔట్..

**న్యూఢిల్లీ, మార్చి 2:** సర్వీసు ఫీజు చెల్లింపులపై వివాదం తలెత్తిన నేపథ్యంలో, భారత్‌లోని తన ప్లే స్టోర్ నుంచి కొన్ని యాప్‌లను గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే తమ సంస్థకు చెందిన నౌకరీ, నౌకరీ రిక్రూటర్, నౌకరీగల్ఫ్, 99ఏకర్స్, శిక్షా మొబైల్ అప్లికేషన్లను గూగుల్ డీలిస్ట్ చేసినట్లు ఇన్ఫోఎడ్జ్ లిమిటెడ్ శనివారం వెల్లడించింది. 'ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే గూగుల్ మా కంపెనీ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. మాతో పాటు ఇతర సంస్థల మొబైల్ అప్లికేషన్లు కూడా ఇదే పరిస్థితి ని ఎదుర్కొంటు న్నాయి. ఇప్పటికే మా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్లు యథావిధిగా వాటిని వినియోగించుకోవచ్చు. ఇతర యాప్ స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న వారికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. తదుపరి కార్యాచరణపై మేం చర్చలు ప్రారంభించాం. వీలైనంత త్వరగా గూగుల్ ప్లే స్టోర్‌లో మా యాప్‌లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటాం' అని బిఎస్‌ఇ ఫైలింగ్ సందర్భంగా ఇన్ఫోఎడ్జ్ వెల్లడించింది. 15-30శాతంగా ఉన్న ఛార్జీల వ్యవస్థను తొలగించాలని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదేశాలు జారీ చేయడంతో గూగుల్ ప్రస్తుతం 11-26శాతం ఫీజును వసూలుచేస్తోంది. వీటిపై సుప్రీంకోర్టు ఎటువంటి ఊరట ఇవ్వకపోయినా, కొన్ని సంస్థలు ఫీజులు చెల్లించడం లేదని గూగుల్ పేర్కొంది. ఈ మేరకు 10 కంపెనీలపై చర్యలు చేపట్టింది. వాటి మొబైల్ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగిస్తోంది. సుప్రీంకోర్టులో గూగుల్ ప్లే స్టోర్ విధానాలను సవాలు చేస్తున్న సంస్థల్లో మాట్రిమోనిడాట్‌కామ్, షాదీడాట్‌కామ్, ఇన్ఫోఎడ్జ్, అన్‌అకాడమీ, ఆహా, డిస్నీప్లస్ హాట్‌స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్యాక్‌క్యాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్‌బుక్ తదితర కంపెనీలు న్నాయి.



# రిలయన్స్, డిస్నీ మధ్య డీల్ ఓకే

**ముంబై, మార్చి 2:** రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీల మధ్య ఒప్పందం కుదిరింది. తమ మీడియా వ్యాపారాలైన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం కానుంది. జాయింట్ వెంచర్‌కు రిలయన్స్ ఇండస్ట్రీస్ నేతృత్వం వహిస్తుంది. ఈ మీడియా వెంచర్‌కు ముఖేశ్ అంబానీ సతీ మణి నీతా అంబానీ చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. వాల్ట్ డిస్నీ ఉదయ్ శంకర్ వైస్ చైర్మన్‌గా ఉంటారు. ఈ ఒప్పందానికి నియంత్రణ సంస్థలు, వాటాదారుల నుంచి ఆమోదం లభిం చాల్సి ఉంది. 2024 చివరి త్రైమాసికంలో గానీ, 2025 తొలి త్రైమాసికానికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. విలీనం తర్వాత సంస్థ దేశంలోని దిగ్గజ వినోద రంగ సంస్థల్లో ఒకటిగా నిలవ నుంది. ఈసంస్థకు స్టార్ ఇండియా నుంచి ఎనిమిది భాషల్లో 70 ఛానళ్లు, రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 నుంచి 38 ఛానళ్లు కలిపి మొత్తం 120టెలివిజన్ ఛానెళ్లు ఉన్నాయి. ఇవన్నీ ఒకే గొడుకు కింద కు రానున్నాయి. ఇవి కాకుండా డిస్నీ హాట్‌స్టార్, జియో సినిమా పేరుతో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఉండనున్నాయి. భారత వినోద పరిశ్రమలో సరికొత్త శకానికి ఈ ఒప్పందం ద్వారా నాంది పలికినట్లు అయిందని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. తమ వ్యాపారాభివృద్ధితో పాటు దేశంలోని ప్రేక్షకులకు సరసమైన ధరకే కంటెంట్‌ను అందించడం వీలు పడుతుందని చెప్పారు.








Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.